Pubilshed from Ananthapuramu
PRGI NO : APTEL/2023/90641

ప్రజాభూమి
ఇది ప్రజల వెలుగు
Prajabhoomi Telugu Daily
www.prajabhoomi.com




అనంతపురము ANATHAPURAMU | సంపుటి : 03 Vol.No : 03 | సంచిక : 132 Issue No :132 | శనివారం Saturday | జనవరి 10, 2026 10 JANUARY 2026 | ఎడిటర్ : రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి Editor : Ankireddypalle Ramamohan Reddy | పేజీలు : 12 Pages 12 | వెల : 3 రూ Rs 3/-

Published From : Vijayawada, Anathapuramu, Eluru, Kadapa, Kakiknada, Tirupathi Circulated at Andharapradesh & Telangana



## భారత విదేశాంగ విధానం లోలకంలా ఊగుతుంది

**కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే**

న్యూఢిల్లీ : ప్రభుత్వ కాంట్రాక్టుల కోసం బిడ్డింగ్ చేసే చైనా సంస్థలపై ఐదేళ్ల నాటి ఆంక్షలను భారత ప్రభుత్వం ఎత్తివేయాలని యోచిస్తోందనే నివేదికలపై కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే శుక్రవారం కేంద్రాన్ని తీవ్రంగా విమర్శించారు. మోడీ ప్రభుత్వ విదేశాంగ విధానంలో అస్థిరత లోలకంలా ఊగుతందని ఖర్గే అన్నారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం వల్ల ప్రజలే మూల్యం భరిస్తున్నారని అన్నారు. ' మై దేశ్ కో ఝుక్నే నహీ దుంగా' (నేను దేశాన్ని తలవంచనివ్వను) అని మోడీ చెప్పిన వ్యాఖ్యలకు.. అనుసరిస్తున్న విధానాలకు ప్రస్తుత పరిస్థితి పూర్తి విరుద్ధంగా ఉందని ఖర్గే అన్నారు.
మై దేశ్ కో ఝుక్నే నహీ దుంగా.. మోడీ చెప్పినదానికి నేడు జరుగుతున్న దానికి పూర్తి భిన్నం. దీనికి తాజాగా రెండు ఉదాహరణలు. చైనా కంపెనీలపై 5 సంవత్సరాలుగా ఉన్న నిషేధాన్ని కేంద్రం ఎత్తివేయాలని చూస్తోంది. చైనాకు క్లీన్ చిట్ ఇవ్వడం ద్వారా గల్వాన్‌లో మన ధైర్యవంతులైన భారత సైనికుల త్యాగాన్ని మోడీ అవమానించారు. ఇప్పుడు చైనా కంపెనీలకు రెడ్ కార్పెట్ పరచడం ద్వారా ఆయన తన రెడ్ ఐలో రెడ్ కలర్ ఎంత లోతుగా ఉందో చూపిస్తున్నాడు అని ఖర్గే ఎక్స్‌లో పోస్టు చేశారు. భారత్ రష్యా చమురు దిగుమతులపై ట్రంప్ బెదిరింపులకు మోడీ లొంగిపోయారని ఖర్గే ఆరోపించారు. రష్యా చమురు ఎగుమతులపై ట్రంప్ రోజూ వ్యాఖ్యానిస్తున్నారు. కానీ మౌడీ మౌనంగా ఉన్నారు. ఆయన దృష్టి మరల్చుతున్నాడు. సర్ (మోడీ) వ్యవహారం ట్రంప్‌కి మరింత లొంగిపోయేలాగానే కనిపిస్తుంది. మన విదేశాంగ విధానం అన్నింటికంటే జాతీయ ప్రయోజనాలకే ప్రాధాన్యాతనివ్వాలి. కానీ మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధానం వల్ల మన అలీన వ్యూహాత్మాక స్వయంప్రతిపత్తి విదేశాంగ విధానానికి మోడీ ప్రభుత్వం ద్వారా తీవ్ర దెబ్బ తగిలింది. అమెరికా ఒత్తిడి మేరకే భారత్ చైనాతో సంబంధాలను మెరుగుపరచుకోవాలని ప్రయత్నిస్తుందని ఖర్గే ఎక్స్ పోస్టులో పేర్కొన్నారు.

## భావి తరాలకు సంక్రాంతి గొప్పదనాన్ని తెలిపేలా

# పండుగ చేసుకుందాం

- సంక్రాంతి ఉత్సవాలకు పిఠాపురం చిరునామా కావాలి
- పిఠాపురంలో పోటీ చేయడం భగవంతుడి సంకల్పం
- ఇక్కడ కులాల మధ్య చిచ్చు పెడితే ఉపేక్షించను
- లా అండ్ ఆర్డర్ విషయంలో పోలీసులు కఠినంగా వ్యవహరించాలి
- పొత్తులను బలహీనపరిచేలా కూటమి నాయకులు మాట్లాడొద్దు
- అభివృద్ధికి కేరాఫ్‌గా పిఠాపురాన్ని తీర్చిదిద్దుతా
- బూతులు తిట్టడం, కేసులు పెట్టడం తప్ప వైసీపీ చేసింది ఏమీ లేదు
- పిఠాపురంలో "పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను" ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- రూ. 186 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, రూ. 26 కోట్ల నిధులతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు

ప్రజాభూమి ప్రతినిధి,కాకినాడ : తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన పండగ సంక్రాంతి. మట్టిని నమ్మిన ప్రతి ఒక్కరు మతాలకు అతీతంగా కేరళలో ఓనం పండుగను ఎలా జరుపుకుంటారో... అదే విధంగా మన రాష్ట్రంలో సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షంచారు. సంక్రాంతి అనేది ప్రత్యేకంగా ఒక మతానికి నిర్దేశించిన పండుగ కాదని, మన సనాతన ధర్మ మూలాల్లో చెప్పే ప్రకృతి ఆరాధన పండుగ అన్నారు.



ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయని చెప్పా రు. పండుగలు మన సంస్కృతి, సంప్రదా యాలకు ప్రతీకలు. అప్యాయత, అనురాగాలకు నిలువటద్దాలు. వాటి మూలలను, గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాలి తప్ప కోడిపందాలు, పేకాట, ఇతర జూదాలను కాదని అన్నారు.

వివరాలు 2లో..



మన భూములపై ఆయన

# ఫొటో ఏంటి ?

## రాయవరంలో సీఎం చంద్రబాబు ఫైర్

- తూర్పు గోదావరి జిల్లా రాయవరంలో సీఎం చంద్రబాబు పర్యటన
- రాజముద్రతో కూడిన 'మీ భూమి - మీ హక్కు' పట్టాదారు పాస్‌పుస్తకాల పంపిణీ ప్రారంభం
- ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌తో భూములు కాజేసేందుకు గత ప్రభుత్వం కుట్ర పన్నిందన్న చంద్రబాబు
- వివాదాస్పద చట్టాన్ని రద్దు చేస్తూనే రెండో సంతకం పెట్టానని వెల్లడి
- ఇకపై భూ రికార్డులను ట్యాంపర్ చేయకుండా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీతో భద్రత

ప్రజాభూమి ప్రతినిధి, అమరావతి : గత ప్రభుత్వ అస్తవ్యస్త, వివాదాస్పద భూ విధానాలపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ప్రజల భూములను కాజేసేందుకే ప్రమాదకరమైన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్‌ను తీసుకొచ్చారని, అందుకే తాను అధికారంలోకి వచ్చిన వెంటనే దానిని రద్దు చేస్తూ రెండో సంతకం పెట్టానని స్పష్టం చేశారు.శుక్రవారం తూర్పుగోదావరి జిల్లా మండపేట నియోజకవర్గంలోని రాయవరంలో 'మీ భూమి - మీ హక్కు' కార్యక్రమాన్ని ఆయన లాంఛనంగా ప్రారంభించారు.

2

వైకుంఠ ద్వార దర్శనాలపై

# భక్తుల్లో విశేష సంతృప్తి

- 10 రోజుల్లో 7.83 లక్షల మందికి శ్రీవారి దర్శనం
- గతంతో పోల్చితే లక్ష మంది భక్తులు అధికం
- రూ.41.14 కోట్ల హుండీ ఆదాయం 44 లక్షల లడ్డూల విక్రయం
- 33 లక్షల మందికి అన్నప్రసాద పంపిణీ



ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి- తురక అమరనాథ్ తిరుపతి : డిసెంబర్ 30 నుంచి జనవరి 8 వరకు నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శనాలపై భక్తులు అపూర్వమైన సంతృప్తిని వ్యక్తం చేసినట్లు తిరుమల తిరుపతి దేవస్థానాలు ఛైర్మన్ బీ.ఆర్. నాయుడు తెలిపారు. ఈ సందర్భంగా టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్, అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరితో కలిసి అన్నమయ్య భవన్లో శుక్రవారం మీడియా సమావేశం నిర్వహించారు.

93 శాతం భక్తులు

## సంతృప్తి..

వైకుంఠ ద్వార దర్శనాల నిర్వహణలో టీటీడీ కల్పించిన సౌకర్యాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు ఛైర్మన్ వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో భక్తుల రద్దీని క్షణక్షణం పర్యవేక్షస్తూ, టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతమైన దర్శనం కల్పించామని తెలిపారు.

2 లో

డైరీ రంగం గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు

# వెన్నెముక

**మహిళా సాధికారత, గ్రామీణ ఉపాధులకు డైరీ రంగం ప్రధాన ఆధారం**

- డైరీ రంగాన్ని లాభదాయకంగా మార్చడంలో ఇండియన్ డైరీ అసోసియేషన్ కీలక పాత్ర
- వ్యాపారంతో పాటు సామాజిక సేవలోనూ నారా భువనేశ్వరి విశేష కృషి చేస్తున్నారు
- కేరళలో సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్ -2026లో ప్రసంగించిన మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



2 పేజీలో..

ప్రజాభూమి ప్రతినిధి,కేరళ : గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు డైరీ రంగం వెన్నెముకగా నిలుస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు అన్నారు. కేరళ రాష్ట్రంలోని కోజికోడ్ ప్రాంతంలో సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్--2026 కార్యక్రమానికి మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు శుక్రవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా పాడి పరిశ్రమ ఉత్పత్తులను పరిశీలించి సభలో ప్రసంగించారు.

ఫ్లెమింగో ఫెస్టివల్ రెండు రోజులు కాదు

# మూడు రోజులు

- మూడోరోజు పక్షుల పండుగకు సీఎం చంద్రబాబు రాక
- ఏర్పాట్లు అంతంత మాత్రమే సీఎం పర్యటన నేపథ్యంలో పరుగులు తీస్తున్న అధికార యంత్రాంగం
- మూడు రోజులపాటు పండుగ వాతావరణంలో పక్షుల పండగ నిర్వహణ
- జిల్లా కలెక్టర్ డాఎస్‌వెంకటేశ్వర్
- జనవరి 10,11,12 తేదీల్లో మూడు రోజుల పాటు 'ఫ్లెమింగో ఫెస్టివల్- 2026' ను ఘనంగా నిర్వహిస్తున్నాం
- సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ
- ఫ్లెమింగో ఫెస్టివల్- 2026' కు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నాం
- జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు

ప్రజాభూమిబ్యూరో - తిరుపతి (సూళ్లూరుపేట) :

మూడు రోజులపాటు పండుగ వాతావరణంలో పక్షుల పండగను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ తెలిపారు. శుక్రవారం సాయంత్రం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మైదానంలో 'ఫ్లెమింగో ఫెస్టివల్- 2026' నిర్వహణపై పాత్రికేయులతో జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ దక్షణ భారతదేశంలో అత్యంత పెద్ద ఉప్పునీటి సరస్సు అయిన పులికాట్ సరస్సు తీరాన ప్రతి ఏటా ఘనంగా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ ఈ ఏడాది కూడా వైభవంగా నిర్వహిస్తున్నామన్నారు.



2 లో



హిమాచల్ ప్రదేశ్‌లో బస్సు బోల్తాపడి

# 8 మంది మృతి

సిమ్లా : హిమాచల్ ప్రదేశ్‌లో ఓ ప్రయివేటు బస్సు బోల్తాపడి ఎనిమిది మంది మృతి చెందారు. ఈ ఘటన శుక్రవారం మధ్యాహ్నం సిర్మౌర్ జిల్లాలో జరిగింది. బస్సు కుప్వి నుంచి సిమ్లాకు వెళుతుంది. 30- 35 మంది ప్రయాణీకులతో వెళుతున్న బస్సు హరిపుర్దార్ మార్కెట్ సమీపంలోకి రాగానే అదుపుతప్పి 60 మీటర్ల లోతైన లోయలోకి పడిపోయింది. ఈ ప్రమాదంలో ఎనిమిది మంది ప్రయాణీకులు మృతి చెందారు. ఈ ఘటనకు సంబంధించి సిర్మౌర్ సూపరింటిండెంట్ ఆఫ్ పోలీస్ నిశ్చింత్ సింగ్ నేగి మీడియాతో మాట్లాడుతూ.. 'సమాచారం అందిన వెంటనే రెస్క్యూ ఆపరేషన్స్ ప్రారంభమయ్యాయి. బహుశా మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. పోలీసులు, రెస్క్యూ బృందాలు క్షతగాత్రుల్ని బయటకు తీసేందుకు ప్రయత్నిస్తున్నారు. మొదట ఈ ప్రమాదం జరిగిన వెంటేనే స్థానికులు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఆ తర్వాత రెస్క్యూ టీమ్స్ ఘటనా స్థలానికి చేరుకున్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన వారిని సమీపంలోని ఆసుపత్రికి తరలించారు. తీవ్రగాయాలపాలైన వారిని మెరుగైన చికిత్స కోసం అత్యాధునిక సౌకర్యాలున్న ఆసుపత్రికి తరలించారు' అని ఆయన అన్నారు.

## తెలంగాణ డిజిపి కి హైకోర్టులో ఊరట



తెలంగాణ : తెలంగాణ డిజిపి కి హైకోర్టులో ఊరట లభించింది. డిజిపి శివధర్ రెడ్డి నియామక ఉత్తర్వులను సస్పెండ్ చేయడానికి, పిటిషన్‌పై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వడానికి తెలంగాణ హైకోర్టు నిరాకరించింది. డిజిపి నియామకాన్ని సవాల్ చేస్తూౌ దాఖలైన పిటిషన్‌ను కోర్టు కొట్టివేసింది. రెగ్యులర్ ప్రాసస్‌ను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని కోర్టు ఆదేశించింది. డిజిపి నియామకం కోసం యూపీఎస్సీ ప్రక్రియను నాలుగు వారాల్లో పూర్తి చేయాలని ఆదేశించిన కోర్టు.. యూపీఎస్సీకి పంపిన తరువాత కౌంటర్ వేయాలని ప్రభుత్వానికి తెలిపింది. డిజిపి నియామక ఆర్డర్‌ను సస్పెండ్ చేయాలన్న (ఇంట్రిమ్ ఆప్లికేషన్) ను హైకోర్టు కొట్టివేసింది. తదుపరి విచారణను వచ్చే నెల ఫిబ్రవరి 5వ తేదీకి వాయిదా వేసింది.

ప్రజాభూమి

శనివారం, జనవరి 10, 2026 2

# సంపాదకీయం

## ప్రాజెక్టుల్లో మునిగిపోతున్న
# నిర్వాసిత జీవితాలు

పోలవరం కావచ్చు...మల్లన్న సాగర్ కావచ్చు లేదా కొండపోచమ్మ సాగర్ కావచ్చు లేదా.. గతంలో గంగవరం పోర్టు కావచ్చు..ప్రాజెక్టులు ఏవైనా త్యాగం ప్రజలది, భోగం కార్పోరేట్లది అవుతోంది. వేలకోట్లు పెట్టి ప్రభు త్వాలు కట్టించే ప్రాజెక్టులు సైతం కార్పోరేట్లకు ధారదత్తం చేస్తున్నారు. భూ ముల సేరణ, ఇళ్లను సేకరించడం తరవాత వారికి కబుర్లు చెప్పడం ఆ తరవాత వారి త్యాగాలను మరచిపోతున్నారు. గంగవరం పోర్టు కోసం త్యాగం చేసిన మత్స్యకారులు రోడ్డున పడ్డారు. పోర్టును పొందిన ఆదానీ ఒడ్డున పడ్డారు. ఇలా ఏ ప్రాజెక్టు తీసుకున్నా ఇదే చరిత్ర కనిపిస్తుంది. ఘనత వహించిన తెలంగాణ వల్లభుడు కెసిఆర్ హయాంలో మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్‌లకు భూములు ఇచ్చి, ఊర్లను త్యాగం చేసిన వారు ఆగమయ్యారు. కెసిఆర్, ఆయన అనుయా యులు పొలాలు మాత్రం పచ్చగా తడుస్తున్నా యి. తాజాగా అమరావతి రాజధాని కోసం లక్ష ఎకరాలు సేకరిస్తున్నారు. అయినా పాలకులు భూదాహం తీరడం లేదు. అమరావతిలో భూమి తీసుకున్న రైతులకు అరకొరగానే పరిహారం అందించారు. ప్లాట్లను సక్రమంగా అందించలేదు. బహిరం గంగా వారిపై ప్రశంసలు కురిపించడం తప్పవారికి లబ్ది చేకూర్చడం లేదు. ఇంకా ప్లాట్ల కోసం అక్కడి రైతులు పాట్లు పడుతూనే ఉన్నారు. తాజాగా రెండోదఫా భూసేకరణ మొదలయ్యింది. ఈ అభివృద్ధి ఏ ప్రజల కోసమన్నది పాలకులు ఆలోచన చేయాలి. ప్రజలను ముంచి చేసే పనులు మంచి ఎలా అవుతాయి. పోలవరం సంగతి చూస్తే అక్కడి నిర్వాసితులు దుర్భర పరిస్థితుల్లో ఉన్నారు. అయినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వారిని పట్టించుకున్న పాపాన పోవడం లేదు. ఇలా దేశవ్యాప్తంగానే కాదు... తెలుగు రాష్ట్రాల్లో ఘనత వహించిన పాలకులు రైతులను నట్టేట ముంచుతున్నారు. పోలవరంలో సర్వస్వం కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయమైన పరిహారం, పునరావాసం లభించని దుస్థితి ఇప్పటికీ కొనసాగడం అత్యంత విచారకరం.ప్రాజెక్టు పూర్తయి అన్ని ప్రాంతాలకు నీరు అందించడం మునక ప్రాంతంలో 1.20 లక్షల కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారమైతేనే సాధ్యమవుతుంది. నిర్వాసితులకు భూమికి భూమిగానీ, ఇల్లు కట్టించడంగానీ, ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ అమలుగానీ జరగలేదు. కట్టించిన కాలనీల్లో వర్షం వస్తే ఇళ్లు కారుతున్నాయి. శ్మశానాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రార్ధనా స్థలాల వంటివేవీ లేవు. 1986లో ఒకసారి, 2022లో మరోసారి వచ్చిన వరద ప్రభావ ప్రాంతాలను పరిశీలిస్తే మునక ప్రాంతంలో జరిగిన కాంటూరు సర్వే, తరువాత చేపట్టిన లైడార్ సర్వే ఏదీ వాస్తవాలను వెల్లడించడం లేదని రుజువైంది. తాజాగా నిర్వాసితుల బ్యాంకు ఎకౌంట్లలో జమచేస్తున్న పరిహారం, ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ 2017కు ముందు అంచనాల ప్రకారం నిర్ణయించినవి కావడం గమనార్హం.

2017 తర్వాత డ్యామ్ అంచనాలు రెండుసార్లు సవరించారు కానీ నిర్వాసితులకు మాత్రం పాత ప్యాకేజీలే! పెళ్లయిన యువతులకు పునరావాస ప్యాకేజీ ఇవ్వడం లేదు. పురుషులతో సమానంగా స్త్రీలకు కూడా ప్యాకేజీ అమలు చేయాలి కదా! నాటి ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు ప్రకటించినా అది అమలుకు నోచుకోలేదు. ఈ ప్రభుత్వం అయినా ప్యాకేజీ తాజా ధరలకు అనుగుణంగా సవరించి పెంచి ఇస్తుందేమోనని నిర్వాసితులు ఆశిస్తు న్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వాటి ఊసే ఎత్తుకోలేదు. పర్యటనలో డ్యామ్ నిర్మాణ పనులను ఆమూలాగ్రం పరిశీలించిన ఆయన ముంపు ప్రాంతాలను, పునరావాస కాలనీలను కూడా సందర్శిస్తే బాగుండేది. అక్కడి ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుంటే వాటిని సత్వరం పరిష్కరించడానికి, అనేక అవకతవకలను, సర్వేలో జరిగిన పొరపాట్లను సరిదిద్దడానికి అవకాశం వుండేదని ప్రాజెక్టు బాధితుల భావన. వచ్చే సంవత్సరం జరిగే గోదావరి పుష్కరాల్లోగా అంటే మార్చి

నెలకల్లా పోలవరం ప్రాజెక్టు జాతికి అంకితం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్వాసితులకు న్యాయం చేయడానికి కృషి చేయడం లేదు. తీయని మాటలు తప్ప చిత్తశుద్ద ఇకానరావడం లేదు. జలయజ్ఞంలో పోలవరం ప్రాజెక్టు ప్రతిపాదించినపుడు ఒకటే దశ. కానీ రాష్ట్ర విభజన చట్టం దాన్ని జాతీయ ప్రాజెక్టుగా పేర్కొనడంతో నిర్మాణ బాధ్యత కేంద్రానిదయ్యింది. నరేంద్రమోడీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం మొదటంతా కేవలం ఇరిగేషన్ కాంపొనెంట్ మాత్రమే బాధ్యతని, అంటే డ్యాం, ప్రధాన కాలువల నిర్మాణమేనని బుకాయించి, పునరావాస పునర్నిర్మాణ విషయాన్ని దాటవేస్తూ వచ్చింది. ఆ తరువాత ప్రాజెక్టును రెండు దశలుగా మార్పించింది. డ్యాం 41.15 మీటర్ల ఎత్తు వరకు మొదటి దశగానూ, పూర్తి రిజర్వాయర్ మట్టం 45.72 మీటర్లు రెండోదశ అన్నారు. రాష్ట్రంలో అధికార పార్టీలు మారినా అప్పుడు, ఇప్పుడూ కేంద్రం కనుసన్నల్లో నడుచుకుంటున్నవే కనుక తలాడించాయి. అయితే, డ్యాం నిర్మాణం విషయంలో మాత్రం ఇది వర్తించదనీ, నిర్మాణం మొత్తం ఒకటిగానే పూర్తవుతుందని అప్పటి, ఇప్పటి ముఖ్యమంత్రులు చెబుతున్నారు. కాబట్టి నిర్వాసితులను పొమ్మనకుండా పొగబెట్టిన చందంగా రిజర్వాయర్‌లో నీరు నింపి వెళ్లగొట్టడానికే ఈ కుట్ర. అందుకనే దశలవారీ కాకుండా పూర్తి ఎత్తు వరకూ ఆర్ అండ్ ఆర్ మొదట పూర్తి చేశాకనే ప్రాజెక్టు నిర్మాణం అని నిర్వాసితులు ఘోష పెడుతున్నారు. మొదటి దశకు సంబంధించిన 41.15 మీటర్ల పరిధిలోని నిర్వాసితులకు 2027 జనవరికల్లా పునరావాసం పూర్తి చేయనున్నట్లు బుధవారంనాడు ముఖ్యమంత్రి చెప్పారు. ఆ లెక్కలు చూసినా మొదటి దశకు సంబంధించిన ఆర్‌అండ్‌ఆర్ అమలు సైతం ఇంకా ఆమడదూరంలో వుందని తేటతెల్లమవుతోంది.డయాఫ్రం వాల్‌ను నాణ్యంగా నిర్మించనందున వరదలకు దెబ్బతిన్నది. విదేశీ నిపుణులు సైతం దీన్ని నిర్ధారించారు కానీ వారిచ్చిన నివేదికను బహిరంగపర్చలేదు. మరమ్మతులకు అదనంగా రూ.900 కోట్లు ఇచ్చారేతప్ప డయాఫ్రం వాల్ దెబ్బతినడానికి కారణమైన కాంట్రాక్టర్లపై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. నిర్మాణంలో అవకతవకలను సరిచేయడానికి భవిష్యత్‌లో డ్యాం భద్రతకు అవసరమైన చర్యలను పారదర్శకంగా తీసుకోవాలి. కానీ డయాఫ్రం వాల్ దెబ్బతిన్నా కనిపెట్టలేక పోయారని, గత ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా ఆరేడు సంవత్సరాలు ఆలస్యం అవుతోందని సిఎం చంద్రబాబు చెప్పారే తప్ప అందుకు కారణమైన కాంట్రాక్టర్, ఆనాటి పనులు సర్టిఫైచేసిన ఉన్నతాధి కారులు, గత ప్రభుత్వంలో ఈ అంశాల్లో నిర్ణయాలు చేసినవారిపై ఎలాంటి చర్యలనూ వెల్లడించలేదు. ఇప్పటికైనా ముందు నిర్వాసితులను ఆదుకోవాలి. దుబారా హెలికప్టర్ ఖర్చులు తగ్గించుకుని వారికి న్యాయం చేయాలి.

## డైరీ రంగం గ్రామీణ ఆర్థిక
# వ్యవస్థకు వెన్నెముక

ఈ సందర్భంగా. మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ రైతులకు నిత్య ఆదాయం, మహిళా స్వయం సహాయక సంఘాలకు ఉపాధి కల్పించడంలో డైరీ రంగం కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. చిన్న, సన్నకారు రైతులకు పశుపోషణ ఆర్థిక భద్రతనిచ్చే మార్గంగా మారిందని, పాల ఉత్పత్తి ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు విస్తరిస్తున్నాయని తెలిపారు. ప్రాచీన కాలం నుంచే పశుపోషణ మరియు డైరీ రంగం భారతీయ నాగరికత యొక్క ఆర్థిక, సామాజిక మరియు సాంస్కృతిక జీవితంలో కీలక పాత్ర పోషిస్తూ వస్తున్నాయని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా డైరీ రంగం జాతీయ ఆర్థిక వ్యవస్థకే కాకుండా గ్రామీణ జీవనోపాధులకు, మహిళా సాధికారతకు మరియు పోషకాహార భద్రతకు కూడా ఎంతో ముఖ్యమైన పాత్ర పోషిస్తోందన్నారు. అందువల్ల ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం మరియు శాస్త్రీయ అభివృద్ధులను అన్వయిస్తూ డైరీ రంగాన్ని మరింత బలోపేతం చేయడం మన అందరి సమిష్టి బాధ్యత అని మంత్రి అచ్చెన్నాయుడు తెలిపారు. డైరీ రంగాన్ని మరింత లాభదాయకంగా, సార్ధకంగా మార్చేందుకు శాస్త్రీయ మరియు సాంకేతిక పురోగతిని సమన్వయం చేస్తూ రంగాన్ని శక్తివంతం చేస్తున్న ఇండియన్ డైరీ అసోసియేషన్ చేసిన కృషిని మంత్రి హృదయపూర్వకంగా అభినందించారు. సదరన్ డైరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్--2026 గొప్ప విజయాన్ని సాధించి, దేశ డైరీ రంగం పురోగతికి గణనీయమైన తోడ్పాటు అందిస్తుందని ఆకాంక్షం చారు. ఫెలిసిటేషన్‌కు సరైన వ్యక్తిని ఎంపిక చేసినందుకు కూడా ఇండియన్ డైరీ అసోసియేషన్‌ను అభినందిస్తూ ధన్యవాదాలు తెలిపారు. శ్రీమతి నారా భువనేశ్వరి గారు , హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ చైర్‌పర్సన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్, అలాగే ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ అని మంత్రి పేర్కొన్నారు. మూడు దశాబ్దాల కృషి మరియు దూరదృష్టి గల నాయకత్వంతో హెరిటేజ్ ఫుడ్స్ భారతీయ డైరీ రంగంలో అగ్రగామిగా నిలిచిందన్నారు. ఆమె నాయకత్వంలో, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ డైరెక్టర్స్ ద్వారా ప్రతిష్ఠాత్మక గోల్డెన్ పీకాక్ అవార్డు ఫర్ ఎక్సలెన్స్ ఇన్ కార్పొరేట్ గవర్నెన్స్‌ను హెరిటేజ్ ఫుడ్స్ మూడు సార్లు పొందిందని మంత్రి గుర్తు చేశారు. నారా భువనేశ్వరి గారు కేవలం విజయవంతమైన వ్యాపారవేత్త మాత్రమే కాకుండా, దయాగుణాలు కలిగిన ఉత్తమ మానవీయ విలువలు గల వ్యక్తి కూడా అని అన్నారు. ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీగా, విద్య, ఆరోగ్యం, మహిళా మరియు యువజన అభివృద్ధి, విపత్తు సహాయం వంటి రంగాల్లో వెనుకబడిన వర్గాల సాధికారత కోసం ఆమె అంకితభావంతో సామాజిక సేవ చేస్తూ ఉన్నారని మంత్రి అచ్చెన్నాయుడు ప్రశంసించారు.

# భావి తరాలకు సంక్రాంతి గొప్పదనాన్ని తెలిపేలా పండుగ చేసుకుందాం

మన మూలాలను మనం మరిచిపోతే సంస్కృతి దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి నుంచౌ కోడిపందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి అనే మాటలు పోవాలని, శ్రమైక జీవన సౌందర్యానికి సంక్రాంతి వేదిక కావాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం పిఠాపురంలోని ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను పవన్ కళ్యాణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో రూ. 186 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, రూ. 26 కోట్ల నిధులతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ "పిఠాపురం చాలా కీలకమైన శక్తి పీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఏ రోజు కూడా సినిమాల్లో నటించాలి, రాజకీయాల్లో పోటీ చేయాలని అనుకోలేదు. అలాగే పిఠాపురం నుంచి పోటీ చేస్తానని కలలో కూడా ఊహించలేదు. అంతా ఆ భగవంతుడి సంకల్పం.

**గత ఏడాది దాదాపు రూ. 308 కోట్లతో అభివృద్ధి పనులు**

గత 18 నెలల్లో పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. గత ఏడాది దాదాపు రూ. 308 కోట్లతో అభివృద్ధి పనులు చేపడితే... ఈ ఏడాది రూ. 211 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఇంత ఖర్చు చేసి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పని చేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. నాయకుడు అవసరం లేని వ్యవస్థను నిర్మించడమే నిజమైన అభివృద్ధి. అలాంటి అభివృద్ధి కోసమే మేమంతా శ్రమిస్తున్నాం.

**బాబాయ్ ను లేపేస్తే అది వార్త కాదు...**పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా దానిని వైరల్ చేస్తున్నారు. పిఠాపురంలో చెట్టు మీద ఆకు ఊగినా, పక్ష ఈక రాలినా ఏదో జరిగిపోయిందని ప్రచారం చేస్తున్నారు. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. ఎంతో విజ్ఞత ఉన్న రాజకీయ నాయకులే మాటకు మాట అనుకుంటున్న రోజులివి. అలాంటిది చిన్న పిల్లలు ఒక మాట అనుకోరా? దానికి కులాలను మధ్యలోకి తీసుకురావాలా? గత ప్రభుత్వానికి తెలిసింది ఒక్కటే... బూతులు తిట్టడం, కేసులు పెట్టడం, ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేయడం. ఇప్పుడు అదే పద్ధతిని అవలంబిస్తున్నారు. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దాం.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడదాం అనుకుంటే ఇక్కడే కూర్చొని ఏరివేస్తాను. శాంతి భద్రతల విషయంలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించాలి. వ్యవస్థలకు ఎవరూ అతీతులు కాదు. ముఖ్యమంత్రి అయినా, నేను అయినా తప్పు చేస్తే శిక్షంచే పరిస్థితులు ఉండాలని అసెంబ్లీలో చెప్పాం. నన్ను ఒక మాట అన్నా పడతాను, పార్టీని దూషించినా భరిస్తాను.. ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే మాత్రం ఉపేక్షంచను. దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. నా మాటలు మెత్తగా ఉంటాయి.. కానీ చాలా గట్టిగా తీసుకుంటాను.

**ఎటువంటి అరమరికలు లేవు :** కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో ఎన్నో సంక్షమ పథకాలను అమలు చేస్తోంది. ఎన్టీఆర్ భరోసా పథకం కింద 63.50 లక్షల మందికి పెన్షన్లు అందిస్తున్నాం. ఇందుకుగానూ ప్రతి నెల రూ. 2,750 కోట్లు ఖర్చు చేస్తున్నాం. ఎక్కడా హడావుడి లేకుండా ప్రతి నెల ఒకటో తేదీనే ప్రభుత్వ అధికారులు ఇళ్లకు వెళ్లి అందిస్తున్నారు. దీని కోసం గత ప్రభుత్వం మాదిరి ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయలేదు. మగ్గాలపై పని చేసే చేనేత కార్మికులకు 200 యూనిట్లు వరకు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నాం. తల్లికి వందనం పథకం కింద 62.27 లక్షల మందికి లబ్ధిని చేకూర్చాం. గత ప్రభుత్వం నాసికరం మద్యం అమ్మకాలతో రూ. 23 వేల కోట్లు దోచుకుంటే .. మా ప్రభుత్వం ఆ దోపిడీని అరికట్టి రూ. 10 వేల కోట్లు తల్లికి వందనం పథకానికి ఖర్చు చేశాం. పేదవాడికి పట్టెడు అన్నం పెట్టాలనే అన్నా క్యాంటీన్లు ఏర్పాటు చేశాం. ఇప్పటి వరకూ 4 కోట్ల భోజనాలు అందించాము. ఆటో డ్రైవర్లకు ఏడాదికి రూ. 15 వేల చొప్పున 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 436 కోట్లు వారి ఖాతాల్లో వేశాం. జలజీవన్ మిషన్ పథకాన్ని గత ప్రభుత్వం నిర్వీర్యం చేస్తే ... కూటమి పాలనలో కేంద్రాన్ని మళ్లీ ఒప్పించి రూ. 24 వేల కోట్లు తీసుకొచ్చి పనులు ప్రారంభించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అపార అనుభవం రాష్ట్రానికి చాలా అవసరం. ఆయనకు నా మధ్య ఎలాంటి అరమరికలు, విభేదాలు లేవు. పొత్తులను బలహీనపరిచేలా కూటమి నాయకులు మాట్లా డొద్దు. ఈ సంక్రాంతి సంబరాలతో పాటు మన నియోజకవర్గానికి అభివృద్ధి పండుగను కూడా తీసుకువచ్చింది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ సహకారంతో, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో పిఠాపురం నియోజకవర్గవ్యాప్తంగా రూ. 211 కోట్ల 72 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేయడం రెట్టింపు ఆనందాన్నిచ్చిందని"ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అన్నారు.



## మన భూములపై ఆయన
# ఫొటో ఏంటి ?

ఈ సందర్భంగా కొందరు రైతులకు రాజముద్రతో కూడిన కొత్త పట్టాదారు పాస్‌పుస్తకాలను పంపిణీ చేసి, వాటిపై ఉన్న క్యూఆర్ కోడ్, సాంకేతికతను స్వయంగా పరిశీలించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రజావేదిక నుంచి ప్రజలను ఉద్దేశించి చంద్రబాబు ప్రసంగించారు. "మన పూర్వీకులు కష్టపడి సంపాదించిన, మన స్వార్జితమైన భూమిపై ఆయన (జగన్) ఫొటో ఏమిటి? సరిహద్దు రాళ్లపై ఆయన ముద్రలు వేయడమేంటి? అని గతంలోనే ప్రశ్నించాను. ఇది అహంకారానికి నిదర్శనం" అని విమర్శించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాకపోయుంటే, ల్యాండ్ టైటిలింగ్ చట్టం పేరుతో ప్రజల భూములన్నీ తమకు నచ్చిన వారికి కట్టబెట్టేందుకు కుట్ర పన్నారని ఆరోపించారు. "నిన్నామొన్న రాజకీయాల్లోకి వచ్చిన వ్యక్తులు చాలా ప్రమాదకరమైన ఆలోచన చేశారు. మీ భూముల వివరాలన్నీ వారి అనుచరులు అమెరికాలో పెట్టుకున్నారు. ప్రజలు సరైన సమయంలో బ్యాలెట్ ద్వారా తగిన బుద్ధి చెప్పారు" అని అన్నారు.భూమి అంటే రైతుకు కేవలం ఆస్తి కాదని, అదొక విశ్వాసం, కుటుంబంతో పెనవేసుకుపోయిన సెంటిమెంట్ అని చంద్రబాబు పేర్కొన్నారు. కరోనా సమయంలో అందరూ సెలవులు తీసుకున్నా, దేశానికి అన్నం పెట్టే రైతుకు మాత్రం సెలవు లేదని గుర్తుచేశారు.

గత పాలకుల తీరు వల్ల తాను ఎక్కడికి వెళ్లినా భూ వివాదాలకు సంబంధించిన పిటిషన్లే ఎక్కువగా వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరించాలనే సంకల్పంతోనే ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని తెలిపారు. స్వర్గీయ ఎన్టీఆర్ కరణం, మునసబు వ్యవస్థను రద్దు చేసి రైతులకు మేలు చేస్తే, తెలంగాణలో పండుగ చేసుకున్నారని, కానీ మన రాష్ట్రంలో కొందరు దానిని వ్యతిరేకించారని గుర్తుచేశారు.ఇకపై భూ వివాదాలకు తావులేకుండా పూర్తి పారదర్శకతతో రికార్డులను పక్కాగా నిర్వహిస్తామని హామీ ఇచ్చారు. "తహసీల్దారు కార్యాలయంలో కాదు, గ్రామసభలు నిర్వహించి, ప్రజల మధ్యనే పాస్‌పుస్తకాలు పంపిణీ చేయాలని ఆదేశించాను. పద్ధతి ప్రకారం రీసర్వే చేయించి, రికార్డులను ట్యాంపర్ చేయడం అసాధ్యమయ్యేలా బ్లాక్‌చెయిన్ టెక్నాలజీని వినియోగిస్తున్నాం. పాస్‌బుక్‌పై ఉండే క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేస్తే చాలు, మీ భూమి వివరాలన్నీ క్షణాల్లో కనిపిస్తాయి" అని వివరించారు. ఈ రాజముద్రతో కూడిన పాస్‌పుస్తకాలను రైతులకు, భూ యజమానులకు సత్వరమే అందించేలా అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ముఖ్యమంత్రి సూచించారు.

# వైకుంఠ ద్వార దర్శనాలపై భక్తుల్లో విశేష సంతృప్తి

**93 శాతం భక్తులు సంతృప్తి..**

వైకుంఠ ద్వార దర్శనాల నిర్వహణలో టీటీడీ కల్పించిన సౌకర్యాలపై దాదాపు 93 శాతం మంది భక్తులు సంతృప్తి వ్యక్తం చేసినట్లు చైర్మన్ వెల్లడించారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ ద్వారా ఏఐ సహకారంతో భక్తుల రద్దీని క్షణక్షణం పర్యవేక్షస్తూ, టోకెన్ లేని భక్తులకు కూడా వేగవంతమైన దర్శనం కల్పించామని తెలిపారు.

**దర్శన గణాంకాలు..** ఈ పది రోజుల్లో తిరుమలలో స్వామివారిని దర్శించుకున్న భక్తుల సంఖ్య 7.83 లక్షలు. గత వైకుంఠ ద్వార దర్శనాల్లో 6.83 లక్షలు మాత్రమే ఉండగా, ఈసారి లక్ష మంది భక్తులు అదనంగా దర్శనం చేసుకున్నారు. జనవరి 2న ఒక్కరోజే 83 వేల మంది, జనవరి 3న రికార్డు స్థాయిలో 89 వేల మంది భక్తులకు దర్శనం కల్పించారు. మొత్తం 182 గంటల దర్శన సమయంలో 164 గంటలు సామాన్య భక్తులకు కేటాయించడం విశేషం.

**ఆదాయం ప్రసాదం :** ఈ పది రోజుల్లో హుండీ ఆదాయం రూ.41.14 కోట్లుగా నమోదైంది. భక్తులకు విక్రయించిన లడ్డూల సంఖ్య 44 లక్షలు కాగా, గత ఏడాదితో పోల్చితే 10 లక్షలు అధికం. అన్నప్రసాద విభాగం ద్వారా 33 లక్షల మంది భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఇది గతంతో పోల్చితే 9.29 లక్షలు అధికం కాగా, శాతం పరంగా దాదాపు 39 శాతం పెరుగుదల నమోదైంది. ప్రతి భక్తుడికి వేడి బాదం పాలు అందించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

**భద్రత..ఇంజినీరింగ్ ఏర్పాట్లు :** దాదాపు 2400 మంది పోలీసులు, 1150 మంది విజిలెన్స్ సిబ్బందితో పటిష్ట భద్రత ఏర్పాటు చేశారు. తిరుమల, తిరుపతిలో 5 భాషల్లో 400కు పైగా ప్రచార బోర్డులు ఏర్పాటు చేశారు. రేడియో బ్రాడ్‌కాస్టింగ్ ద్వారా కూడా భక్తులకు నిరంతర సమాచారం అందించారు. విద్యుత్ దీపాలంకరణపై భక్తులు ప్రశంసలు కురిపించారు.

**వసతి రిసెప్షన్ :** పీఏసీ – 1 నుంచి పిఎసి – 5 వరకు రిసెప్షన్ కేంద్రాల్లో చేసిన ఏర్పాట్లు భక్తులను ఆకట్టుకున్నాయి. నూతనంగా నిర్మించిన అత్యాధునిక పిఎసి – 5 భవనం అందుబాటులోకి రావడంతో సామాన్య భక్తులకు విస్తృతంగా వసతి సౌకర్యం లభించింది.

**ఉద్యానవనం అలంకరణలు..** ఉద్యానవనం విభాగం ఆధ్వర్యంలో శ్రీవారి ఆలయం వద్ద ఏర్పాటు చేసిన శ్రీరంగనాథ స్వామి ఆలయ సెట్టింగ్ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. 10 రోజుల పాటు 50 టన్నుల పుష్పాలు, 10 టన్నుల ఫలాలు, 4 టన్నుల కట్ ఫ్లవర్స్‌తో చేసిన అలంకరణలు వైకుంఠాన్ని తలపించాయని భక్తులు పేర్కొన్నారు.

**కల్యాణకట్ట వైద్యం :**

ఈ పది రోజుల్లో 2.06 లక్షల మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. కల్యాణకట్టలో సౌకర్యవంతమైన ఏర్పాట్లతో ఎలాంటి ఇబ్బంది తలెత్తలేదని భక్తులు తెలిపారు. క్యూ లైన్లు, రద్దీ ప్రాంతాల్లో మొబైల్ డిస్పెన్సరీలు 24 గంటల పాటు సేవలందించాయి.

**శ్రీవారి సేవకుల సేవలు..** వైకుంఠ ద్వార దర్శనాల సందర్భంగా దాదాపు 4 వేల మంది శ్రీవారి సేవకులు భక్తులకు సేవలందించారు. అన్నప్రసాద విభాగంలో 1900 మంది, ఆరోగ్య విభాగంలో 625 మంది, విజిలెన్స్‌లో 400 మంది సేవకులు కీలక పాత్ర పోషించారు. 150 మంది గ్రూప్ సూపర్వైజర్లు 24 గంటలు రద్దీని పర్యవేక్షంచారు. టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ మాట్లాడుతూ, తిరుమలతో పాటు దేశవ్యాప్తంగా ఉన్న టీటీడీ అనుబంధ ఆలయాల్లో కూడా ఈసారి భక్తుల సంఖ్య గణనీయంగా పెరిగిందన్నారు. అదనపు ఈవో వెంకయ్య చౌదరి మాట్లాడుతూ, విభాగాల సమన్వయంతో దర్శన సమయాన్ని సమర్థవంతంగా వినియోగించుకోవడంతో మరింత మంది భక్తులకు దర్శనం కల్పించగలిగామని తెలిపారు. ఈ సమావేశంలో టీటీడీ బోర్డు సభ్యులు నరేష్, శాంతారామ్, జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, ఎస్పీ సుబ్బరాయుడు, సీవీఎస్వో మురళీకృష్ణ పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్ రెండు రోజులు కాదు మూడు రోజులు

పులికాట్ సరస్సు ప్రాంతంలో గతంలో ఎన్నో సంవత్సరాలుగా ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించామని, గత సంవత్సరం ప్రభుత్వం ఈ ఫెస్టివల్‌ను పునరుద్ధరించి స్టేట్ ఫెస్టివల్‌గా, మెగా ఫెస్టివల్‌గా ప్రకటించిందన్నారు. అందులో భాగంగానే ఈ ఏడాది మొదటగా జనవరి 10, 11 తేదీల్లో ఫ్లెమింగో ఫెస్టివల్ నిర్వహించాలని నిర్ణయించామని అయితే ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులు, సందర్శకుల స్పందన, అలాగే వాతావరణ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఎమ్మెల్యే సూచనలు, స్థానిక రాజకీయ కమిటీ సలహాల మేరకు ఈ ఫెస్టివల్‌ను జనవరి 10, 11, 12 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించాలని నిర్ణయించామన్నారు.

**మూడవరోజు సీఎం రాక :** ఫెస్టివల్‌కు సంబంధించిన ఈవెంట్లు, కార్యక్రమాల వివరాలను ఇప్పటికే ఎమ్మెల్యే తో కలిసి మీడియా మిత్రులకు వివరంగా తెలియజేశామని తెలిపారు. ఈ సందర్భంగా జనవరి 12వ తేదీ సాయంత్రం సుమారు 3:30 నుండి 4:00 గంటల మధ్య ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూళ్లూరుపేటకు విచ్చేయనున్నారన్నారు. ముఖ్యమంత్రి నేలపట్టు లేదా అటకాని తిప్ప ప్రాంతాల్లోని ఫ్లెమింగో పాయింట్‌ను సందర్శించి, అనంతరం సూళ్లూరుపేట జెడ్పిహెచ్ఎస్ హై స్కూల్‌లో నిర్వహించే పబ్లిక్ ప్రోగ్రామ్‌లో పాల్గొంటారన్నారు. ఈ మూడు రోజుల ఫెస్టివల్‌లో భాగంగా నేలపట్టు బర్డ్ శాంక్చురీ, అటకాని తిప్ప ఫ్లెమింగో పాయింట్స్, సూళ్లూరుపేట జెడ్పిహెచ్ఎస్ స్కూల్‌లో వివిధ ఈవెంట్స్, స్టాల్స్,బీవీ పాలెంలో బోటింగ్ పాయింట్, ఉబ్బల మడుగులో వాటర్ ఫాల్స్,శ్రీ సిటీ ప్రాంతంలో రెండు రోజుల పాటు వర్క్‌షాప్, సింపోజియం, అలాగే అడ్వెంచర్ టూరిజం, ఎకో టూరిజం కార్యకలాపాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. పులికాట్ సరస్సు టూరిజాన్ని దృష్టిలో పెట్టుకుని, ఐలాండ్ టూరిజం, లేక్ టూరిజం కాన్సెప్ట్‌తో పాటు కొరిడి, పెర్నాడు వంటి ద్వీప మార్గాలను అభివృద్ధి చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు. సూళ్లూరుపేట -- నాయుడుపేట ప్రాంతం పారిశ్రామికంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నదని, అదే సమయంలో అపారమైన పర్యాటక అవకాశాలు ఉన్న ఈ ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దడమే లక్ష్యమన్నారు.ఈ ఫ్లెమింగో ఫెస్టివల్‌కు ముఖ్యమంత్రి హాజరు ఎంతో సంతోషకరమని పేర్కొంటూ, దీనికి సంబంధించిన అన్ని ఏర్పాట్లను ఎస్పీ , కన్జర్వేటర్ , ఎమ్మెల్యే తదితర అధికారులతో కలిసి సమన్వయంతో చేపడుతున్నామన్నారు.

**ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ :** ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ మాట్లాడుతూ సూళ్లూరుపేట నియోజ కవర్గ ప్రజలు ఎదురుచూస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ ఈ ఏడాది మరింత వైభవంగా మూడు రోజుల పాటు నిర్వహించనున్నట్లు తెలిపారు.ప్రాథమికంగా జనవరి 10, 11 తేదీల్లో నిర్వహించేం దుకు నిర్ణయించిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను ప్రజలు, మీడియా మిత్రుల విజ్ఞప్తుల మేరకు జిల్లా కలెక్టర్ తో సంప్రదించి జనవరి 10, 11, 12 తేదీల్లో మూడు రోజుల పాటు నిర్వహించ నున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు.గత ప్రభుత్వ హయాంలో నిలిచిపోయిన ఫ్లెమింగో ఫెస్టివల్‌ను, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ప్రజల ఆశయాలకు అనుగుణంగా గత సంవత్సరం 2025లో అంగరంగ వైభవంగా నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆమోదంతో, అలాగే పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ సహకారంతో జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. ఈ ఏడాది కూడా పండుగల ముందే, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా జనవరిలోనే ఫ్లెమింగో ఫెస్టివల్‌ను మరింత అద్భుతంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫెస్టివల్‌కు సంబంధించిన ఆహ్వాన పత్రాలను ఇప్పటికే ముఖ్యమంత్రితో పాటు పలువురు మంత్రులకు అందజేయడం జరిగిందని, ముఖ్యమంత్రి ఫ్లెమింగో ఫెస్టివల్‌కు హాజరవ్వడానికి అంగీకరించారన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా ముఖ్యమంత్రి సూళ్లూరుపేట నియోజకవర్గానికి రానుండటం గర్వకారణమన్నారు. ఈసారి ఫెస్టివల్‌లో భాగంగా జిల్లా కలెక్టర్ నిర్ణయించిన మేరకు నేలపట్టు, అటకాని తిప్ప, బీవీ పాలెంతో పాటు కొత్తగా ఇరుకుం ఐలాండ్ , ఉబ్బల మడుగు వాటర్ ఫాల్స్ కూడా సందర్శన కేంద్రాలుగా చేర్చామని తెలిపారు. దీంతో తిరుపతి జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రాంతాలను సందర్శకులు సులభంగా వీక్షంచే అవకాశం కలుగుతుందన్నారు. ఫెస్టివల్ నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు స్వయంగా పలు మార్లు సందర్శించి పోలీస్ అధికారులకు, సిబ్బందికి అవసరమైన సూచనలు ఇచ్చారన్నారు. ప్రజలు, అధికారులు, పోలీస్ సిబ్బందికి సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.సైబీరియా నుంచి వచ్చే ఫ్లెమింగోలు నేలపట్టు ప్రాంతంలో నాలుగు నుంచి ఐదు నెలల పాటు నివసించడం ఒక అరుదైన ప్రకృతి అద్భుతమని పేర్కొన్నారు. ఈ ఫెస్టివల్ పిల్లలకు పక్షలపై శాస్త్రీయ అవగాహన పెంపొందించడంలో ఎంతో ఉపయోగపడు తుందన్నారు. నేలపట్టు, అటకాని తిప్ప ప్రాంతాల్లో పక్షల ప్రదర్శన ఏర్పాటు చేసి, పక్షల చిత్రాలు, పేర్లు, వివరాలను ప్రదర్శించను న్నట్లు తెలిపారు.కాబట్టి నియోజకవర్గ ప్రజలు తమ బంధుమిత్రుల ను ఆహ్వానించి, ఫ్లెమింగో ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలని, మీడియా మిత్రులు ఈ కార్యక్రమాన్ని విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు.

**జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు మాట్లాడుతూ :** ఫ్లెమింగో ఫెస్టివల్– 2026' కు పకడ్బందీగా భద్రత ఏర్పాట్లు చేస్తున్నామ న్నారు. ఫ్లెమింగో ఫెస్టివల్‌ను సందర్శించే సందర్శకులందరూ భద్రతా నియమాలు, సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఎలాం టి తొందరపాటు లేకుండా, అవాంఛనీయ సంఘట నలు జరగకుం డా పోలీస్ శాఖ పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టిందన్నారు. ఫ్లెమింగో పక్షలు ఇంకా సుమారు నాలుగు నెలల పాటు ఈ ప్రాం తంలో ఉండనున్నాయని, కాబట్టి ప్రజలు ప్రశాం తంగా, సంతోషం గా వచ్చి వీక్షంచవచ్చని తెలిపారు. వీఐపీలు సంద ర్శించిన సందర్భాల్లో కూడా సాధారణ సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా తగిన భద్రతా ఏర్పాట్లు చేయనున్నట్లు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో కన్జర్వేటర్ ఆఫ్ ఫారెస్ట్ సెల్వం, అడిషనల్ ఎస్పీ రవి మనోహర్ చారి, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మయి, మాజీ ఎమ్మెల్యే నెలవల సుబ్రహ్మణ్యం, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు, సూళ్లూరుపేట మునిసిపల్ ఛైర్మన్ శ్రీమంత్ రెడ్డి, టూరిజం ఆర్ డి రమణ ప్రసాద్, టూరిజం అధికారి జనార్దన్ రెడ్డి, సూళ్లూరు పేట మునిసిపల్ కమీషనర్ చెన్నయ్య, డి ఎస్ డి ఓ శశిధర్, సెట్వీన్ సి ఈ ఓ యస్వంత్, ద్వామా పి డి శ్రీనివాస ప్రసాద్, ఆర్ అండ్ బి ఎస్ సి రాజా నాయక్, రెవిన్యూ సిబ్బంది, సంబంధిత అధికారులు ,స్థానిక ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

**గతంతో పోలిస్తే వెనకబడిన ఏర్పాట్లు**

గత ప్రభుత్వంలో ఫ్లెమింగో ఫెస్టివలను పూర్తిగా మరుగును పెట్టేశారు. కానీ కూటమి ప్రభుత్వ రాగానే సూళ్లూరుపేట ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ చొరవతో ఫ్లెమింగో ఫెస్టివల్ గత సంవత్సరం నుంచి తిరిగి నిర్వహించడం ప్రారంభించారు.గత సంవత్సరం పండుగలో ఈవెంట్స్ కానీ ఏర్పాట్లు గాని ఎమ్మెల్యే తో కలిసి జిల్లా కలెక్టర్ వెంకటేశ్వ ఒంటొ చేత్తో అంగరంగ వైభవంగా చేసారు. కానీ ఈసారి మాత్రం ఏర్పాట్లు అంతంత మాత్రమే అని విమర్శలు వినిపిస్తున్నాయి. గోడపత్రులు, పోస్టర్లు ఎటువంటవి కనిపించకపోవడం అందుకు నిజమనేలా సాక్షలుగా నిలబడుతున్నాయి. దానికి తోడు రెండు రోజుల క్రితం సూళ్లూరుపేట పట్టణంలో జరిగిన ఫ్లెమింగో ఫెస్టివల్ ర్యాలీలో కూడా సూళ్లూరుపేట నియోజకవర్గం అన్ని శాఖల అధికారులు పాల్గొనక పోవడం కూడా పలు విమర్శలకు తావిచ్చింది. కానీ ఇప్పుడు ముఖ్యమంత్రి రాక నిర్ధారణ అవడంతో అధికార యంత్రాంగం శుక్రవారం సూళ్లూరుపేట పట్టణంలో పరుగులు తీయడం వారి వంతు అయింది. ఏది ఏమైనా జిల్లా కలెక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు ఎటువంటి కార్యక్రమమైన విజయవంతం చేయగలగా సత్తా ఉన్న అధికారులు ఉండడం ఒకింత అధికారులకు కాస్త భరోసాగా ఉంది. దానికి తోడు ఎమ్మెల్యే మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం కూడా ఈ ఏర్పాట్లలో తలామునకలై అన్ని దగ్గరుండి చేస్తూ ఏర్పాట్లు పూర్తి చేయడంలో తీవ్రంగా శ్రమిస్తున్నారు.

# కళా, సాంస్కృతిక, సాహిత్య, సినిమా, పర్యాటక పునరుజ్జీవనానికి వేదిక 'ఆవకాయ్ ఫెస్టివల్'

## ఏపీని ప్రపంచ సృజనాత్మక రాజధానిగా మారుస్తాం: మంత్రి కందుల దుర్గేష్







విజయవాడ ప్రజాభూమి ప్రతినిధి
పవిత్ర కృష్ణా నది తీరాన నిర్వహిస్తున్న 'ఆవకాయ్ అమరావతి ఫెస్టివల్' ఆంధ్రప్రదేశ్ సాంస్కృతిక వైభవానికి,కళా, సాహిత్య, సినిమా, పర్యాటక రంగానికి కొత్త ఊపిరి పోస్తుందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ ఆకాంక్షించారు. గురువారం విజయవాడలో జరిగిన ఆవకాయ్ అమరావతి ఉత్సవాల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. కనుమరుగవుతున్న కళలు, సాహిత్యం, సినిమా మరియు జానపద సంప్రదాయాలకు పునరుజ్జీవం కల్పించడమే ఈ ఫెస్టివల్ ప్రధాన ఉద్దేశమని ఆయన పేర్కొన్నారు.ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఏమన్నారంటే.. ప్రతి తెలుగు ఇంటికి 'ఆవకాయ్'తో ఎంతటి విడదీయలేని బంధం ఉందో, ఈ ఉత్సవం కూడా సినిమా, సాహిత్యం, సంగీతం, నాటకం మరియు కళా ప్రదర్శనల సమ్మేళనంగా అంతటి ఆత్మీయతను పంచు తుందని మంత్రి వివరించారు. అభివృద్ధిని కేవలం ఐటీ, పరిశ్రమలతోనే కాకుండా, 'సృజనాత్మక ఆర్థిక వ్యవస్థ' (క్రియేటివ్ ఎకానమీ ) ద్వారా సాధించవచ్చని



మంత్రి స్పష్టం చేశారు. కథలు, సినిమాలు, డిజిటల్ కళలే పెట్టుబడిగా ఉపాధిని సృష్టించడాన్ని ఆయన 'ఆరెంజ్ రెవల్యూషన్'గా అభివర్ణించారు. రాబోయే రోజుల్లో ఈ నదీ తీరం ఒక సజీవ పాఠశాలగా మారుతుందని, ఇందులో 60 మందికి పైగా ప్రముఖ కళాకారులు, 40 మంది వక్తలు, 13 కళా బృందాలు పాల్గొని 28 రకాల ప్రత్యేక కార్యక్రమాలు, అంతర్జాతీయ వర్క్‌షాప్‌లు నిర్వహిస్తారని తెలిపారు. కూటమి ప్రభుత్వ నూతన పర్యాటక విధానం 2024-29 ద్వారా పర్యాటక రంగానికి 'పారిశ్రామిక హోదా' కల్పించామని, దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా పెట్టుబడులు పెరిగి పర్యాటకం కొత్త పుంతలు తొక్కుతుందని తెలిపారు. గత ఐదేళ్లలో జానపద కళలు, అన్ని రంగాలు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రస్తుతం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వ సహకారంతో వాటిని మళ్ళీ గాడిలో పెడుతున్నామని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ భారతదేశానికే కోహినూర్ వజ్రం లాంటిదని, ఇక్కడి ప్రతి నదికి ఒక కథ, ప్రతి కళకు ఒక ఆత్మ ఉందని పేర్కొంటూ.. రాష్ట్రాన్ని ప్రపంచ సాంస్కృతిక రాజధానిగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు.అంతకుముందు పర్యాటకశాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ అజయ్ జైన్, ఎండి ఆమ్రపాలి కాట, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ లక్ష్మీశలతో కలిసి మంత్రి దుర్గేష్ అమరావతి ఆవకాయ ఫెస్టివల్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.



# అభివృద్ధిలో జిల్లాను అగ్రగామిగా నిలుపుదాం..

**- పారదర్శక పాలనలో ఉద్యోగుల పాత్ర కీలకం - జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ**

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ప్రజలకు పారదర్శకమైన సేవలందించడంలో ఉద్యోగుల పాత్ర కీలకమని.. అంకితభావంతో సేవలందిస్తూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల అమల్లో జిల్లాను అగ్రగామిగా నిలిపేందుకు అధికారులు, ఉద్యోగులు సమన్వయంతో కృషిచేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అన్నారు.ఏపీ ఎన్‌జీజీవో ఎన్టీఆర్ జిల్లా యూనిట్ ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను శుక్రవారం జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.. కలెక్టరేట్‌లోని ఆయన ఛాంబర్‌నందు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉద్యోగ సంఘ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు గారు వినూత్న కార్యక్రమాలను అమలుచేస్తున్నారన్నారు. స్వర్ణాంధ్ర విజన్ @ 2047తో రాష్ట్ర ప్రభుత్వం స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకొని ముందుకెళ్తోందని.. ఈ లక్ష్యాల సాధనలో ఉద్యోగులు కీలక భాగస్వాములు కావాలన్నారు. జీడీడీపీ, తలసరి ఆదాయంలో వృద్ధితో పాటు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు, పేదరిక నిర్మూలనకు అమలుచేస్తున్న కార్యక్రమాలు సత్ఫలితాలు ఇవ్వడంలోనూ ఉద్యోగుల సేవలు ప్రధాననమని కలెక్టర్ లక్ష్మీశ పేర్కొన్నారు.కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో జిల్లా అధ్యక్షులు డి.సత్యనారాయణరెడ్డి మాట్లాడుతూ జిల్లా యంత్రాంగం అప్పగించిన విధులను సమర్థవంతంగా అమలుచేయడంలో ఎన్టీఆర్ జిల్లా ఉద్యోగులు ఎల్లప్పుడూ ముందుంటారన్నారు. నవ్య రాజధాని అమరావతికి గేట్ వే అయిన ఎన్టీఆర్ జిల్లాలో ఉద్యోగులు పని ఒత్తిడిని అధిగమించి అభివృద్ధి, సంక్షేమ పథకాల అమల్లో ప్రత్యేక దృష్టిపెట్టి జిల్లా సమగ్రాభివృద్ధికి తమవంతు సహకారం అందిస్తారన్నారు. కీలకమైన ఈ జిల్లాలో ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు మిగిలిన జిల్లాలకు ఆదర్శంగా ఉండేలా ప్రజలకు సేవలందిస్తామని పేర్కొన్నారు. మెగా ఈవెంట్లను విజయవంతం చేయడంలోనూ జిల్లా కలెక్టర్ వారి సారథ్యంలో సమష్టి కృషితో ముందడుగు వేస్తామని సత్యనారాయణరెడ్డి అన్నారు.కేలండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో ఏపీ ఎన్‌జీజీవో ఎన్టీఆర్ జిల్లా సహాధ్యక్షులు వీవీ ప్రసాద్, కార్యదర్శి పి.రమేష్, కోశాధికారి వి.సతీష్‌కుమార్, కార్యవర్గ సభ్యులు జి.రామకృష్ణ, వి.నాగార్జున, ఎండీ జానీ పాషా, కె.శివలీల, సీహెచ్ మధుసూధనరావు, సీహెచ్ శ్రీదేవి, నగర శాఖ అధ్యక్షకార్యదర్శులు సీహెచ్ సీవీఆర్ ప్రసాద్, షేక్ నజీరుద్దీన్, కార్యవర్గ సభ్యులు రాజశేఖర్, డీఎస్ఎన్ శ్రీనివాస్, బి.విజయశ్రీ, రాంబాబు, ఎస్కే ఖాసిం సాహెబ్, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# సంజాయిషీ నోటీసులు ఉపసంహరించుకోండి : ఎస్ టి యు

ప్రజాభూమి, ఎన్ పి కుంట



సాయంత్రం పూట ఫేషియల్ అటెండెన్స్ వేయలేదని కారణం చెబుతూ జిల్లా వ్యాప్తంగా 441 మంది ఉపాధ్యాయులకు డీఈవో షోకాజ్ నోటీసులు ఇవ్వడాన్ని ఎస్టియు పక్షాన ఖండిస్తూ తీవ్రంగా ఖండిస్తున్నామని జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు హరి ప్రసాద్ రెడ్డి ,గోపాల్ నాయక్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాలలో తీవ్రమైన నెట్వర్క్ సమస్య వేధిస్తుందని, అందునా యాప్ ఫ్రీక్వెన్సీ పెంచకపోవడంతో ఫేషియల్ యాప్ సరిగా పనిచేయడం లేదని తెలిపారు. ఇలాంటి టెక్నికల్ ఎర్రర్స్ ని సరి చేయకపోగా ఉపాధ్యాయులను ఫేషియల్ అటెండెన్స్ వేయలేదని సంజాయిషీ ఇవ్వాలని తెలపడం ఏమిటని ప్రశ్నించారు. ఇప్పటికే పాఠశాలలో బోధనేతర పనులతో సతమతమవుతున్న ఉపాధ్యాయులను ఇలాంటి చర్యలతో భయభ్రాంతులకు గురి చేయడం ఎంతవరకు సమంజసమన్నారు. తక్షణం ఉపాధ్యాయులకు ఇచ్చిన సంజాయిషీ నోటీసులను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంగా ఉపాధ్యాయులను మానసిక వేదనకు గురి చేసే ఇలాంటి చర్యల పట్ల ఉపాధ్యాయపక్షంగా ఉద్యమ కార్యాచరణ ప్రకటిస్తామని హెచ్చరించారు.



# భవానీ ద్వీపంలో సంప్రదాయ కళా వైభవం

## - రెండో రోజు ఘనంగా ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:
ఆవకాయ్.. సినిమా, సంస్కృతి, సాహిత్యాల అమరావతోత్సవం రెండో రోజు భవానీ ద్వీపంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలు నగర ప్రజలు, పర్యాటకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. సంప్రదాయ కళలకు వేదికగా నిలిచిన ఈ కార్యక్రమాలు సాంస్కృతిక వైభవాన్ని ప్రతిబింబించాయి. ఈ సందర్భంగా నిర్వహించిన మార్షల్ ఆర్ట్స్ శిక్షణ శిబిరం ప్రేక్షకులను ఉత్సాహపరిచింది. యువత ప్రదర్శించిన నైపుణ్యం అందరినీ ఆకర్షించింది. అలాగే, ప్రసిద్ధ నగాడా వాయిద్య కళాకారుల ప్రదర్శన ఉర్రూతలూగించి, కార్యక్రమానికి ప్రత్యేక శోభను తీసుకువచ్చింది. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ పాల్గొని కళాకారులను అభినందించారు. అనంతరం కలెక్టర్ స్వయంగా సరదాగా నగాడా వాయిద్యం వాయించి ప్రేక్షకులను అలరించారు. సంప్రదాయ కళల పరిరక్షణలో ఇలాంటి ఉత్సవాల పాత్ర ఎంతో ముఖ్యమని ఆయన పేర్కొన్నారు.సాంస్కృతిక వారసత్వాన్ని భావితరాలకు చేరవేయాలనే ఉద్దేశంతో నిర్వహిస్తున్న అమరావతోత్సవం ప్రజల్లో మంచి స్పందన పొందుతోందని నిర్వాహకులు తెలిపారు. మరిన్ని ఆకర్షణీయమైన కార్యక్రమాలకు ఈ ఉత్సవాలు వేదిక కానున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో విజయవాడ ఆర్‌డీవో కావూరి చైతన్య తదితరులు పాల్గొన్నారు.

# ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే ధ్యేయం

## -కెనరా బ్యాంక్ రీజనల్ మేనేజర్ శ్రీనివాసులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



కెనరా బ్యాంకు ఖాతాదారులకు మెరుగైన సేవలు అందించడమే ధ్యేయంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆ బ్యాంకు రీజినల్ మేనేజర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. శుక్రవారం పట్టణంలోనిటీచర్స్ కాలనీకెనరా బ్యాంక్ లో నూతన ఎటిఎం, కాష్ డిపాజిట్ మిషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ, వినియోగదారులు ఎటిఎం, కాష్ డిపాజిట్ మిషన్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఖాతాదారుల సౌకర్యం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకొని బ్యాంకు అభివృద్ధికి సహకరించాలని కోరారు. ఇక ముందు కూడా వినియోగదారులకు మరిన్ని సేవాలాందిచడానికి కెనరా బ్యాంకు ఎల్లప్పుడూ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో స్థానిక బ్యాంకు మేనేజర్ బిందు శ్రీ, గణపతి, సుబ్బయ్య, డివిజనల్ మేనేజర్ ప్రసన్న కుమార్, బ్యాంకు ఉద్యోగులు మన్సూర్ అలీ, భాగ్య శ్రీ, హేమావతి, శ్రీలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి యస్ సి-యస్ టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో ఘనంగా ప్రజా సంకల్ప యాత్ర వేడుకలు

ప్రజా భూమి, ధర్మవరం



వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వై యస్. జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్ర నేటితో 7 సంవత్సరాలు పూర్తి అయిన సందర్భంగా ధర్మవరం పట్టణంలో వై యస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ "యస్ సి-యస్ టి సెల్ నాయకుల ఆధ్వర్యంలో "కేక్ కట్ చేసి" ఒకరికొకరు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. త్వరలో ప్రారంభిస్తున్న "ప్రజాసంకల్పయాత్ర" దిగ్విజయంగా కొనసాగాలని, 2029లా ధర్మవరం నియోజకవర్గానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి యం యల్ ఎ గా గెలిపించుకొంటామనీ, ఆంధ్రప్రదేశ్ కి ముఖ్యమంత్రిగా వై.యస్.జగన్మోహన్ రెడ్డి ను చేసుకోవడానికి అహర్నిశలు శ్రమిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలా దేవరకొండ రమేష్, యం.చౌడప్ప, కునుతూరు గోపాల్, సుభాన్ బాషా, లింగారెడ్డి, నామాల రామాంజినేయులు, గరుడంపల్లి కిష్టయ్య, నాయక్, వెంకటేష్, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.



# అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపిన సామినేని ఉదయభాను

## నిధులు సేకరించిన సామినేని సత్కరించిన నేతలు

జగ్గయ్యపేట, ప్రజా భూమి ప్రతినిధి
అడిగిన పది గంటల్లోపే ఏపీ డిప్యూటీ సీయం పవన్ కళ్యాణ్ 5 కోట్ల 75 లక్షల రూపాయలు మంజూరు చేయడంపై జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సంతోషం వ్యక్తం చేశారు.శుక్రవారం జగ్గయ్యపేట పట్టణంలోని సామినేని నివాసంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఉదయభాను మాట్లాడుతూ గురువారం వెలగపూడిలోని సచివాలయం నందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ని మర్యాదపూర్వకంగా కలిసి జిల్లాలోని సమస్యలపై చర్చించినట్లు తెలిపారు.జగ్గయ్యపేట, తిరువూరు నియోజకవర్గాల్లోని పంచాయతీల్లో అభివృద్ధి పనుల కోసం పల్లె పండుగ కింద నిధుల మంజూరుకు పవన్ కళ్యాణ్ గతో మాట్లాడినట్లు చెప్పారు. జగ్గయ్యపేట నియోజకవర్గంలోని వత్సవాయి, పోచంపల్లి, ఆళ్లూరుపాడు, ముండ్లపాడు, ముచ్చింతాల, పోచవరం, అనుమంచిపల్లి, కంభంపాడు, మంగొల్లు తదితర గ్రామాల్లో సీసీ రోడ్లు, గోకులం షెడ్ల కోసం సాస్కీ, ఉపాధి హామీ పథకం నుంచి నిధులు మంజూరు చేసినట్లు వివరించారు. అలాగే తిరువూరు నియోజకవర్గం గంపలగూడెం మండలం గాదేవారిగూడంలో సీసీ రోడ్ల నిర్మాణానికి కూడా నిధులు మంజూరైనట్లు ఉదయభాను తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కి జిల్లా జనసేన పార్టీ తరపున కృతజ్ఞతలు తెలిపారు.

### నిధులు మంజూరు చేయించినందుకు జిల్లా అధ్యక్షులు ఉదయభాను గారిని సన్మానించి అభినందనలు తెలిపిన నేతలు

జగ్గయ్యపేట తిరువూరు నియోజకవర్గాలకు సంబంధించి వివిధ పనుల కోసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో సంప్రదించి నిధులు మంజూరు చేయించిన జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభానుకు జనసేన నేతలు ఆత్మీయ సత్కారం చేశారు.ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మున్సిపల్ వైస్ ఛైర్మన్ తుమ్మల ప్రభాకరరావు ,మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ తుమ్మేపల్లి నరేంద్రరావు , మాజీ మార్కెట్ యార్డు వైస్ చైర్మన్ గాదెల రామారావు



, తిరువూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త మనుబోలు శ్రీనివాసరావు , గాదెవారి గూడెం పంచాయతీ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావు , పెనుగంచిప్రోలు వైస్ ఎంపీపీ కనగాల శ్రీనివాసరావు గారు, ఎన్ ఎస్ పి డి సి వన్ చైర్మన్ ధారావతు బాల్య నాయక్ , జనసేన నాయకులు చిలుకూరి శ్రీనివాసరావు ,వత్సవాయి గ్రామ నాయకులు రాజా నాయక్ , అల్లూరి భాస్కరరావు , మారిశెట్టి కోటేశ్వరరావు , అనిగండ్లపాడు నాయకులు పిడికిటి కోటేశ్వరరావు , తోటచెర్ల నాయకులు కునుగుంట్ల కోటేశ్వరరావు , పెనుగంచిప్రోలు మాజీ సొసైటీ అధ్యక్షులు నల్లపునేని వెంకట నారాయణ , ధర్మవరప్పాడు తండా నాయకులు బాణవతు పాండు తో పాటు జనసేన నేతలు పాల్గొన్నారు.


# యువశక్తే దేశ సంపద

## -యువ దినోత్సవ సెమినార్ లో ధాత్రి

ప్రజాభూమి, హిందూపురం టౌన్




భారతదేశంలో ఉన్న యువ సంపద మరే దేశంలో లేదని, యువశక్తి దేశ సంపదగా బెంగళూరు జైన్ యూనివర్సిటీ పూర్వ విద్యార్థి, సైకాలజిస్ట్ ఎం ధాత్రి పేర్కొన్నారు. స్థానిక ఎన్ఎస్ పి ఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ విభాగపు ఆధ్వర్యంలో యువ దినోత్సవ సందర్భంగా సెమినార్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్. ఎం.ప్రగతి అధ్యక్షతన జరిగిన సెమినార్ లో ధాత్రి మాట్లాడుతూ, విద్యార్థి, యువత చెడు అలవాట్లకు లోనై పెడదారిని పట్టకుండా అందమైన జీవితం పట్ల ఆశలు కలిగి ఉండాలన్నారు. సోషల్ మీడి యాకు, మత్తు పదార్థాలకు బానిస కాకుండా, జీవితంలో సాధించాల్సిన విజయం కోసం ప్రణాళి కలు వేసుకోవాలన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ జి.వెంకటేష్ మాట్లాడుతూ, మారుమూల గ్రామాల్లోని పేదింటి విద్యార్థులు సైతం, కష్టపడి చదివి అత్యున్నత స్థానాల్లో స్థిరపడుతున్నారన్నారు. నేటి యువతకు స్వామి వివేకానందుని జీవితం ఆచరణీయమన్నారు. ఈ కార్యక్ర మంలో ఐక్య కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీ లక్ష్మి, అధ్యాపకులు ఉపేంద్ర, ఎన్ఎస్ఎస్పిఓ రంగనాయకులు, ఫిజికల్ డైరెక్టర్ ఆశా సయ్యద్, సీనియర్ అసిస్టెంట్ బి.నరసింహులు,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.ప్రత్యేక ఆకర్షణగా సంక్రాంతి ఉత్సవాలుసంక్రాంతి పండుగ నేపథ్యంలో కళాశాలలో ఏర్పాటు చేసిన వేడుకలను ఘనంగా నిర్వహించారు.
విద్యార్థులు, అధ్యాపకులు సాంప్రదాయ దుస్తులు ధరించి, భోగి మంటలను ఏర్పాటు చేసుకొని, పండుగ శోభని తలపించారు. వివిధ రకాల పిండి వంటలను తయారు చేసుకొని పండుగ సాంప్రదా యాన్ని అనుసరించారు. విద్యార్థుల్లో, మన సంస్కృతీ, సాంప్రదాయాలను, పండుగలను పరిచయం



చేయడంలో భాగంగా, ముందస్తు సంక్రాంతి ఉత్సవాలను ప్రతియేటా నిర్వహిస్తున్నామని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎం.ప్రగతి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## నిబంధనలు ఉల్లంఘిస్తే రూ. 1 లక్ష వరకు జరిమానా

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**
సంక్రాంతి పండుగ నేపథ్యంలో ఏలూరు జిల్లా ప్రొహిబిషన్ ఒ ఎక్సైజ్ అధికారుల ఆదేశాల మేరకు, నాటు సారా రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా అమలవుతున్న నవోదయం--2.0 కార్యక్రమంలో భాగంగా నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని పాత నేరస్తులు 7 మందిని అగిరిపల్లి తహసిల్దార్ పివిన్వి ప్రసాద్ ఎదుట హాజరు పరచి ఒక సంవత్సరం కాలానికి బైండ్ ఓవర్ చేశారు. ఈ కాలంలో మళ్లీ ఎక్సైజ్ నేరాలకు పాల్పడితే రూ.1 లక్ష జరిమానా విధించడంతో పాటు ప్రభుత్వ పథకాలు రద్దు చేస్తామని హెచ్చరించారు. అలాగే నూజివీడు, ఆగిరిపల్లి, ముసునూరు, చాట్రాయి మండలాల్లో బెల్ట్ షాపులు నిర్వహించే వారు, నాటు సారా తయారీ-అమ్మకాలు, నాటు సారాకు బెల్లం సరఫరా చేసే వ్యాపారులు మరియు బెల్లపు ఊట కలిగిన భూ యజమానులపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేస్తామని ఎక్సైజ్ సీఐ మస్తానయ్య హెచ్చరించారు.



### భారత రాజ్యాంగంలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కల్పించిన హక్కులను కాపాడటంలో

## నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తప్పవు

### రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు**
స్థానిక రెవిన్యూ అతిథిగృహంలో శుక్రవారం ప్రజా దర్బార్ నిర్వహించి, ప్రజలు, అసోసియేషన్ ప్రతి నిధులు నుండి రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల కమీషన్ చైర్మన్ కె.ఎస్. జవహర్ పాత్రికే యులు సమావే శంలో మాట్లాడుతూ రాజ్యాంగ పరి రక్షణ, ప్రభుత్వ చట్టాలు, ప్రభుత్వ నోటిఫికేషన్లు, వంటి ప్రభుత్వాన్ని సంబంధించిన అన్నింటిపైనా కమిషన్‌కు పర్యవే క్షణ చేసే అధికారం ఉంద న్నారు. భారత రాజ్యాం గంలో ఎస్సీ,ఎస్టీ వర్గాలకు కల్పించిన హక్కులను కాపాడటంతో పాటు నిర్లక్ష్యం చేసిన అధికార్లుపై కమిషన్ స్పందించి తదనుగు ణంగా చర్యలకు సిఫా ర్సు చెయ్యడం జరుగుతుం దని అన్నారు. రాష్ట్రంలో 2018 తర్వాత ఎస్సీ కమిషన్ సరిగ్గా పనిచేయ లేదని, ఎస్సీ వర్గాలు ప్రజలు, సంఘాలు సమ స్యలు పరిష్కారం కాలేదన్నారు. కూటమి ప్రభుత్వం లో క్రొత్త ఎస్సీ కమిషన్ ఏర్పడిందని మరలా పూర్వ వైభవం తీసుకు వస్తామని అన్నారు. ఏలూరులో ఎక్కువ కేసులు పెం డింగ్లో ఉన్నాయని ఎస్సీ అట్రాసిటీ కేసులు 34, భూసమస్యలు 22, సాధారణ కేసులు 21 ఉన్నా యని అన్నారు. ఏలూరు జిల్లా కొందరు అధికా రులకు ఫోన్ చేసినా మీటింగులో ఉన్నామని చెపు తున్నారని, మీటింగు అయిన తర్వాత తిరిగి ఫోన్ చెయ్యుటలేదని అసహనం వ్యక్తం చేశారు. పోలవ రం తహశీల్దారుకు రెండు కేసులు ఎస్సీ కమిషన్ పంపినా నేటివరకు పరిష్కారం కాలేదని, ఇదే సంఘటనలు పునరావతం అయితే యస్సి కమిషన్ సీరియస్‌గా తీసుకుంటుందని అన్నారు. ఏ ప్రభుత్వ అధికారి అయినను ఉద్దేశపూర్వకంగా అమలు చేయకపోయినా, నిర్లక్ష్యం, అలసత్వం వహిస్తే అటువంటి సంఘటనలు తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని అన్నారు. నిర్లక్ష్యం వహించే అధికారులను కమిషన్ కు పిలిపించి విచారణ చేస్తామని అన్నారు. ఎస్సీ,ఎస్టీ వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులు, చట్టాలను అమలు చేయకపోతే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. రాజ్యాంగం లో ఎస్సీ, ఎస్టీలకు అనేక హక్కులు ఉన్నాయని నిర్లక్ష్యం చేస్తే కమిషన్ స్పందించి తదనుగుణంగా చర్యలకు ప్రభుత్వానికి సిఫార్సు చేస్తామన్నారు. అణగారిన వర్గాలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను కాపాడడంలో కమిషన్ ముందుంటుందన్నారు. యస్సి కమిషన్ కు రాజ్యాంగబద్ధత, చట్టబద్ధత ఉందని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షమ ఫలాలను పర్యవేక్షంచే అధికారం ఉందని అన్నారు. దళిత సర్పంచులు మెండం సంతోష్ కుమార్, చిలకా సుబ్బారావు, బోదుల స్వరూప్, తమ సమస్యలపై వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్సీ కమిషన్ కార్యదర్శి చిన్న రాముడు, ఏపీ ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, అసోసియేషన్ ప్రతినిధులు మహిళలు, ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథలయ శాఖ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా చైర్మన్ జుత్తుగా నాగరాజు బాధ్యతల స్వీకరణ



**ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు**
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌర గ్రంథలయశాఖ ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా గ్రంథలయ సంస్థనకు శుక్రవారం ఏలూరు చైర్మన్ గా నియమితులైన ఉండి జనసేన నియోజకవర్గం ఇన్ ఛార్జ్ జుత్తుగ నాగరాజు చైర్మన్ వారిని ముందుగాజిల్లా గ్రంథలయసంస్థ కార్యదర్శి ఎమ్.శేఖర్ బాబు, గ్రంథలయ సిబ్బంది ఘనంగా స్వాగతించారు. తదుపరి బాధ్యతలు స్వీకరించారు. అనంతరం జిల్లాలో పనిచేస్తున్న సిబ్బందితో ముచ్చటించారు. అనంతరం కార్యదర్శివారిని చైర్మన్ ఎవరికి ఎటువంటి సమస్యలున్న పరిష్కరిస్తానని ఎలాంటి సమస్యఉన్న మంత్రులదృష్టికితీసుకునివెళ్ళి సమస్యలను లేకుండా చేస్తాననిహామీఇచ్చారు. నూతనభవనం, సెస్ బకాయిలు,ఉద్యోగుల సమస్య లు, శాలరీగ్రాంట్, ఇతర విషయాలు అన్నియు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చైర్మన్ వారిని ఘనంగా సన్మానించుకోవడం జరిగింది. కార్యక్ర మంలో ఏలూరుజనసేన ఇంచార్జి ఆర్టీసిరీజినల్ చైర్మన్ రెడ్డి అప్పలనా యుడు, డిప్యూటీ లైబ్రేరియన్ ఎ. నారాయణరావు, జిల్లాలోపనిచేయుచూన్న గ్రంథలయ అధికారులు, జన సేనపార్టీనాయకులు, మీడియాప్రతినిధులు, ఏలూరు జిల్లా కేంద్ర గ్రంథలయం సిబ్బంది, పెదపాడు గ్రంథలయ శాఖ అధికారి దుగ్గిపోగు జాన్ బాబు పుష్పగుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## గ్రామాల అభివృద్ధితో పాటు యువతకు ఉపాధి కల్పించే లక్ష్యంలో భాగంగా కృషి చేస్తున్నా

### దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



**ప్రజాభూమి ప్రతినిధి - పెదవేగి**
దుగ్గిరాలలోని క్యాంపు కార్యాలయంలో శుక్రవారం ఉదయం పలువురు నియోజకవర్గ కూటమి నాయకులు, అధికారులు, ప్రజలు, ప్రముఖులు దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్‌ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు, పలు ఆహ్వాన పత్రికలు అందించి శాలువాలతో సత్కరించారు. ఇటీవల ఏలూరు జిల్లా ఏపీఎన్జీజీవోస్ నూతన అధ్యక్ష, కార్యదర్శులుగా ప్రమాణ స్వీకారం చేసిన చోడగిరి శ్రీనివాస్,నెరుసు రామారావు ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం దెందులూరు ఎమ్మెల్యేని మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి మెమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గానికి దెందులూరు ఎమ్మెల్యే అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు హరినాథ్ తో పాటు పలువురు ఏపీఎన్జీవో సంఘాల నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పలు గ్రామాల నుంచి వచ్చిన ప్రజల నుంచి వినతులు స్వీకరించిన దెందులూరు ఎమ్మెల్యే సత్వరమే వాటిని పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

## ఖేలో ఇండియా జాతీయ పోటీలకు బుట్టాయిగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ఎంపిక



**ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం**
ఖేలో ఇండియా జాతీయ స్థాయి క్రీడా పోటీలకు బుట్టాయగూడెం ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ఎంపికైనట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మనేంద్రరావు తెలిపారు.. స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ప్రిన్సిపాల్ డా. మనేంద్ర రావు మాట్లాడుతూ కాకినాడలో ఈనెల 8వ తేదీన జరిగిన ఖేలో ఇండియా-2026 రాష్ట్ర పోటీలలో తమ కళాశాల విద్యార్థులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక అయినట్లు తెలిపారు. కళాశాలలో బి.ఏ రెండవ సం. రం చదువుతున్న విద్యార్థి బల్లవరపు రాహుల్ వెయిట్ లిఫ్టింగ్ కు, బి.ఏ మొదటి సం. రం చదువుతున్న విద్యార్థి గుజ్జు ఉదయ్ కిరణ్ లాంగ్ జంప్ కు, బిస్సి మొదటి సం. రం చదువుతున్న విద్యార్థులు కోర్రి అలేఖ్య హర్డిల్స్ కి, వెట్టి అమృత షార్ట్ ఫుట్ కు ఎంపిక అయినట్లు చెప్పారు. ఎంపిక అయిన విద్యార్థులు ఈ ఏడాది ఫిబ్రవరిలో జరగబోయే జాతీయ క్రీడల్లో రాష్ట్రం తరుపున ఆడతారని వివరించారు. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పోటీలకు ఎంపికైన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్, డా. సాకే అక్కులన్న, సీనియర్ అధ్యాపకులు మర్రి వెంకటేశ్వర రావు, స్పోర్ట్స్ ఇంచార్జి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పాలకొల్లు ఏరియా ఫోటో & వీడియో గ్రాఫర్స్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**
పాలకొల్లు ఏరియా ఫోటో ఒ వీడియో గ్రాఫర్స్ ట్రేడ్ వెల్ఫేర్ అసోసియేషన్ రి"నెం.211/2025 వారి ఆధ్వర్యంలో అసోసియేషన్ సభ్యుల సహాయ సహకారాలతో పాలకొల్లు ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ భవనం వద్ద తేదీ 8-1-2025 రాత్రి 8 నుండి 11 గంటలు వరకు క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగీకులు పాస్టర్ సంతోష్ రెడ్డి (రాజమండ్రి) కులమతాలకు అతీతంగా సంఘ సభ్యులంతా క్రిస్మస్ ఆరాధన నిర్వహించడానికి పూర్తి సహాయ సహకారాలు అందించారు. క్రిస్మస్ ఆరాధన అనంతరం పలువురు పెద్దలను అసోసియేషన్ పాత కార్యవర్గాన్ని , నూతన కార్యవర్గాన్ని సన్మానించారు. క్రిస్మస్ ఆరాధనను పురస్కరించుకొని ప్రేమ విందును ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు పెచ్చెట్టి శ్యాంబాబు, అధ్యక్షులు శీలం గంగాధర్, కార్యదర్శి ,వర్ధినీడి దుర్గా రామ ప్రసాద్, కోశాధికారి చెల్లబోయిన యుగంధర శ్రీనివాస్ మరియు కార్యవర్గ సభ్యులు, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ముందస్తు సంక్రాంతి సంబరాలు



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**
పాలకొల్లు పట్టణ పరిధిలో గల జీవీఎస్ విఆర్ఎమ్ మున్సిపల్ మోడల్ ప్రైమరీ స్కూల్‌లో ముందస్తు సంక్రాంతి సంబరాలు ను డాక్టర్ సంగినీడి వెంకటరమణ ఆధ్వర్యంలో నిర్వహించారు. దీనిలో భాగంగా భారతీయ మరియు ఆంధ్రప్రదేశ్ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబిస్తూ విద్యార్థులు అనేక రకాలైనటు వంటి వేషధారణలో అలరించారు అలాగే బాలికలు పాఠశాల ఆవరణలో అనేక రకాలైనటువంటి రంగవల్లులతో పాఠశాల ప్రాంగణాన్ని రంగుల మయంగా మార్చివేశారు అలాగే విద్యార్థులతో అనేక రకాలైనటువంటి సాంస్కృతిక కార్యక్రమాలు ఉపాధ్యాయులు ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు భవానీ ప్రసాద్ రాయపూడి మాట్లాడుతూ సంక్రాంతి అనేటువంటిది మన తెలుగువారి పండుగలలో ప్రధాన పాత్ర వహిస్తుందని ఇది ముఖ్యంగా రైతుల పండగని అలాగే ఈ పండగ వల్ల వాతావరణంలో అనేక రకాలైన మార్పులు జరుగుతాయని తెలుగు వారందరూ ఎంతో సంతోషంగా ఆనందదాయకమైనటువంటి వాతావరణం లో జరుపుకునేటువంటి ఈ పండగ పెద్ద పండుగగా వ్యవహరిస్తారని తెలియజేశారు దానితో పాటుగా ముగ్గుల పోటీల్లో గెలుపొందినటువంటి విద్యార్థులకు బహుమతులు, చాక్లెట్లు బిస్కెట్లు పంపిణీ చేయడమైనది. ఈ కార్యక్రమంలో చిలుకూరి భీమన్న. ఉపాధ్యాయులు జి వెంకటేశ్వర్లు. మధుసూదన్ రెడ్డి. లీల కుమారి.రోజా పాల్గొన్నారు

## కామవరపుకోటలో సొసైటీ ఉద్యోగుల రిలే దీక్షలు



**ప్రజా భూమి ప్రతినిధి - కామవరపుకోట**
రాష్ట్ర యూనియన్ పిలుపుమేరకు జిల్లా యూనియన్ వారి ఆదేశముల మేరకు శుక్రవారం కేకోట బ్రాంచ్ ఏరియాలోని ఆరు సహకార సంఘాల కార్యదర్శులు , సిబ్బంది రిలే నిరాహార దీక్షలు నిర్వహించారు. కామవరపుకోట బ్రాంచ్ యూనియన్ అధ్యక్షులు కె వి వి సత్యనారాయణ, సెకరెటరీ జి భుజంగరావు సీఈఓ లు తనగల వీర వెంకయ్య, కాటి మామిల్లు, శ్రీనివాసరావు, గంగాధర్,ఆరు సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

## సంస్కృతి, సంప్రదాయాలు భావితరాలకు అందించాలి

### పోలవరం నియోజకవర్గం బిజెపి కన్వీనర్ కొండేపాటి రామకృష్ణ



**ప్రజాభూమి ప్రతినిధి - బుట్టాయగూడెం**
తెలుగుజాతి సంస్కృతి, సంప్రదాయాలను భావితరాలకు అందించాలని పోలవరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ కన్వీనర్, విద్యా రోహిణి హై స్కూల్ ప్రిన్సిపాల్ కొండేపాటి రామకృష్ణ, అన్నారు. స్థానిక విద్యా రోహిణి డిజిటల్ స్కూల్ విద్యార్థులు శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ప్రకృతితో, వాతావరణ మార్పులతో మానవుడు తన జీవితాన్ని సమన్వయం చేసుకునే విధానాన్ని సోదాహరణంగా వివరించారు. ఈ సంక్రాంతి సంబరాల్లో విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాల ప్రదర్శనతో పాటు విద్యార్థులకు ఆటలు పోటీలు, ముగ్గుల పోటీలు, భోగి మంటలు తదితర సంప్రదాయ కార్యక్రమాలను నిర్వహించారు. భోగి పళ్ళు పోసే కార్యక్రమంలో చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అలాగే సూర్యుడు మకరరాశిలోకి ప్రవేశించే పుణ్యకాలంలో సంక్రాంతిని మనం పెద్ద పండుగ జరుపుకోవడం మకర సంక్రమణం యొక్క విశిష్టతను, ఆ కాలంలో జరిగే వాతావరణ మార్పులను విసదీకరించారు. కనుమ రోజున పాడి పశువుల పూజించడం, ప్రకృతి సమతుల్యతను కాపాడడం కోసం వృక్ష సంపదను, పశుసంపదను కాపాడుకుంటూ సంక్రాంతి పండుగను జరుపుకోవాలని సూచించారు . మానవ సమాజంలో మనుషులందరి మధ్య సయోధ్యను తీసుకురావడం, భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను కాపాడడం బాధ్యతగా గుర్తించాలన్నారు. ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా వారి వారి గృహాలలో పిండి వంటలు వండి చుట్టుపక్కల వారికి పంచి పెట్టడం ద్వారా సమాజంలో అన్ని వర్గాలకు సహాయపడాలనే ఒక సందేశాన్ని అందించడమే పండుగలు యొక్క ముఖ్య ఉద్దేశంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్స్ కమిటీ సభ్యులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. భోగిపళ్ళతో ప్రారంభమైన సంక్రాంతి వేడుకలు గాలిపటాలుఎగరవేయడం, భోగి మంటలు వేయడం, పొంగలి చేయడం, బొమ్మల కొలువు, తదితర కార్యక్రమాలను ఆనందోత్సాహాల మధ్య జరుపుకున్నారు.

## సంకర్షణ స్వామిగా శ్రీ అష్ట భుజలక్ష్మి నారాయణ స్వామి వారి అలంకరణ



**ప్రజాభూమి ప్రతినిధి - పాలకొల్లు**
పాలకొల్లు దివ్యనగరంలో వేంచేసియున్న శ్రీఅష్టభుజలక్ష్మ నారాయణ స్వామి వారి సన్నిధిలో శ్రీధనుర్మాసవ్రత మహోత్సవములలో భాగంగా ఇరవై అయిదవరోజున ఆలయ అర్చకులు శ్రీ కరి పవన్ స్వామి శ్రీ స్వామివారిని శ్రీ సంకర్షణ స్వామిగా అలంకరించి ఆగమోక్తంగా పూజలు నిర్వహించారు. శ్రీమాన్ రంగనాథ స్వామి వారు తిరుప్పావై ప్రవచనం చేశారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి బిరుదుకోట శంకర్ గారు మరియు ట్రస్ట్ బోర్డు చైర్మన్ రేపాక ప్రవీణ్ భాను, ట్రస్టు బోర్డు సభ్యులు మల్లవోలు సురేష్ మరియు ధనుర్మాస కమిటీ సభ్యులు నున్న కోటి, మాజెటి రాంబాబు ఏర్పాట్లు చేశారు.

## సంక్రాంతి పండుగను పరిష్కరించుకుని యువతకు క్రికెట్ పోటీలు : డైరెక్టర్ కోవాస్ జగదీశ్వరి



**ప్రజా భూమి ప్రతినిధి - జీలుగుమిల్లి**
సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పోలవరం హై స్కూల్ గ్రౌండ్ లో స్థానిక యువత ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర స్పోర్ట్స్ అథరిటీ డైరెక్టర్ కోవ్వాసు జగదీశ్వరి, పోలవరం డిఎస్పి ఎం వెంకటేశ్వరరావు , ఎస్సై పవన్ కుమార్, ప్రాజెక్టు జిఎం గంగాధర్, ఎస్టీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ పాల్గొని క్రికెట్ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా టోర్నమెంట్లో పాల్గొనే జట్లకు పలు సూచనలు చేశారు.కప్పు సాధించే దిశగా ప్రతి జట్టు కృషి చేయాలన్నారు. ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉంటూ గేమ్స్‌పై దృష్టి సారించాలన్నారు. టోర్నమెంట్ నిర్వహిస్తున్న నిర్వాహాలను ఆమె అభినందించారు. ప్రతి సంవత్సరం యువతకు ఆటలు పోటీలు నిర్వహించాలని ఆమె సూచించారు. అందుకు తమ సహాయ సహకారాలు అందిస్తానన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసం, శారీరిక ధృఢత్వంతో పాటు ఆనందం కలుగుతాయి అన్నారు. డీఎస్పీ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగ సందర్భంగా యువత క్రీడలు పోటీల్లో పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. జూద క్రీడలకు, అసాంఘిక కార్యక్రమాలకు, బెట్టింగులకు యువత దూరంగా ఉండాలని వాటికి అలవాటు పడి జీవితాలను పాడు చేసుకోవద్దని సూచించారు. ఎస్ఐ పవన్ కుమార్ మాట్లాడుతూ టోర్నమెంట్ జరిగే సమయంలో ఏ విధమైన అల్లర్లు, తగాదాలు జరక్కుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహాలకు సూచించారు. గెలుపోటములకు అతీతంగా యువత క్రీడా స్ఫూర్తితో ఆడాలన్నారు. ఈ టోర్నమెంట్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన మేన్ ఆఫ్ ది మ్యాచ్ విన్నర్ కు పోలవరం పోలీస్ డిపార్ట్మెంట్ తరఫున ట్రోఫీ అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు, క్రీడాకారులు, స్థానిక యువత తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక వైద్యశాలలో పీఎం ఎస్ఎంఎ కార్యక్రమం

**ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి**
ఆగిరిపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం పీఎంఎస్ ఎంఎ కార్యక్రమం నిర్వహించామని ప్రాథమిక వైద్యశాల అధికారి డాక్టర్ జగన్మోహనరావు తెలిపారు. ఈ సందర్భంగా గర్భిణీలకు అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించగా, అనంతరం మండల పరిధిలోని వడ్లమాను గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో ఆర్‌బీఎస్‌కే కార్యక్రమం ద్వారా పిల్లలకు ఆరోగ్య స్క్రీనింగ్ నిర్వహించారు. అలాగే అంగన్వాడీ కేంద్రాల్లో వంట శాలలను పరిశీలించి పరిశుభ్రత, పోషకాహారం తదితర అంశాలపై సిబ్బందికి అవగాహన కల్పించినట్లు ఆయన తెలిపారు.



## రాయవరంలో రైతుకు క్షత్రస్థాయిలోకి తీసుకుని వెళ్లి పట్టాదార్ పాస్ బుక్ అందజేసిన ముఖ్యమంత్రి..



**ప్రజా భూమి ప్రతినిధి–మండపేట**

మండపేట నియోజకవర్గం, రాయవరంలో రైతులకు పట్టాదారు పాసుపుస్తకాల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు శుక్రవారం పాల్గొన్నారు. రాయవరం గ్రామానికి చెందిన కంటిపూడి సత్యసాయిబాబా అనే రైతుకు పట్టాదారు పాసుపుస్తకాన్ని సీఎం అందించారు. అనంతరం పాసు పుస్తకంలో ముద్రించిన క్యూఆర్ కోడ్ ను సెల్ ఫోన్‌లో స్కాన్ చేయించి మ్యాప్ ద్వారా పొలం వద్దకు రైతుని అధికారులతో పాటు సీఎం చంద్రబాబు వెళ్లారు. ఎవరి ఫోటోలు లేకుండా రాజముద్రతో తమకు పట్టాదారు పుస్తకం ఇవ్వడం సంతోషంగా ఉందని రైతు సత్యసాయిబాబా సీఎంతో అన్నారు.ద

## ఇరుసుమండ బ్లో అవుట్ ప్రాంతాన్ని ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించిన సీఎం చంద్రబాబు నాయుడు



**ప్రజా భూమి ప్రతినిధి–అమలాపురం**

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా, మలికిపురం మండలం, ఇరుసుమండ బ్లోఅవుట్ ప్రాంతాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఏరియల్ వ్యూ ద్వారా పరిశీలించారు. అనంతరం ఘటనపై ఓఎన్జీసీ అధికారులు, కోనసీమ జిల్లా కలెక్టర్ డా.ఆర్ .మహేష్ కుమార్, ఎంపీ హరీష్, ఎమ్మెల్యే వరప్రసాద్‌తో మండపేట నియోజకవర్గం, రాయవరంలో సమీక్ష నిర్వహించారు. బ్లో అవుట్ నివారణకు సంబంధించిన చర్యలను సీఎం అడిగి తెలుసుకున్నారు. వ్యాపించిన మంటల కారణంగా దెబ్బతిన్న కొబ్బరిచెట్లకు నష్టపరిహారం అందించేందుకు చర్యలు తీసుకోవాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు.

## సోమవారం లో రైతులకు రాజముద్రతో కూడిన పాసు పుస్తకాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే జ్యోతుల

**ప్రజా భూమి ప్రతినిధి–కిర్లంపూడి**

రాజ ముద్రతో మీ సొంత భూమి పాస్ బుక్ పై ఎవరో ఫోటో లేకుండా మీ ఫోటో తో కూటమి ప్రభుత్వం రైతుకు సర్వహక్కులతో అందిస్తుందని ఎమ్మెల్యే, టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ అన్నారు.జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం సోమవరం గ్రామంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా రాజముద్రతో కూడిన పట్టా పాసు బుక్కులను రైతులకు శుక్రవారం పంపిణీ చేశారు.భూరికార్డుల ట్యాపరింగ్ ఒకరు భూమి మరొకరి పేరున రిజిస్ట్రేషన్ చేసుకోవడం వంటి అక్రమాలకు తావు లేకుండా రాష్ట్ర ప్రభుత్వం అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాలు ప్రభుత్వం పంపిణీ చేస్తుందని



జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అన్నారు. అనంతరం కూటమి ఆయన మాట్లాడుతూ పట్టాదార్ పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకులు ఫోటోలు ఉండకూడదని ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం అధికార రాజముద్రతో కొత్త పాస్ పుస్తకాలు ముద్రించిందని అన్నారు అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ఈ పాస్ పుస్తకాలపై ఉన్న క్యూఆర్ కోడ్ ను స్కాన్ చేసి భూమి వివరాలు తెలుసుకోవచ్చని అన్నారు. రైతులు పట్టాదార్ పాస్ పుస్తకాల కోసం తాసిల్దార్ కార్యాలయం చుట్టూ తిరగాల్సిన పని లేకుండా సమీపంలోని గ్రామ వార్డు సచివాలయంలో పొందవచ్చని తెలిపారు. అనంతరం రైతులకు పాస్ పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏలేరు ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ బస్వా వీరబాబు, ఎస్ ఎస్ అప్పలరాజు, ఎంపీపీ తోట రవి, వీరం రెడ్డి కాశిబాబు, కొత్త కొండబాబు, జంపన సీతారామచంద్ర వర్మ, చదరం చంటిబాబు, సర్పంచ్ జ్యోతుల సీతామహాలక్ష్మి, జంపన రవి వర్మ, పాఠం శెట్టి మురళీకృష్ణ, మంచి కంటి శ్రీను, గంగిరెడ్ల దొరబాబు, నీటి సంఘం అధ్యక్షుడు జ్యోతుల కోటేశ్వరరావు, సూతి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం

- ఉత్తమ కార్యకర్తలకు మెమోటోలను అందచేసిన ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ

**ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్లపూడి టీడీపీ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సత్యప్రభ నియోజకవర్గంలో ఉత్తమ కార్యకర్తలకు మెమెంటోలు శుక్రవారం అందజేశారు.ప్రజాసేవే లక్ష్యంగా, పారదర్శక పాలనతో అభివృద్ధి, సంక్షమాన్ని సమన్వయపరుస్తూ ముందుకు సాగుతున్న టీడీపీకి కార్యకర్తలే పార్టీకి నిజమైన బలం అని ఎమ్మెల్యే తెలిపారు. పార్టీ సిద్ధాంతాలను క్షత్రస్థాయిలో అమలు



చేస్తూ, ప్రజల సమస్యల పరిష్కారానికి నిబద్ధతతో పనిచేసిన కార్యకర్తలను గౌరవించేందుకే ఈ అవార్డులఅందజేస్తున్నట్లు ఆమె వెల్లడించారు.గ్రామస్థాయి నుంచి నియోజకవర్గ స్థాయి వరకు పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో, ప్రభుత్వ విధానాలపై అవగాహన కల్పించడంలో చురుకుగా పనిచేసిన కార్యకర్తల సేవలను గుర్తించి అవార్డులు ప్రదానం చేశామని తెలిపారు. ఇవి పార్టీ బలోపేతానికి, కార్యకర్తలకు ప్రోత్సాహకంగా నిలుస్తాయని అన్నారు.ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలకు ఆమె అభినందనలు తెలియజేశారు.

## నెల్లిపాక జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

### ముగ్గుల పోటీలను ప్రారంభించిన ప్రిన్సిపాల్ నాగుల్ మీరా.

**ప్రజాభూమి ప్రతినిధి –ఏటపాక**

నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా కళాశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి భోగి మంటలు చుట్టూ విద్యార్థులు ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి అనిత,ద్వితీయ బహుమతి భార్గవి ,తృతీయ బహుమతి యడ్ల మహాలక్ష్మ లను విజేతలుగా నిర్ణయించారు. అదేవిధంగా ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సలేషన్ బహుమతులు అందజేయడం



జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు లాడే శ్రీనివాసరావు, పౌరశాస్త్ర అధ్యాపకులు తుర్రం జనార్దన్, బోటని అధ్యాపకులు యడ్ల రూప, కెమిస్ట్రీ అధ్యాపకులు దుర్గాదేవి,తెలుగు అధ్యాపకులు వెంకట రమణ,చరిత్ర అధ్యాపకులు సుబ్బారావు, జువాలాజీ అధ్యాపకులు భార్గవి, కామర్స్ అధ్యాపకులు కళ్యాణ్ చక్రవర్తి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## పట్టాదార్ పాస్ పుస్తకాలపై ప్రభుత్వ రాజ ముద్రతో కూటమి ప్రభుత్వం రైతుకు అందిస్తుంది

–ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ



**ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు**

కాకినాడ జిల్లా ప్రత్తిపాడు నియోజకవర్గం ప్రత్తిపాడు మండలం పెద్ద శంకర్ల పూడి గ్రామంలో రైతులకు పట్టాదారు పాస్ పుస్తకాల శాసనసభ్యురాలు వరుపుల సత్య ప్రభ రాజా శుక్రవారం పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల యొక్క పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ బొమ్మ ముద్రించి ఇవ్వడంతో అనేక విమర్శలు వచ్చాయని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే పట్టాదారు పాస్ పుస్తకాలపై రాజకీయ నాయకుల బొమ్మలు తొలగించి ప్రభుత్వ రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తామని మా అధినాయకుడు చంద్రబాబు నాయుడు చెప్పారని, అన్నమాట ప్రకారం జగన్ బొమ్మ తొలగించి ప్రభుత్వ రాజముద్రతో రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు ఎన్డీయే కూటమి శ్రేణులు, అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

## ప్రజా దర్బారు నిర్వహించిన ప్రత్తిపాడు శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ..

–ప్రజా దర్బార్‌కు మంచి స్పందన..



**ప్రజా భూమి ప్రతినిధి–ప్రత్తిపాడు**

ప్రత్తిపాడు మండలం పెదశంకర్లపూడి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శాసనసభ్యురాలు ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రజా దర్బార్‌కు నియోజకవర్గంలోని నాలుగు మండలాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై, తమ సమస్యలు, ఇబ్బందులను ఎమ్మెల్యే సత్య ప్రభ దృష్టికి తీసుకువచ్చారు.బాధితులు తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో అందజేయగా, ఆమె ప్రతి ఒక్కరి సమస్యను ఓర్పుతో శ్రద్ధగా విని, సంబంధిత అధికారులతో వెంటనే ఫోన్ ద్వారా మాట్లాడి అధిక శాతం సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు.తక్షణ పరిష్కారం సాధ్యం కాని కొన్ని సమస్యల విషయంలో కూడా ఆయా శాఖల అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని ఆమె హామీ ఇచ్చారు. ప్రజల సమస్యల పరిష్కారమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ స్పష్టం చేశారు.


## నెల్లిపాక జూనియర్ కళాశాలలో సంక్రాంతి సంబరాలు

### ముగ్గుల పోటీలను ప్రారంభించిన ప్రిన్సిపాల్ నాగుల్ మీరా.

**ప్రజాభూమి ప్రతినిధి–ఏటపాక**

నెల్లిపాక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా ప్రారంభం అయ్యాయి. ముందుగా కళాశాల ప్రాంగణంలో భోగి మంటలు వేసి భోగి మంటలు చుట్టూ విద్యార్థులు ఆటలు ఆడుతూ, పాటలు పాడుతూ సంక్రాంతి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు ముగ్గులు పోటీలు నిర్వహించారు. మొదటి బహుమతి అనిత,ద్వితీయ బహుమతి భార్గవి ,తృతీయ బహుమతి యడ్ల మహాలక్ష్మ లను విజేతలుగా నిర్ణయించారు. అదేవిధంగా





ముగ్గుల పోటీలలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ కన్సలేషన్ బహుమతులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఇంగ్లీష్ అధ్యాపకులు లాడే శ్రీనివాసరావు, పౌరశాస్త్ర అధ్యాపకులు తుర్రం జనార్దన్, బోటని అధ్యాపకులు యడ్ల రూప, కెమిస్ట్రీ అధ్యాపకులు దుర్గాదేవి,తెలుగు అధ్యాపకులు వెంకట రమణ,చరిత్ర అధ్యాపకులు సుబ్బారావు, జువాలాజీ అధ్యాపకులు భార్గవి, కామర్స్ అధ్యాపకులు కళ్యాణ్ చక్రవర్తి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.


## ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వైభవంగా సంక్రాంతి సంబరాలు....

- సంక్రాంతి ఆనందాలు ప్రతి ఇంటికి చేరాలి
- ప్రిన్సిపాల్ డా.డి.సునీత.

**ప్రజా భూమి ప్రతినిధి–ఏలేశ్వరం**

ఏలేశ్వరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో శుక్రవారం సంక్రాంతి సంబరాలను కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ డి. సునీత అద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కళాశాల ఆవరణలో భోగి మంటలు వేసి ఒకరి కొకరు శుభాకాంక్షలు తెలియ జేసుకున్నారు. రంగోలి, గాలి పటాలు, సాంప్రదాయ వస్త్రధారణ, పిండివంటల తయారీ మొదలలైన పోటీలు నిర్వహించి విజేతలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. కళాశాల ఆవరణమంత సంక్రాంతి ఆటపాటలతో విద్యార్థులు సందడి చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో





కళాశాల ప్రిన్సిపల్ డా. డి . సునీత విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సంక్రాంతి అనేది మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించే మహత్తర పండుగని అన్నారు . రైతుల కష్టానికి ఫలితం దక్కే ఈ పండుగ మన జీవితాల్లో ఆనందం, సౌభాగ్యం, ఐక్యతను నింపుతుందని . భోగి, సంక్రాంతి, కనుమల ద్వారా కుటుంబ సభ్యుల మధ్య ప్రేమాభిమానాలు మరింత బలపడతాయని పేర్కొన్నారు. ఈ పవిత్ర పర్వదినం సందర్భంగా విద్యార్థులు క్రమశిక్షణ, కష్టపడే తత్వం, నైతిక విలువలను అలవర్చుకొని సమాజానికి ఉపయోగపడే పౌరులుగా ఎదగాలని కోరారు . అందరికీ ఆరోగ్యం, శాంతి, సంతోషం, అభివృద్ధిని ప్రసాదించాలని ఈ సంక్రాంతి దేవుని ఆశీస్సులతో నిండివుండాలని కోరారు. ఈ సందర్భంగా అధ్యాపకులకు , విద్యార్థులకు , సిబ్బందికి, తల్లిదండ్రులకు మరియు ప్రజలందరికీ హృదయ పూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్య క్రమంలో వైస్ ప్రిన్సిపల్ కె. వేంకటేశ్వర రావు, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డా. ప్రయాగ మూర్తి ప్రగడ అధ్యాపకులు వి రామరావు , కె. సురేష్. డా. శివప్రసాద్. వీరభద్ర రావు డా. ఎస్కే మదీనా, శ్రీలక్ష్మ,డా. కె బంగార్రాజు,మేరి రొసిలిన, పుష్పా , సతీశ్ మరియు అధ్యాపకేత సిబ్బంది సత్యనారాయణ , ధర్మ రాజు , దివ్య,రామలక్ష్మ కమల, కళావతి , పెద్ద సంఖ్యలో విద్యార్ధిని విద్యార్దులు పాల్గొన్నారు.

## పిఠాపురం లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌తో సంక్రాతి సంబరాలలో పాల్గొన్న తుమ్మలపల్లి రమేష్

**ప్రజా భూమి ప్రతినిధి–కిర్లంపూడి**



పిఠాపురం నియోజకవర్గం ఓ. బి. ఎస్ మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణం వేదికగా సంక్రాతి ఉత్సవాలు ఘనంగా శుక్రవారం ప్రారంభం అయ్యాయు.రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హస్తకళలు, చేనేత కళ గొప్పదనాన్ని చాటేలా స్టాల్స్ ఏర్పాటు చేశారు. మూడు రోజుల పాటు జరిగే ఈ వేడుకల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే పవన్ కళ్యాణ్ ముఖ్య అతిథిగా పాల్గొ ని ప్రజలతో సంక్రాంతి వేడుకలు జరుపుకుంటున్నారు.ఈ సంక్రాతి ఉత్సవాలకి జగ్గంపేట జనసేన ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆహార, పౌరసర ఫరాల మరియు వినియోగదారులు వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ,మంత్రి కందుల దుర్గేష్, మంత్రి నారాయణ, డీసీసీబీ చైర్మన్ తుమ్మలబాబు, సివిల్ సప్లైస్ చైర్మన్ తోట సుదీర్, ఎమ్మెల్యే పంతం నానాజీ, ఎస్ వి ఎస్ ఎన్ వర్మ,హైపర్ ఆది, తెలంగాణ జనసేన నాయకులు మొగలిరేకులు సాగర్,సూరంపాలెం బాలు, మేడిబోయిన శ్రీను,మరిసే రామక్రిష్ణ, గంధం ప్రభాకర్,గోన శివ, నల్లల శివ, మాదారపు వీరబాబు,పాలెం బాబీ, పదిలం మురళీ కృష్ణ, దోసపాటి చిన్న సుబ్బారావు,గాంధీ,కురుమల్ల నాగేశ్వరావు, గంధం శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## జూదం, పందెం భోగిమంటల్లో కాలాలి.. ఆచారం, సంప్రదాయం సంక్రాంతి వేళ వెలగాలి

- భావి తరాలకు సంక్రాంతి గొప్పదనాన్ని తెలిపేలా పండుగ చేసుకుందాం
- సంక్రాంతి ఉత్సవాలకు పిఠాపురం చిరునామా కావాలి
- పిఠాపురంలో పోటీ చేయడం భగవంతుడి సంకల్పం
- అభివృద్ధికి కేరాఫ్‌గా పిఠాపురాన్ని తీర్చిదిద్దుతా
- బూతులు తిట్టడం, కేసులు పెట్టడం తప్ప వైసీపీ చేసింది ఏమీ లేదు
- పిఠాపురంలో పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను ప్రారంభించి, ప్రసంగించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్
- రూ. 186 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, రూ.26 కోట్ల నిధులతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు

**ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం/కాకినాడ**

తెలుగు లోగిళ్లను వెలుగు వాకిళ్లుగా మార్చే ముచ్చటైన పండగ సంక్రాంతి. మట్టిని నమ్మిన ప్రతి ఒక్కరు మతాలకు అతీతంగా కేరళలో ఓనం పండుగను ఎలా జరుపుకుంటారో... అదే విధంగా మన రాష్ట్రంలో సంక్రాంతి వేడుకలు జరుపుకోవాలని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆకాంక్షంచారు. సంక్రాంతి అనేది ప్రత్యేకంగా ఒక మతానికి నిర్దేశించిన పండుగ కాదని, మన సనాతన ధర్మ మూలాల్లో చెప్పే ప్రకృతి ఆరాధన పండుగ అన్నారు. ఎన్నో ఆచారాలు, సంప్రదాయాలు, సంస్కృతులు, వైజ్ఞానికపరమైన అంశాలు ఈ వేడుకలో దాగి ఉన్నాయని చెప్పారు. పండుగలు మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలు. అప్యాయత, అనురాగాలకు నిలువటద్దాలు. వాటి మూలలను, గొప్పతనాన్ని ముందుకు తీసుకెళ్లాలి తప్ప కోడిపందాలు, పేకాట, ఇతర జూదాల ను కాదని అన్నారు. మన మూలలను మనం మరిచిపోతే సంస్కృతి దారి తప్పుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సంక్రాంతి నుంచి కోడిపందాల్లో కోట్ల రూపాయలు చేతులు మారాయి అనే మాటలు పోవాలని, శ్రమైక జీవన సౌందర్యానికి సంక్రాంతి వేదిక కావాలని ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం ఉదయం పిఠాపురంలోని ఆర్ ఆర్ బి హెచ్ ఆర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానంలో మూడు రోజుల పాటు నిర్వహించనున్న పీఠికాపుర సంక్రాంతి మహోత్సవాలను శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రారంభించారు.

ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో రూ. 186 కోట్ల విలువైన పనులకు శంకుస్థాపనలు, రూ. 26 కోట్ల నిధులతో పూర్తయిన పనులకు ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా పవన్ కళ్యాణ్ మాట్లాడుతూ పిఠాపురం చాలా కీలకమైన శక్తి పీఠం. శ్రీపాద శ్రీవల్లభుడు వెలసిన నేల ఇది. ఏ రోజు కూడా సినిమాల్లో నటించాలి, రాజకీయాల్లో పోటీ చేయాలని అనుకోలేదు. అలాగే పిఠాపురం నుంచి పోటీ చేస్తానని



కలలో కూడా ఊహించలేదు. అంతా ఆ భగవంతుడి సంకల్పం.

**గత ఏడాది దాదాపు రూ.308 కోట్లతో అభివృద్ధి పనులు**

గత 18 నెలల్లో పిఠాపురం అభివృద్ధికి ఎన్నో కార్యక్రమాలు చేపట్టాం. గత ఏడాది దాదాపు రూ. 308 కోట్లతో అభివృద్ధి పనులు చేపడితే... ఈ ఏడాది రూ. 211 కోట్లతో మరిన్ని అభివృద్ధి పనులు చేపడుతున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఇంత ఖర్చు చేసి అభివృద్ధి చేసిన దాఖలాలు లేవు. నన్ను బలోపేతం చేస్తే మరింతగా పని చేస్తా. అధికారం ఉన్నా లేకపోయినా ఆఖరి శ్వాస వరకు ఇక్కడి ప్రజల కోసం పనిచేస్తాను. నాయకుడు అవసరం లేని వ్యవస్థను నిర్మించడమే నిజమైన అభివృద్ధి. అలాంటి అభివృద్ధి కోసమే మేమంతా శ్రమిస్తున్నాం.

**బాబాయ్‌ను లేపేస్తే అది వార్త కాదు..**

పిఠాపురంలో ఏ చిన్న సంఘటన జరిగినా దానిని వైరల్ చేస్తున్నారు. పిఠాపురంలో చెట్టు మీద ఆకు ఊగినా, పక్ష ఈక రాలినా ఏదో జరిగిపోయిందని ప్రచారం చేస్తున్నారు. పులివెందులలో సొంత బాబాయ్‌ని చంపినా అది వార్త కాదు.. పిఠాపురంలో స్కూల్ పిల్లలు కొట్టుకున్నా అది పెద్ద వార్త అవుతుంది. ఎంతో విజ్ఞత ఉన్న రాజకీయ నాయకులే మాటకు మాట అనుకుంటున్న రోజులివి. అలాంటిది చిన్న పిల్లలు ఒక మాట అనుకోరా? దానికి కులాలను మధ్యలోకి తీసుకురావాలా? గత ప్రభుత్వానికి తెలిసింది ఒక్కటే... బూతులు తిట్టడం, కేసులు పెట్టడం, ప్రజలకు మనశ్శాంతి లేకుండా చేయడం. ఇప్పుడు అదే పద్ధతిని అవలంబిస్తున్నారు. పిఠాపురం వచ్చి గొడవలు చేద్దాం.. కులాలు, మతాల మధ్య చిచ్చు పెడదాం అనుకుంటే ఇక్కడే కూర్చొని ఏరివేస్తాను. శాంతి భద్రతల విషయంలో పోలీసులు చాలా కఠినంగా వ్యవహరించాలి. వ్యవస్థలకు ఎవరూ అతీతులు కాదు. ముఖ్యమంత్రి గారు అయినా, నేను అయినా తప్పు చేస్తే శిక్షంచే పరిస్థితులు ఉండాలని అసెంబ్లీలో చెప్పాం. నన్ను ఒక మాట అన్నా పడతాను, పార్టీని దూషించినా భరిస్తాను.. ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చూస్తే మాత్రం ఉపేక్షంచను. దాని పర్యవసానాలు చాలా తీవ్రంగా ఉంటాయి. నా మాటలు మెత్తగా ఉంటాయి.. కానీ చాలా గట్టిగా తీసుకుంటాను.

ప్రజాభూమి
అనంతపురం,శ్రీసత్యసాయి జిల్లా 6
శనివారం 10 జనవరి 2025

# ఎన్టీఆర్ జిల్లాలో పరిటాల శ్రీరామ్ కు జన నీరాజనం

- జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణకు హాజరైన శ్రీరామ్ • ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య), నెట్టెం రఘురామ్ తో కలిసి విగ్రహావిష్కరణ • హెలీకాప్టర్ తో పూల వర్షం కురిపిస్తూ అభిమానం చాటుకున్న నేతలు • కార్లు, బైక్ ర్యాలీలతో సందడి వాతావరణం • శ్రీరామ్ కు అడుగుడునా ఘన స్వాగతం, పూల వర్షం • ఎన్టీఆర్ అమ్మెలపాదిలో నుంచి వచ్చిన బ్రహ్మాస్త్రం పరిటాల రవి.. శ్రీరామ్
- యువగళం పాదయాత్ర కాదని.. అది ఒక తిరుగుబాటు అన్న శ్రీరామ్



ప్రజా భూమి, ధర్మవరం



ఎన్టీఆర్ జిల్లా పర్యటనలో ధర్మవరం నియోజకవర్గ తెదేపా ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ కు అభిమానులు నీరాజనాలు పలికారు. జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) ఆధ్వర్యంలో వత్సవాయి మండలం దబ్బాకుపల్లిలో ఎన్టీఆర్ విగ్రహావిష్కరణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆహ్వానం మేరకు పరిటాల శ్రీరామ్ హాజరయ్యారు. ముందుగా శ్రీరామ్ కు చిలకల్లు టోల్గేట్ దగ్గర నుంచే భారీ స్వాగతాలు కనిపించాయి. కార్లు, ద్విచక్ర వాహనాల ర్యాలీతో భారీ జన సందోహం కనిపించింది. జగ్గయ్యపేటలో పాటిబండ్ల ప్రభాకర్ నివాసంలో అభిమానులు, శ్రేయోభిలాషులు, మహిళలతో సమావేశమై అక్కడే అల్పాహారం చేశారు. అక్కడి నుంచి ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ (తాతయ్య) నివాసానికి వెళ్లగా.. వేలాది మంది అభిమానులు, కార్యకర్తలు ఆయన వెంట తరలివచ్చారు. ఎమ్మెల్యేతో పాటు ఆయన కుటుంబసభ్యులు శ్రీరామ్ కు సాదరంగా స్వాగతం పలికారు. అనంతరం ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ ర్యాలీ సాగింది. ఎమ్మెల్యే రాజగోపాల్ (తాతయ్య), నెట్టెం రఘురామ్ తో కలసి టి.డి.జనార్ధన్ స్వగ్రామం లింగాలకు వెళ్లారు. అక్కడ ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మక్కపేటలో కూడా ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ముందుకు సాగారు. విజయవాడ – హైదరాబాద్ జాతీయ రహదారిలోని చిల్లకల్లు సెంటర్ లో వద్దే ఓబన్న విగ్రహానికి పూలమాలలు వేయగా.. అక్కడ అభిమానులు హెలికాప్టర్ నుంచి పూల వర్షం కురిపించారు. ర్యాలీ మొదలైనప్పటి నుంచి వేలాది మంది శ్రీరామ్ వెంట కదిలారు. ఎక్కడ చూసినా జై ఎన్టీఆర్, జై చంద్రబాబు, జై లోకేష్, జై పరిటాల, జై శ్రీరామ్ అన్న నినాదాలు వినిపించాయి. ఆ తర్వాత భారీగా తరలివచ్చిన అభిమానులు, నాయకులు, కార్యకర్తలతో కలసి భారీ ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అక్కడ హెలికాప్టర్ తో పూల వర్షం కురిపించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శ్రీరామ్ మాట్లాడుతూ జగ్గయ్య పేటలో మీరు చూపించిన అభిమానాన్ని జీవితాంతం గుర్తు పెట్టుకుంటానని అన్నారు. రాష్ట్ర భవిష్యత్ లో, యువత భవిష్యత్ లో మార్పుకు నాంది పలికిన వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ఉన్న పరిస్థితుల నుంచి పుట్టిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. శ్రీరాముడు అయోధ్య నుంచి అరణ్యంలోకి వచ్చాకనే దేవుడయ్యాడన్నారు. దేవుడు ఎలా ఉంటారో తెలియని వారికి తన సినిమాల ద్వారా ఎన్టీఆర్ చూపించారన్నారు. అలాగే ఆయన ప్రజల్లోకి వచ్చి నిజమైన దేవుడయ్యారన్నారు. ఆయన ప్రజా జీవితంలోకి రాగానే.. ఎన్నో ఆటంకాలు సృష్టించారన్నారు. కుల్లు, కుతంత్రాలు తెలియని వ్యక్తి ఎన్టీఆర్ అని అన్నారు. ఆ లక్షణాలు బాలక్రిష్ణ రూపంలో కనిపిస్తుందన్నారు. ఎన్నో మాటలు, నిందలు పడ్డారని అయినా ఏ సమస్య వచ్చినా అనుభవంగా భావించి ముందుకెళ్లారని అన్నారు. నందమూరి తారకరామరావు అమ్ములపొదిలో అనుభవాలు మాత్రమే ఉంటాయనుకుంటే పొరపాటని.. అందులో పరిటాల రవి లాంటి బ్రహ్మాస్త్రాలు కూడా ఉన్నాయన్నారు. పరిటాల రవికి రాజకీయ భిక్ష పెట్టడమే కాదు.. ప్రాణ భిక్ష కూడా పెట్టారన్నారు. పరిటాల రవి ఎన్టీఆర్ ను తన తండ్రిగా భావించి.. చివరి వరకు నిలబడ్డారన్నారు. ఆ రోజు పరిటాల రవి ప్రాణం కాపాడి మా కుటుంబానికి మాత్రమే మేలు చేయలేదని.. ప్రజల కోసం మా ప్రాంతాన్నే కాపాడారన్నారు. పరిటాల రవికి ప్రాణం పోసి.. అనంతపురం జిల్లాను కాపాడుకున్నారన్నారు. పేదవాడికి కష్టం ఉందంటే వినిపించే పేరు ఎన్టీఆర్ అన్నారు. ఆరోజు రాష్ట్రంలో ప్రజల్లో ఉన్న రక్తానికి వేడి తగ్గిన సమయంలో ఎన్టీఆర్ ఒక ఉత్తేజాన్ని నింపారన్నారు. 1983 జనవరి 9వ తేది రాష్ట్రానికి పట్టిన దరిద్రాన్ని పారద్రోలిన రోజన్నారు. ఆ రోజు ఎన్టీఆర్ ముఖ్యమంత్రిగా సంతకం చేసి.. ఉమ్మడి రాష్ట్ర దిశ, దశను మార్చారన్నారు. ఆ తర్వాత గత ఐదేళ్లలో అప్పటి పరిస్థితులు కనిపించాయన్నారు. రాష్ట్రంలో జరిగిన అరాచకపాలన చూసి మమ్మల్ని కాపాడే వారు లేరా అని భయపడుతూ, ఆందోళనతో ప్రజలు బ్రతికారన్నారు. ఇలాంటి సమయంలో ప్రజల నుంచి వచ్చిన నాయకుడే నారా లోకేష్ అన్నారు. యువగళం అనేది పాదయాత్ర కాదు.. అది ఒక తిరుగుబాటు అన్నారు. ఎన్టీఆర్ ఆ రోజు ప్రజల రక్తంలో ఎలా వేడి పుట్టించారో.. అలాగే యువగళంతో లోకేష్ ప్రజల్ని ముందుకొచ్చేలా చేశారన్నారు. అధికారంలోకి వచ్చిన తర్వాత మంత్రి నారా లోకేష్ రాష్ట్రానికి పెద్ద ఎత్తున పెట్టుబడులు తీసుకొచ్చారన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రాన్ని మళ్లీ అభివృద్ధి వైపు నడిపిస్తున్నారన్నారు. రాష్ట్రంలో మరోసారి గత పరిస్థితులు రాకుండా నారా లోకేష్ నాయకత్వంలో మనం ముందుకు నడుద్దామని శ్రీరామ్ పిలుపునిచ్చారు....

# రౌడీషీట్ లు ఎత్తివేయాలి

## -ఎన్నికల హామీలు అమలు చేయాలి

## -ఐక్య విద్యార్థి, యువజన సంఘాల ధర్నా



ప్రజాభూమి, హిందూపురం టౌన్

విశాఖపట్నంలో విద్యార్థి, యువజన సంఘాల నాయకులపై పెట్టిన రౌడీషీట్లను ఎత్తివేయాలని ఐక్య విద్యార్థి సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ప్రభుత్వ చర్యలు నిరసిస్తూ శుక్రవారం స్థానిక అంబేద్కర్ సర్కిల్ లో ఐక్య విద్యార్థి సంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థి, యువజన సంఘాలు, వైయస్సార్ యువజన సంఘం, పి.డి.ఎస్.యు, ఏఐఎస్ఎఫ్, వైయస్సార్ విద్యార్థి విభాగం, ఎస్.ఎఫ్.ఐ. నాయకులు మనోజ్ కుమార్, బాబావలి, నరసింహమూర్తి, కదిరిష్, భరత్ చంద్ర మాట్లాడుతూ, ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని పోరాటాలు నిర్వహిస్తున్న విద్యార్థి, యువజన సంఘ నాయకులపై అక్రమ కేసులు పెట్టి రౌడీషీట్లను తెరవడం శోచనీయమన్నారు. ఎన్నికల సందర్భంలో పెండింగ్ లో ఉన్న రూ.6400 కోట్ల ఫీజు రియింబర్స్ మెంట్ ను విడుదల చేస్తామని, పీజీ చదువుతున్న విద్యార్థులకు శాపంగా మారిన 77 జీవోను రద్దు చేస్తామని అప్పట్లో టిడిపి హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అలాగే చదువుకున్న నిరుద్యోగులకు ప్రతి సంవత్సరం జాబ్ క్యాలెండర్ రిలీజ్ చేస్తామని ఇలా అనేక హామీలను ఇచ్చి వాటిని అమలు చేయకుండా విద్యార్థి, యువజన పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా పోరాటాలు నిర్వహిస్తే వారిపైన పోలీసుల ద్వారా కేసులు పెట్టి విద్యార్థి యువజన నాయకులను భయభ్రాంతులకు గురిచేయడం సరికాదన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఎన్నికల సందర్భంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, అదేవిధంగా విద్యార్థి,యువజన సంఘాల నాయకుల పైన పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో అన్ని విద్యార్థి యువజన సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున రాష్ట్రవ్యాప్తంగా పోరాటాలు నిర్వహిస్తామని రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి యువజన సంఘాల నాయకులు బెన్నీ, దినేష్, బద్రి, శేఖర్, గౌరీ శంకర్, చింటూ, నాగేంద్ర, అభిలాష్, హనూక్, అర్జున్, నందీష్, కార్తీక్, మహేష్, అభి, శివ, కిరణ్, జస్వంత్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్లో బాలామృతం కిట్టు పంపిణీ చేసిన జనసేన పార్టీ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి

ప్రజా భూమి, ధర్మవరం



ధర్మవరం పట్టణంలోని 36వ వార్డు కొత్తపేటలో అంగన్వాడి సెంటర్లో బాలామృతం కిట్టు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ వార్డ్ ఇంచార్జ్ కోటిరెడ్డి రాజారెడ్డి పాల్గొన్నారు. అనంతరం గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు కంది బ్యాళ్లు ఖర్జూరం బాలామృతం గుడ్లు నూనె పాలు. కిట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కోటిరెడ్డి రాజారెడ్డి మాట్లాడుతూ.. జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిశ్రీ చిలకం మధుసూదన్ రెడ్డి ఆదేశాల మేరకు 36 వ వార్డు కొత్తపేటలో శుక్రవారం బాలామృత కార్యక్రమం నిర్వహించమన్నారు. చిన్నారుల్లో బలహీనత, రక్తహీనత, పోషణ లోపాలను నివారించేందుకు ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా బాలామృతాన్ని పంపిణీ చేస్తోంది. ఏడు నెలల వయసు నుంచి మూడేళ్ల వయసు వరకు పిల్లలకు ప్రతి నెలా 2.5 కిలోల బాలామృతం ప్యాకెట్ను అందిస్తున్నారు. ఎంతో బలవర్ధకమైన బాలామృతం గురించి అవగాహన లేని అనేక మంది తల్లిదండ్రులు తమ పిల్లలకు తినిపించడం లేదు. ఉమ్మడి జిల్లాలోని పలు ప్రాంతాల్లో బాలామృతాన్ని ఆవులు, గేదెలకు సైతం పెడుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పిల్లల ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే బాలామృతాన్ని నిత్యం తప్పనిసరిగా తినిపించాలని శిశు సంక్షమ శాఖ అధికారులతో పాటు వైద్యులు సైతం సూచిస్తున్నారు. మరో వైపు బలహీనంగా ఉన్న పిల్లలకు బాలామృతం ప్లస్ను సైతం అంగన్వాడీ కేంద్రాల్లో ఏడాది కాలంగా పంపిణీ చేస్తున్నారు. బాలామృతం ప్లస్లో పోషకాల శాతం కొద్ది మేర ఎక్కువగా ఉంటుంది అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు, జనసేన కార్యకర్తలు రవి, సీనా, కళ్యాణి, దాసరి అంజి, వల్లెపు అంజి తదితరులు పాల్గొన్నారు.



# కొండూరు జడ్పీ ఉన్నత పాఠశాలకు పుస్తకాలు వితరణ

ప్రజాభూమి, లేపాక్షి



మండల పరిధిలోని కొండూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు విశ్రాంత సంస్కృత ఉపాధ్యాయు రాలు ఉమాదేవి పలు ప్రాచీన పుస్తకాలను ప్రధానో పాధ్యాయులు శేషగిరి బాబుకు శుక్రవారం అందజే శారు. తెలుగు, సంస్కృత సాహిత్యాలకు సంబంధిం చిన పుస్తకాలతో పాటు విజ్ఞానానికి సంబంధించిన పలు పుస్తకాలను అందజేశారు. హెచ్ఎం శేషగిరి బాబు మాట్లాడుతూ, విలువ కట్టడానికి వీలులేని విలువైన పుస్తకాలను పాఠశాలకు అందజేశారన్నారు. వీటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని హెచ్ఎం సూచించారు. కార్యక్రమంలో విశ్రాంత సంస్కృత ఉపాధ్యాయురాలు ప్రభావతి తదితరులు ఉన్నారు.

# వీరభద్రాలయంలో హుండీ లెక్కింపు

## హుండీ ఆదాయం 8,16,064 రూపాయలు.

## ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్

ప్రజాభూమి, లేపాక్షి



శిల్ప, చిత్రకళలకు ప్రసిద్ధిగాంచిన లేపాక్ష వీరభద్రాలయంలో ఆలయ ధర్మకర్తల మండల చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు కార్యక్రమం శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమైంది. ఏడు నెలల 20 రోజుల తర్వాత హుండీ లెక్కింపు జరుగుతోంది. గతంలో కంటే ప్రస్తుతం లెక్కింపులో 8,16,064 రూపాయలు ఆదాయం వచ్చింది. గతంలో కంటే గణనీయంగా పెరిగింది. ఇటీవల కాలంలో ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ చేపట్టిన ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పర్యాటకులు అధిక సంఖ్యలో ఆలయానికి విచ్చేశారు. దీంతో ఆలయ ఆదాయం పెరిగినట్లు తెలిపారు. హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవాదాయ శాఖ ఇన్స్పెక్టర్ ప్రసాద్, ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి, దేవాదాయ శాఖ సహాయకులు మల్లికార్జున, టిడిపి నేత దుర్గా నాని, రమా నందన్ మిత్రమండలి సభ్యులు పాల్గొన్నారు.

# ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో మాకు ప్రత్యేక అనుబంధం.. పరిటాల సునీత

- ఆకుతోటపల్లిలో మేలు జాతి లేగ దూడల ప్రదర్శన, పాల దిగుబడి పోటీలు
- ఆవులు, గేదెలు, దూడల్ని చూసి పాతరోజులు గుర్తు చేసుకున్న ఎమ్మెల్యే
- పశువులకు కచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించాలని సూచన







ప్రజా భూమి, ధర్మవరం

ఒంగోలు జాతి ఎడ్లు, పాడితో మా కుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం సమీపంలోని ఆకుతోటపల్లి వద్ద పశుసంవర్ధకశాఖ ఆధ్వర్యంలో 3రోజులుగా సాగుతున్న మేలు జాతి లేగ దూడల ప్రదర్శన, జిల్లాస్థాయి పాల దిగుబడి పోటీలను ఆమె అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మనారాయణతో కలసి వీక్షంచారు. ముందుగా ఎమ్మెల్యే సునీతకు, అంబికా లక్ష్మనారాయణ గారికి స్థానికులు, అధికారులుఘన స్వాగతం పలికారు. రంగురంగుల ముగ్గుల వేసి.. ఎమ్మెల్యేకి, ఎంపికి స్వాగతం పలికారు. అనంతరం అక్కడ ప్రదర్శనలను తిలకించారు, ఆవులు, దూడలు, గేదలను చూస్తూ తన పాత రోజులను గుర్తు చేసుకున్నారు. ఆ తర్వాత ఎంపీ అంబికా లక్ష్మనారాయణతో పాటు విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. రాయలసీమ జిల్లాల్లోనే మొట్టమొదటిసారిగా జిల్లాస్థాయి పాల పోటీలను అనంత పాలధార పేరుతో ఆకుతోటపల్లి నిర్వహించారు. ఈనెల 7, 8 తేదీల్లో పాల పోటీలు అలాగే శుక్రవారం ఉచిత గర్భకోస వ్యాధుల చికిత్స శిబిరం, దూడల ప్రదర్శన ఏర్పాటు చేశారు. పాల పోటీలో పాల్గొనే పశువులని మూడు విభాగాలుగా విభజించి మొదటి బహుమతి రూ.15వేలు, 2వ బహుమతి రూ.10వేలు 3వ బహుమతి రూ.5వేల రూపాయలుగా నిర్ణయించారు. విజేతలను బహుమతులు ప్రధానం చేసిన అనంతరం ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ వెంకటాపురంలోని తమ నివాసంలో ఒంగోలు జాతి ఎడ్లు ఉండేవని.. వాటితో నా భర్త పరిటాల రవితో పాటు మాకుటుంబానికి ప్రత్యేకమైన అనుబంధం ఉండేదన్నారు. అప్పట్లో గేదెలు, ఆవులు కూడా చాలా ఉండేవన్నారు. రోజుకు 70 లీటర్ల పాలు ఉత్పత్తి చేసే వారమని గుర్తు చేసుకున్నారు. ఇలాంటి కార్యక్రమం రాప్తాడు నియోజకవర్గంలో నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని.. దీని వలన పాడి రైతులలో పోటీతత్వం పెరిగి మెరుగైన పశుపోషణ పట్ల ఉత్సాహం చూపిస్తారన్నారు. గతంలో రాష్ట్రస్థాయి పోటీలు మండపేటలో నిర్వహించినప్పుడు ఒక బర్రె 22 లీటర్ల పాల దిగుబడితో రాష్ట్రస్థాయి ప్రథమబహుమతి సంపాదిస్తే.. అనంతపురం జిల్లా పాల పోటీలలో గేదె 24 లీటర్ల పాల దిగుబడి సాధించి మొదటి స్థానంలో నిలవడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. అయితే ప్రతి పాడి రైతు తమ పశువులకు కచ్చితంగా ఇన్సూరెన్స్ చేయించుకోవాలన్నారు. ఒక్కోసారి అనుకోని సంఘటన ఏదైనా జరిగితే నష్టపోకుండా ఇది ఎంతగానో దోహదపడుతుందన్నారు. పాల దిగుబడిలో శింగనమల మండలం చక్రాయపేటకు చెందిన మధుసూదన్ అతని భార్య సాఫ్ట్ వేర్ ఉద్యోగాన్ని వదులుకొని వచ్చి పాడిలో విజయం సాధించారన్నారు. ఇలాంటి వారు నేటి తరం యువ రైతులకు ఆదర్శంగా నిలుస్తారన్నారు. చదువుకున్న వారంతా ఉద్యోగాలంటూ వెళ్లిపోవడం ఆనందంగా ఉన్నా.. చదువుకున్నప్పటికీ వ్యవసాయం, పాడిని యువత మరవకూడదని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# రాష్ట్ర వైకాపా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా వాల్మీకి లోకేష్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం మున్సిపల్ పరిధిలోని ముద్దిరెడ్డిపల్లికి చెందిన వాల్మీకి లోకేష్ వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా నియమితులయ్యారు. ఈ మేరకు ఆయనకు అధిష్టానం నుండి నియామక ఉత్తర్వులు అందాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైకాపాలో కష్టపడి పనిచేసే నాయకులకు తప్పకుండా గుర్తింపు ఉంటుందన్నారు. అధిష్టానం తనపై ఉంచిన నమ్మకాన్ని వమ్ము చేయకుండా పార్టీ బలోపేతం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గ పార్టీ నాయకులు గుడ్డంపల్లి వేణు రెడ్డిని కలిసి ఘనంగా సన్మానించారు. తనకు రాష్ట్ర యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా అవకాశం కల్పించడం పట్ల రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఉమ్మడి అనంతపురం జిల్లా రీజినల్ కో-ఆర్డినేటర్, ఎంపీ పెద్దిరెడ్డి మిథున్ రెడ్డి, హిందూపురం నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇంచార్జ్ దీపికా వేణు రెడ్డి తదితరులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైకాపా నాయకులు పాల్గొన్నారు.

# సప్తగిరి కళాశాలలో సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని సప్తగిరి విద్యాసంస్థల్లో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. సప్తగిరి ఎంబీఏ, ఎంసీఏ కళాశాల ప్రిన్సిపాల్ నారాయణరెడ్డి, డిగ్రీ, పీజీ ప్రిన్సిపల్ శ్రీనాథ్ రెడ్డి సప్తగిరి కళాశాలలో ఏవో గంగిరెడ్డి ఆధ్వర్యంలో కళాశాల ఆవరణలో సంక్రాంతి సంబరాలలో భాగంగా రంగవల్లుల పోటీలు నిర్వహించారు. డిగ్రీ, ఎంబీఏ కళాశాలల విద్యార్థినిలు సాంప్రదాయ దుస్తులు ధరించి పోటీలలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బెంగళూరు విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ ఎం.నిర్మల పాల్గొని విద్యార్థినిలు తీర్చిదిద్దిన రంగవల్లులను పరిశీలించి ప్రథమ బహుమతి ప్రవల్లికారౌత్, ద్వితీయ బహుమతి మౌనిక , తృతీయ బహుమతి ఖుషిలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో సప్తగిరి డిగ్రీ, ఎంబీఏ కళాశాలల అధ్యాపకులు, అధ్యాపకేతరులు పాల్గొన్నారు.

# వేలంగిని మాతలో సంక్రాంతి సంబరాలు

## -ఆకట్టుకున్న రంగవల్లులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్



హిందూపురం పట్టణంలోని వేళాంగిణి మాత పాఠశాలలో శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు మేరీ స్వరూప రాణి మాట్లాడుతూ, తెలుగు సంప్రదాయాలు ప్రతిబింబించే విధంగా తెలుగు పండుగలలో భోగి, సంక్రాంతి పండుగలు ప్రతి ముఖ్యమైనవిగా తెలిపారు. ప్రాచీన నాగరికతలలో ప్రస్తుతం యువత తెలుగు పండుగల ప్రాముఖ్యతలను తెలుసుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. విద్యార్థిని, విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో హాజరయ్యారు. ఇందులో భాగంగా బాలయేసు కళాశాలల కరస్పాండెంట్ శౌరి రెడ్డి మాట్లాడుతూ, తెలుగు సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన సంక్రాంతి పండగ అన్నారు. తెలుగు ప్రజల జీవితాల్లో వెలుగులునింపాలని, విద్యార్థుల జీవితాలు నూతన కాంతులుగా విరబూయాలని ఆకాంక్షంచారు. సూర్యుడు మకరరాశి లోకి ప్రవేశించే సమయంలో జరుపుకునే ఉత్సవాల్లో భాగంగా నిర్వహించుకుని భోగి, సంక్రాంతి, కనుమ పండుగల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. తెలుగు సాంప్రదాయాలను పరిరక్షంచుకోవాల్సిన బాధ్యత భావిభారత పౌరులైన విద్యార్థులపై ఉందని తెలియజేశారు. పాఠశాల ప్రాంగణాన్ని రంగురంగుల ముగ్గులతో నింపారు. బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజాభూమి

వైఎస్ఆర్ కడప, శ్రీ అన్నమ్మయ్య 7

శనివారం 10 జనవరి 2025

# అంగరంగ వైభవంగా శ్రీ చైతన్య హైస్కూల్ లో ముందస్తు సంక్రాంతి వేడుకలు- కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె

స్థానిక పట్టణంలోని శ్రీ చైతన్య హైస్కూల్ లో అంగరంగ వైభవంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల విద్యాశాఖ అధికారి (ఎంఈఓ) వెంకటరామిరెడ్డి హాజరై కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణి రెడ్డి, మేనేజింగ్ డైరెక్టర్లు, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారులు మరియు విద్యార్థులు సంప్రదాయ దుస్తులు, వేషధారణలతో పాల్గొని సంక్రాంతి పండుగకు మరింత శోభను తీసుకువచ్చారు. ముఖ్యంగా గంగిరెద్దు వేషధారణ, సోదీ చెప్పు వేషధారణ వంటి సాంప్రదాయ వేషధారులు కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అనంతరం ఎంఈఓ వెంకటరామి రెడ్డి మాట్లాడుతూ సంక్రాంతి పండుగ యొక్క ప్రాముఖ్యత, సంప్రదాయాలు, భారతీయ సంస్కృతి విలువలను విద్యార్థులకు తెలియజేశారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకత, వారి సంప్రదాయ వేషధారణ తనను ఎంతో ఆకట్టుకున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఆహ్వానించిన పాఠశాల యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు ముందస్తు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బి. చక్రపాణి రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు పండుగలను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, ఆయురారోగ్యాలతో, క్రమశిక్షణతో ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం ఎంఈఓ, కరస్పాండెంట్ సంప్రదాయబద్ధంగా చిన్నారులకు రేగిపళ్లతో ఆశీర్వదించారు. అనంతరం ఎంఈఓ వెంకటరామిరెడ్డిని పాఠశాల కరెస్పాండెంట్ మరియు ఉపాధ్యాయ బృందం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన విద్యార్థులకు, ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్యంహో అభినందించారు.



# విద్యార్థులకు వివేకానందుడే స్ఫూర్తి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



విద్యార్థులకు స్వామి వివేకానందుడి జీవి తం ఆయన సందేశాలు స్ఫూర్తి దాయ కమని వివేకానంద ఫౌండేషన్ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం మండల కేంద్రమైన సర్వా పురం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు వివేకానందుని బోధనలపై చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు పాపిజెన్ని రామకృష్ణారెడ్డి, ప్రధానోపాధ్యాయులు దామిరెడ్డి పోలిరెడ్డిలు మాట్లాడుతూ విద్యార్థులు జీవితంలో ఆరోగ్యం, సంతోషం, విజయం, అభ్యుదయం పొందడానికి స్వామీజీ బోధనలు ఉపయోగపడతాయన్నారు. శక్తివంతమైన ఆయన బోధనల ద్వారా ఆత్మవిశ్వాసం, అనంతమైన శక్తిని పెంపొందించుకొని జీవితంలో వైఫల్యాలు, నిందలు, నిరాశ నిస్పృహలను అధిగమించడానికి ఉపకరిస్తాయని పేర్కొన్నారు. నైతిక జీవితాన్ని గడపడానికి వివేకానందుని బోధనలు అనుసరించాలని విద్యార్థులకు సూచించారు. జీవితంలో సార్థకతను, శాంతిని పొందడానికి సేవా భావాన్ని పెంపొందించుకోవాలని తెలిపారు. అనంతరం 70 మంది విద్యార్థులకు స్వామి వివేకానంద జీవితం సందేశం పుస్తకాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బి.వి. సుబ్బారెడ్డి, వి. రమణారెడ్డి, వి. రాజా కుమారి, ఎ.వి.రమణ, యం. రమణయ్య తదితరులు పాల్గొన్నారు.

# పీ హెచ్ సి వైద్య అధికారులకు టీకాలపై అవగాహన సదస్సు

ప్రజా భూమి, కడప సిటీ :



శుక్రవారం కడప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి కార్యాలయములో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే. నాగరా జు ఆధ్వర్యంలో జిల్లాలో ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ఆరోగ్య కేంద్రాల్లో పనిచేయుచు న్న వైద్యాధికారులకు రోగనిరో ధక శక్తిని బలోపేతం చేసే దిశ గా వర్క్ షాప్ జరిగినది.ఈ వ ర్క్ షాప్లో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ ాా ఉమామహే శ్వర కుమార్ మాట్లాడుతూ రో గ నిరోధక శక్తిని బలోపేతం చే సే దిశగా ఈ వర్కర్ షాపు ని ర్వహించడం జరిగినది.ఈ స మావేశంలో వ్యాధి నిరోధక టీ కాలైన 12 వ్యాధులకు సంబం ధించిన,11రకాల వ్యాక్సిన్లు గురించి వివరించారు. పుట్టిన బిడ్డ నుండి 16 సంవత్సరము లోపల ప్రతి బిడ్డ,27 వాక్సిన్ దోసులు వేయించుకుంటారని తెలిపారు. ఈ వ్యాక్సిన్లు ప్రాథ మిక ఆరోగ్య కేంద్రాలలోను, ఆరోగ్య ఉప కేంద్రాలలోను,ఈ రోగ్య కార్యకర్తల ద్వారా బుధ వారము,శనివారం రోజున ని ర్వహించడమైనది,ఈ వ్యాక్సి న్లు సరియైన శీతలీకరణ పద్ధ తిలో బిడ్డకు చేరుతుందని,ప్ర తి ఒక్కరూ తమ పిల్లలకి వ్యా ధి నిరోధక టీకాలు వేయించు కుని,మన జిల్లా యొక్క ఆరోగ్ అభివృద్ధికి పాటుపడాలని,ప్ర తి బిడ్డ పేరు వ్యాక్సిన్ పొందిన వెంటనే డిజిటల్ రిజిస్ట్రర్లో నమ దువుతుందని,మన రాష్ట్రంలో ఎక్కడైనా ఈ సదుపాయం పో శీదవచ్చునని తెలిపారు.ఈ సమావేశంలో డిపిఎంయు డాక్ట ర్ ప్రవీణ్, రబీయస్కె డాక్టర్ ఆ రిఫ్ల,వైద్యాధికారులు ముని రెడ్డి, ఈ ఈ ఓ రమణమ్మ, డి ప్యూటీ డెమో ప్రసన్న లత,పా ర్మసిస్ట్ సత్యవతి పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ అంతరాయం

ప్రజా భూమి తొండూరు :



రేపు అనగా 10.01.2026వ తేదీ, 2వ శనివారం ఉ దయం 09.00 గంటల నుండి మధ్యాహ్నం 13:00గంటల వరకు మల్లెల సబ్స్టేషన్ నుండి11kv కోరవానిపల్లె , తొండూరు సబ్ స్టేషన్ నుండి తొండూరు టౌన్ మరియు సంతకోవూరు సబ్ స్టేషన్ నుండి సంతకోవూరు రూరల్ ఫీడర్లలో ట్రీ కటింగ్ వర్క్ కారణంగా ఆ ఫీడర్ల పరిధిలోని కోరవానిపల్లి, బూచుపల్లి, తొండూరు, సంతకోవూరు రూరల్ గ్రామములో విద్యుత్ అంతరాయం ఏర్పడుతుంది.దయచేసి ప్రజలు మరియు రైతులందరూ సహకరించవలసినదిగా కోరుతున్నాను.

# పార్వతీ దేవిగా దర్శనమిచ్చిన వాసవి మాత

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక పట్టణంలోని మెయిన్ బజార్లో వెలసిన 121 సంవత్సరాలు చరిత్ర గల శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి దేవస్థానంలో ధనుర్మాసం పూజలు అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నామని ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తోటంశెట్టి చంద్రశేఖర్ తెలిపారు. ఇందులో భాగంగా ధనుర్మాసం 4వ శుక్రవారం పురస్కరించుకుని ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరిదేవికి విశేష పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మూల విరాట్ అమ్మవారిని శ్రీ పార్వతీ దేవిగా,ఉత్సవ విగ్రహ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పల్లకిపై కొలువుతీర్చి భక్తులకు దర్శనం కల్పించామని తెలిపారు. ఆలయంలో సూర్యోదయానికి ముందు ఏకా వర్తి,ద్వితీయా వర్తి,తృతీయా వర్తి,పంచా వర్తి, నక్షత్ర,రథ,కుంభ హారతులతో పాటు మహా మహా మంగళ హారతి వేద మంత్రోచ్చారణతో నిర్వహించామన్నారు. అలాగే వాసవి మాతను పల్లకిలో కూర్చోబెట్టి భుజాల మీద ఆలయంలో ప్రాకారోత్సవం నిర్వహించినట్లు తెలిపారు. వేంపల్లె పట్టణ ఆర్యవైశ్య మహిళలు పార్వతీ నామవాలి,వాసవి అష్టోత్తర నామావలి పారాయణం చేశారు.అమ్మవారి పాటలు పాడి భక్తిని చాటుకున్నారు. ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వాహకులు మిట్టా మోహన్ రావు, ఆర్యవైశ్య యువజన సంఘం అధ్యక్షులు రాయవరం సుబ్బు, ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, ఆర్యవైశ్య సంఘం తదితర సంఘం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

# సుంకులమ్మ తల్లి మీద ప్రమాణం చేసిన చైర్మన్

**రాజకీయ లబ్ధి కోసం వ్యక్తిగత దూషణకు దిగడం మంచి సాంప్రదాయం కాదు- మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్**

ప్రజాభూమి,పులివెందుల



రాజకీయ లబ్ధికోసం వ్యక్తిగత దూషణకు దిగడం మంచి సంప్రదాయం కాదని,టిడిపి నాయకులు కోరిన విధంగానే శుక్రవారం 10 గంటలకు సుంకులమ్మ తల్లి మీద మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ప్రమాణం చేశారు. ముందుగా వరప్రసాద్ సుంకులమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన తనపై టిడిపి నాయకులు దాడికి పాల్పడలేదని అలాగే తన బంధువులు తన కుటుంబ సభ్యులు ఎవరే కానీ రమణా వద్ద దేహీ అని అడగలేదని ఆయన సుంకులమ్మ తల్లి సాక్షగా ప్రమాణం చేశారు. ఆయన మాట్లాడుతూ నాపై అసత్య ఆరోపణలు చేసిన టిడిపి నాయకులు కూడా సుంకులమ్మ తల్లి మీద ప్రమాణం చేయాలని ఆయన అన్నారు. సుంకులమ్మ తల్లికి అన్ని తెలుసు అని నా మీద బురద చల్లే వారిని కఠినంగా శిక్షస్తుంది అన్నారు. తప్పుడు ఆరోపణలు చేయడం ఇకనైనా టిడిపి నాయకులు మానుకొని అభివృద్ధిపై దృష్టి సారించా లన్నారు. ప్రమాణం చేయడానికి ఇరు పార్టీల నాయకులు వస్తుండడంతో అర్బన్ సీఐ సీతారాం రెడ్డి, ట్రాఫిక్ సీఐ హాజీవల్లి సిబ్బంది తో కలసి గట్టి బందోబస్త్ నిర్వహించారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ ఆధ్వర్యంలో బహుమతులు**



ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పట్టణంలోని శ్రీరామ హాల్ రోడ్డు సమీ పంలో ఉన్న ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను శుక్రవారం పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు రకరకాల ముగ్గులు వేశారు. ఈ ముగ్గుల పోటీలకు ముఖ్యఅతిథిగా డాక్టర్ గంగా దేవి హాజరై విద్యార్థినిలు వేసిన ముగ్గులను పరిశీలించి మొదటి విజేత, రెండో విజేత, మూడో విజేతలను ఆమె ఎంపిక చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మూడు రోజులపాటు బంధు వులతో స్నేహితులతో ఈ పండుగను ఎంతో సంతోషంగా జరుపుకుంటామన్నారు. గ్రామాలలో ఎంతో సాంప్రదాయబద్ధంగా ఈ పండుగను జరుపు కుంటారన్నారు. ఈ సందర్భంగా పులివెందుల హరి యూట్యూబ్ ఛానల్ వారికి కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాసులు, వైస్ ప్రిన్సిపాల్ బాల నారాయణ, ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మా ఊరి సినిమా,రిచ్ కిడ్ సినిమా, ప్రొడ్యూసర్ మంజునాథ్ రెడ్డి, పులివెందుల హరి, మాచిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, రాఘవేంద్రారెడ్డి, మురళి లు వారికి బహుమ తులను ప్రధానం చేశారు.

# సంతకొవ్వూర్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజా భూమి తొండూరు:



తొండూరు మండలం సంతకొవ్వూర్ గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ప్రాంగణం సంప్రదాయ రంగులతో కళకళలాడిం ది. విద్యార్థులు రంగవల్లులు (ముగ్గులు) వేసి



సంక్రాంతి శోభను ప్రతిబింబించారు. బోగి పండుగను గుర్తు చేస్తూ బోగి మంటలు వెలిగించి, వాటి చుట్టూ విద్యార్థులు ఆనందంగా నృత్యాలు చేశారు. బాలికలు సంప్రదాయ వస్త్రధారణలో ఉత్సాహంగా పాల్గొనగా, బాలురు గ్రామీణ సంస్కృతిని ప్రతిబింబించే వేషధారణతో ఆకట్టుకున్నారు. ఒక విద్యార్థి హరిదాసు వేషధారణలో కనిపించి ప్రత్యేక ఆకర్షణగా నిలిచాడు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో మన సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం, పండుగల ప్రాముఖ్యతను తెలియజేయడం లక్ష్యంగా ఉపాధ్యాయులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఈవోలు ప్రసాద్, భారతి పాల్గొన్నారు. సంక్రాంతి సంబరాలు విద్యార్థులకు ఆనందం, ఉత్సాహాన్ని కలిగించాయని తల్లిదండ్రులు, గ్రామస్థులు ప్రశంసించారు.

# ఘనంగా ముందస్తు సంక్రాంతి వేడుకలు

ప్రజాభూమి బ్యూరో

అన్నమయ్య జిల్లా



లక్కిరెడ్డిపల్లి మండలంలోని మనీషా హై స్కూల్ లో ప్రీ సంక్రాంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ ఇ షైనీ రెడ్డి విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తూ సంస్కృతి-సంప్రదాయాల ప్రాధాన్యతను వివరించారు. చిన్నారులకు సంప్రదాయ బోగీ పండ్లు వేసి ఆశీర్వదించడం ద్వారా వేడుకలకు మరింత ప్రత్యేకతను తీసుకువచ్చారు. ప్రిన్సిపాల్ ఈ వి కృష్ణ చైతన్య రెడ్డి నేతృత్వంలో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు అందరూ కలిసి ఈ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. సంక్రాంతి వేడుకలు విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం, భారతీయ సంస్కృతిపై గౌరవాన్ని పెంపొందించాయని తెలియజేశారు. ఇలాంటి వేడుకలు పిల్లలలో సంప్రదాయ విలువలను బలపరిచి సర్వతోముఖాభివృద్ధికి దోహదపడతాయని మనీషా హై స్కూల్ యాజమాన్యం ఆకాంక్షంచారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఉపాధ్యాయనీయులు పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

# మంచానికి పరిమితమైన పొదిలి మహేష్ కు ఆర్థిక సాయం అందించిన ఎంపిటిసి కల్వకూరి రమణ

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల మండలం రంగసముద్రం పంచాయతీలోని ఎస్టీ కాలనీ నందు పొదిలి మహేష్ అనే వ్యక్తి యాక్సిడెంట్ జరిగి మంచానికి పరిమితమై కుటుంబం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నదని ఆయన భార్య కవిత బద్వేల్ నియోజకవర్గం ఇంచార్జ్ రితేష్ రెడ్డి దృష్టికి తీసుకెట్టడం జరిగినది. ఆ విషయాన్ని రితేష్ రెడ్డి రంగసంద్రం పంచాయతీ ఎంపీటీసీ మరియు పోరుమామిళ్ల మండల తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కలవకూరి రమణనాయుడుకి సమస్యను చూడమని చెప్పడంతో రితీష్ రెడ్డి ఆదేశాల ప్రకారం శుక్రవారం పొదిలి మహేష్ కుటుంబాన్ని సందర్శించి వారికి నిత్యవసర సరుకులు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో షేక్ నాయబ్ కరీముల్లా, కేశవ,అన్వర్ భాష,బండి ఓబులేసు, శివకుమార్, గణేష్,నాగేంద్ర, నారాయణ,చెప్పలి సుధాకర్, నాగరాజు,పొదిలి సురేష్, కిరణ్, అరుణ్, శ్రీను, కొండయ్య, అజయ్ తదితరులు పాల్గొనడం జరిగినది.

# ఎస్ టి యు ఆధ్వర్యంలో ఎస్ ఎస్ సి మెటీరియల్ పంపిణి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



శ్రీ అవధూత కాశి నాయన మండలం లోని కేజీబీవీ వరికుంట్ల పదో తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఎస్ఎస్ సి మెటీరియల్ బుల్లెట్ క్యాను అందించడం జరిగింది .ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌరవ కేజీబీవీ వరికుంట్ల ఎస్ ఓ మాట్లాడుతూ పాఠశాలలు విద్యార్థుల అభివృద్ధి పరమావధిగా భావించేరాష్ట్రోపాధ్యాయ సంఘం లోని కాశినాయన మండల శాఖ కార్యవర్గ సభ్యులు చంద్రశేఖర్ ఆచారి సహకారంతో ఎస్ఎస్సి మెటీరియల్ పంపిణీ చేయడం అభినందన దగ్గ విషయమని ఈ మెటీరియల్ వల్ల సి, డి గ్రేడు విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించగలరు అని అన్నారు.విద్యార్థుల సామర్థ్యాలకు ,బ్లూ ప్రింట్ ఆధారంగా నిష్ణాతులైన ఉపాధ్యాయులతో తయారు చేయించి విద్యార్థులకు అత్యధిక మార్కులు రావడానికి కృషి చేస్తున్నటువంటి రాష్ట్రోపాధ్యాయ సంఘం ఉపాధ్యాయుల సర్వీసెస్ కాకుండా విద్యార్థుల అభివృద్ధిని ఆకాంక్ష ఇలాంటి కార్యక్రమాలు చేయడం చాలా సంతోషదగిన విషయమని తెలియజేస్తారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్థిక శాఖ కార్యదర్శి యు.సుబ్రమణ్యం,రాష్ట్ర కౌన్సిలర్లు వాకచంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షుడు బి .బాలరాజు, జిల్లా కమిటీ కన్వీనర్లు యం. రవీంద్రబాబు, డి.వి. నారాయణ రెడ్డి, జిల్లా కౌన్సిలర్ టి. వెంకట సుబ్బయ్య, మండల అధ్యక్ష ప్రధాన, ఆర్థిక కార్యదర్శులు వివి నారాయణ, టి.ప్రదీ ను, జి.పీర్ భాష , కె.పిచ్చయ్య జి.చంద్ర శేఖర ఆచారి, నర్సింహులు తదితరులు పాల్గొన్నారు.

# రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని కూటమి ప్రభుత్వం మరింత వేగవంతంగా పూర్తి చెయ్యాలి

**వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి**

ప్రజాభూమి పోరుమామిళ్ల :




రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని కూటమి ప్రభుత్వం మరింత వేగవంతంగా పూర్తి చెయ్యాలని వైసిపి స్టేట్ డాక్టర్స్ వింగ్ సెక్రటరీ, మాజీ ఆప్కాస్ స్టేట్ బోర్డు మెంబర్ డాక్టర్ కళ్యాణ్ చక్రవర్తి కడపలో విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. అప్పటి ముఖ్యమంత్రి స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి రాయలసీమకి తాగు నీటి ప్రాజెక్ట్ అభివృద్ధి చెయ్యాలి అంటే పోతిరెడ్డిపాడు వద్ద హెడ్ రెగ్యులటర్ సామర్థ్యం పెంచాలి అని ముందుకు వెళ్తుంటే చంద్ర బాబు అడ్డుకున్నారు. రాయలసీమ లో కరువు పోగొట్టాలని అప్పటి ముఖ్యమంత్రి జగన్ 2020 లో ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. దీనిలో భాగంగా రాయలసీమ ఎత్తి పోతల పథకాన్ని తీసుకొని వచ్చారు. దీని ద్వారా రోజుకు 3 టీఎంసీల నీటిని రాయలసీమకి తీసుకొని వచ్చి సాగు నీటి ప్రాజెక్ట్స్ అభివృద్ధి చెయ్యడ్డానికి శ్రీకారం చూట్టారు. కానీ ఇప్పుడు వున్న ప్రభుత్వం ఈ పతకాన్ని నీరు కారుస్తుంది వెంటనే ఈ పతకాన్ని ముందుకు తీసుకొని వెళ్లాలని కోరడమైనది. అలాగే ఆరోగ్య హాస్పిటల్ల లో రాష్టమంతా వున్న పెండింగ్ బకాయిలకి నిధులు విడుదల చెయ్యాలని కొత్తగా వచ్చిన ఆరోగ్య శ్రీ హాస్పిటల్ లో బిల్స్ రాక మూతపడే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయన్నారు. మళ్ళీ అప్పుడు ఇచ్చిన హామీని నిలబెట్టాకోకుండా బకాయిలు చెల్లించాక పోవడం బాధకారం అన్నారు. ఈ కార్యక్రమం లో వైసిపి డిస్ట్రిక్ట్ డాక్టర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ నాగార్జున పాల్గొన్నారు.

# జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

**తెలుగింటి సంప్రదాయాలను విద్యార్థులకు వివరించిన ఉపాధ్యాయులు**

ప్రజాభూమి,పులివెందుల



పులివెందుల మండలంలోని అచ్చవెల్లి లో ఉన్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల పరిషత్ పాఠశాలలలోముందస్తు సంక్రాంతి సంబరాలను ఉపాధ్యాయుడు అంగడి నాగేంద్ర సౌజన్యముతో ప్రధానోపాధ్యాయులు వెంకటనాయుడు, రాజశేఖర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి ల పర్యవేక్షణలో విద్యార్థు లు, ఉపాధ్యాయులు కలిసి ఘనంగా జరుపుకొన్నారు. ఉపాధ్యాయులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఉత్సాహంగా పాల్గొన్నారు.ముందుగా పాఠశాల ప్రాంగణం ను టెంకాయపట్టలతో, మామిడి ఆకులతో,అరటి పిలకలతో, గొబ్బెమ్మలతో సుందరంగా అలంకరించారు. ప్రధానోపాధ్యాయు లు వెంకటనాయుడు మాట్లాడుతూ సంక్రాంతి పండగ ప్రాశస్త్యాన్ని, సంస్కృతి సంప్రదాయంలను



మన చిన్నారులకు పాఠశాల స్థాయినుంచే తెలియ చేసే విధంగా ఉండాలనే ఉద్దేశంతో సంక్రాంతి పండగ సంబరాలు చేసుకుంటున్నామని తెలియ చేశారు. అనంతరం ఉపాధ్యాయులు రాజశేఖర్ రెడ్డి, నాగేంద్ర లు మాట్లాడుతూ ధనుర్మాసం లో మూడు రోజుల పాటు ముచ్చట గా జరుపుకొనే పండగ అని తెలుగు వారి ఇంట పాడిపంటలు వెల్లివిరిసే సందర్భంగా సకుటుంబ సపరివారము గా బంధుమిత్రులతో స్నేహితులతో కలిసి సంబరం గా జరుపుకొనే తొలి పండగ సంక్రాంతి అని వారు తెలిపారు. అనంతరం పాఠశాల ప్రాంగణం లో వేసిన వివిధ రకాల ముగ్గులకు, గోబ్బెమ్మల చుట్టూ విద్యార్థినిలు గొబ్బెమ్మల పాటలు పాడుకుంటూ నృత్యం చేసారు ఉట్టి కొట్టె కార్యక్రమం లో విద్యా ర్థులు,ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొన్నారు అందమైన రంగవల్లులు వేసిన చిన్నారులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాభూమి

తిరుపతి,చిత్తూరు 8

శనివారం 10 జనవరి 2025


## సంక్రాంతి సంబరాల్లో పాల్గొన్న హ్యూమన్ రైట్స్ నేషనల్ చైర్మన్ డాక్టర్ ఎస్ కే.జిలాని భాష

ప్రజాభూమి ప్రతినిధి - కోట



తిరుపతి జిల్లా చిట్టిమూరు మండలం మెట్టు గ్రామంలోని హై స్కూల్ పుచ్చలపల్లి పరందంరెడ్డి జడ్పీ హైస్కూల్ నందు నిర్వహించిన సంక్రాంతి సంబరాల్లో భాగంగా రోటరీ క్లబ్ ప్రతినిధి ఎన్ రామ్మోహన్ ఆధ్వర్యంలో దీంతో పాటు అమ్మ ఫౌండేషన్ అధ్యక్షురాలు కృష్ణవేణి అమ్మ సహకారంతో పుచ్చలపల్లి. పరందం రెడ్డి, జిల్లా పరిషత్ పాఠశాలకు కుర్చీలు టేబుళ్లు కృష్ణవేణి అమ్మ ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ షేక్ జిలాని భాష పేర్కొన్నారు తనతో పాటు పాఠశాల కోసం అహర్నిశలు కృషి చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధి సహకారం మరువలేనిదని ఆయన ఇప్పటికే రోటరీ క్లబ్ సహకారంతో మరియు అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కృష్ణవేణి అమ్మ సహకారంతో ఎన్నో లక్షల రూపాయలు పాఠశాలలకు అందించిన ఘనత రామ్మోహన్ రావుకు దక్కుతుందని ఆయన కొనియాడారు.ఈ సమావేశంలో రోటరీ క్లబ్ ప్రతినిధి రామ్మోహన్ మాట్లాడుతూ..ఐదు లక్షల రూపాయలు విచ్చించి హై స్కూల్ ఆరుబయట వరండాన్ ఏర్పాటు చేస్తారని హామీ ఇవ్వడం జరిగింది. ఇకమీదట పాఠశాలకు ఏ అవసరం వచ్చినా కృష్ణవేణి అమ్మ సహకారంతో అన్ని విధాల ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ జాతీయ కార్యదర్శి ఎన్.సుధాకర్, హ్యూమన్ రైట్స్ ప్రతినిధి హరికృష్ణ రెడ్డి, తిరుపతి జిల్లా మహిళా ప్రెసిడెంట్ ఎస్ కే.పర్వీన్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పార్థసారథి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల స్థల దాత పుచ్చలపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, పులింద్ర.నాగూర్ రెడ్డి, దొడ్లశశి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు...

## భారీ వాహన యజమానులు జరభద్రం

**మద్యం మత్తు నిండు జీవితాన్ని బలి చేస్తుంది.**

**వాహనాలకు సరైన పత్రాలు లేకుంటే చర్యలు తప్పవు అంటూ డి.ఎస్.పి వార్నింగ్.**

ప్రజాభూమి ప్రతినిధి - నాయుడుపేట



తిరుపతి జిల్లా నాయుడుపేటలో సబ్ డివిజన్ పోలీస్ వారి కార్యాలయంలో శుక్రవారం డిఎస్పి చెంచు బాబు ఆధ్వర్యంలో భారీ వాహనాల విషయంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి చెంచు బాబు మాట్లాడుతూ..వాహన డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలను నడుపుతున్నారు.



అందువల్ల డ్రైవర్ ప్రాణాలతో పాటు ఎదుటి వారి ప్రాణాలకు ముప్పు పొంచి ఉంది. డ్రంక్ అండ్ డ్రైవ్ లో దొరికిన డ్రైవర్ల మీద కఠిన చర్యలు తీసుకుంటాం. నాయుడుపేట సబ్ డివిజన్ పరిధిలోని వాకాడు, వెంకటగిరి, డక్కిలి మండలాల లోని రహదారులు పై పోలీస్ అధికారులు డ్రంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహించగా అందులో పట్టుబడిన రెండు లారీలు ఒక ఆటో డ్రైవర్లను అదుపులోకి తీసుకొని వాహనాలను సీజ్ చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగింది. ఆటోలో అధిక సంఖ్యలో ప్రయాణికులను ఎక్కిస్తున్నారు. ఆటోలో డ్రైవర్ సీటుకు ఇరు వైపులా భారీ స్పీకర్లను ఏర్పాటు చేసి శబ్ద కాలుష్యాన్ని కలిగిస్తూ ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారు. లైసెన్స్, ఇన్సూరెన్స్ లేకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు. మైనర్లు అతివేగంగా వాహనాలను నడుపుతున్నారు. అలాంటి వారి పైన కఠిన చర్యలు తప్పవు జైల్లో ఊసలు లెక్క పెట్టాల్సిందే అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయుడుపేట రూరల్ సీఐ సంగమేశ్వరరావు, దొరవారిసత్రం ఎస్సై అజయ్ కుమార్, ఓజిలి ఎస్సై శ్రీకాంత్ పాల్గొన్నారు....

## ఎస్.ఆర్.ఎడ్యుకేషనల్ అకాడమీ వార్షికోత్సవం.

**ముఖ్య అతిథిగా పాల్గొన్న తుడా చైర్మన్ డాలర్స్.దివాకర్ రెడ్డి.**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి



ఎస్.ఆర్. ఎడ్యుకేషనల్ అకాడమీ వార్షికోత్సవ వేడుకలు కచ్చపి ఆడిటోరియంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి, చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మాట్లాడుతూ..దేశ సరిహద్దుల్లో సేవ చేసే అవకాశం లభించడం గర్వకారణమని, డిఫెన్స్ రంగంలో స్థిరపడాలనుకునే విద్యార్థులు కఠిన శ్రమతో పాటు క్రమశిక్షణను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.




విద్యార్థులు కేవలం మార్కుల కోసమే కాకుండా క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యను అభ్యసించాలని అప్పుడే వారు దేశానికి మంచి పౌరులుగా ఎదుగుతారని దివాకర్ రెడ్డి పేర్కొన్నారు. విద్యార్థుల ఎదుగుదలలో ఉపాధ్యాయులతో పాటు తల్లిదండ్రుల ప్రోత్సాహం కూడా ఎంతో అవసరమని ఆయన గుర్తు చేశారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత వెలుగులోకి వస్తుందని తెలిపారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులను సైనికులుగా తీర్చిదిద్దడంలో విద్యా ప్రమాణాలను మరియు యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను ఆయన అభినందించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు, క్రీడలు మరియు శిక్షణ రంగాలకు తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభమైన ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు దివాకర్ రెడ్డి చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అకాడమీ చైర్మన్, డైరెక్టర్లు, ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## వెంకటలక్ష్మ సేవలకు ప్రత్యేక అభినందనలు

### ఎంఈఓ ముని సుబ్రహ్మణ్యం

ప్రజాభూమి ప్రతినిధి - బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని వెస్ట్ వరత్తూర్ గ్రామ ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు భోజన పళ్లెంలను మండల విద్యాశాఖాధికారి ముని సుబ్రమణ్యం బహూకరించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు భోజన పళ్లెంలను అందించడంలో చొరవ చూపిన ఉపాధ్యాయురాలు వెంకటలక్ష్మికి మండల విద్యాశాఖాధికారి ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ..పాఠశాల ఉపాధ్యాయులు నిరంతరం అందిస్తున్న సహకారాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే వ్యక్తులుగా ఎదగాలని మంచి స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.హేమంత్ కుమార్‌తో పాటు ఉపాధ్యాయులు వై.ఎస్. వెంకట లక్ష్మ, కె.రవి కుమార్ తదితరులు పాల్గొన్నారు...

## పాడి రైతులకు కూటమి ప్రభుత్వం బాసట-చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని

### పల్లె పండుగ 2.0లో భాగంగా పాకాల మండలంలో మినీ గోకులం షెడ్ ప్రారంభం

ప్రజాభూమి ప్రతినిధి - పాకాల





రాష్ట్రంలోని పాడి రైతులకు అన్ని విధాలా అండగా నిలవడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పులివర్తి నాని స్పష్టం చేశారు. పల్లె పండుగ 2.0 కార్యక్రమంలో భాగంగా పాకాల మండలం పదిపుట్లబైలు పంచాయతీలో మినీ గోకులం షెడ్‌ను శుక్రవారం ఆయన ప్రారంభించారు. పదిపుట్లబైలుకు ఎమ్మెల్యే విచ్చేయగానే మహిళలు హారతులు పట్టి, తిలకం దిద్ది, పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మినీ గోకులం షెడ్‌కు రిబ్బన్ కట్ చేసి శిలాఫలకాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..పాకాల మండలానికి మొత్తం 267 మినీ గోకులాలు మంజూరయ్యాయని తెలిపారు. వీటికి సుమారు రూ.7.72 కోట్ల వ్యయం కేటాయించినట్టు వెల్లడించారు.ఈ పథకం ద్వారా పాడి రైతులకు వర్షాకాలంలో ఎదురయ్యే ఇబ్బందులు తగ్గడంతో పాటు పశువులకు మెరుగైన సంరక్షణ కలుగుతుందన్నారు. రైతులను లాభసాటిగా తీర్చిదిద్దడమే కాకుండా..ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే చెప్పారు. పాకాల మండలంలోని ప్రతి రైతు పాడి పరిశ్రమను అభివృద్ధి చేసుకునేలా ప్రభుత్వ తరఫున అవసరమైన అన్ని సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు.

**సీఎంకు విజ్ఞప్తి..సానుకూల స్పందన**

చంద్రగిరి నియోజకవర్గంలో పాడి రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని మినీ గోకులాల మంజూరు కోసం నారా చంద్రబాబు నాయుడు, వ్యవసాయశాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడులను కోరినట్టు ఎమ్మెల్యే తెలిపారు. దీనికి కూటమి ప్రభుత్వం సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వం నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## ఘనంగా ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్ మరియు సంక్రాంతి సంబరాలు

### ముఖ్యఅతిథిగా ఎం ఎస్ ఎం ఈ డైరెక్టర్ చినబాబు




ప్రజా భూమి ప్రతినిధి, రామచంద్రపురం



తిరుపతి జిల్లా రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలో ఉన్న సెవెన్ హిల్స్ ఫార్మసీ కళాశాలలో కొత్తగా చేరిన విద్యార్థులను సాదరంగా ఆహ్వానించి, ఫ్రెషర్స్ డే సెలబ్రేషన్స్ -- 2026 ను మరియు సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య అతిథి ఎన్. మురళీ కృష్ణ (చిన్నబాబు), డైరెక్టర్, సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల మంత్రిత్వ శాఖ (ఎం ఎస్ఎం ఇ), ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎం. ఉమాపతి , చీఫ్ మేనేజర్, కనరా బ్యాంక్, తిరుపతి, అలాగే యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, న్యూయార్క్ రాష్ట్రం, బ్రోన్క్స్ నగరానికి చెందిన ఫార్మసిస్ట్ శ్రీ యేచం కుమారస్వామి చేత సాంప్రదాయ దీపప్రజ్వలన కార్యక్రమంతో ప్రారంభించారు. ప్రిన్సిపాల్ డా. ఎం. నిరంజన్ బాబు ముఖ్య అతిథులు, గౌరవ అతిథులు, నిర్వహణ మండలి సభ్యులు, బోధన మరియు బోధనేతర సిబ్బంది, ఫ్రెషర్స్ విద్యార్థులు, అలాగే ముద్రణ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులను సాదరంగా ఆహ్వానిస్తూ అధికారిక స్వాగత ప్రసంగం చేశారు.ముఖ్య అతిథి శ్రీ ఎన్. మురళీ కృష్ణ తన ప్రేరణాత్మక ఉపన్యాసంలో అభివృద్ధి చెందుతున్న ఫార్మసిస్ట్ కోసం ఎం ఎస్ ఎం ఈ ద్వారా లభ్యమవుతున్న కెరీర్ మరియు ఆంత్రప్రెన్యూర్షిప్ అవకాశాలు, దేశ నిర్మాణంలో యువత యొక్క పాత్ర, అలాగే క్రమశిక్షణ, కష్టపడి పనిచేయడం మరియు వృత్తి జీవితంలో నిరంతర నైపుణ్యాభివృద్ధి అవసరాన్ని ప్రత్యేకంగా వివరించారు. గౌరవ అతిథులు ఎం. ఉమాపతి మరియు యేచం కుమారస్వామి తమ కీలక ప్రసంగాల్లో ఫార్మసీ రంగంలో వెలుగులోకి వస్తున్న తాజా ధోరణులు, వృత్తిపర నైతిక విలువల ప్రాముఖ్యత, అలాగే ప్రపంచవ్యాప్త ఆరోగ్య సవాళ్లను ఎదుర్కొనేందుకు ప్రతిభా ఆధారిత విద్యా విధానాల అవసరాన్ని హైలైట్ చేశారు.



అధికారిక కార్యక్రమం అనంతరం, సీనియర్ మరియు జూనియర్ విద్యార్థులచే పాటలు, నృత్యాలు మరియు వృత్తిపరమైన విలువలు, సామాజిక బాధ్యతలను ప్రతిబింబించే థీమ్ ప్రదర్శనలతో కళాశాల ఆవరణం ఉత్సాహభరిత సాంస్కృతిక కార్యక్రమాలతో కిక్కిరిసిపోయింది.విద్యార్థుల ఉత్సాహభరితమైన పాల్గొనడం వల్ల క్యాంపస్ అంతటా పండుగ వాతావరణం నెలకొని, పరస్పర స్నేహభావం పెంపొందగా, హర్షధ్వానాలు మరియు పాల్గొన్న వారందరి సానుకూల స్పందన మధ్య కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో బోధన మరియు బోధనేతర సిబ్బందితో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

---

## శ్రీసిటీలో 2026 జీఎస్టీ 2.0 సంస్కరణలు

### - ఆడిటర్ల పాత్ర పై అవాహన సదస్సు



ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం

జీఎస్టీ 2.0 భారతదేశ పరోక్ష పన్నుల వ్యవస్థకు రీసెట్ లాంటిది. ఇది పన్ను రేట్ల సరళీకరణ, కఠినమైన నిబంధనలతో పాటు వివాదాలను వేగంగా పరిష్కరిస్తుంది. ఆడిటర్లకు ఇది కేవలం తనిఖీలకే కాకుండా సలహాదారుగా..రిస్క్ మేనేజ్‌మెంట్, డిజిటల్ అనుసరణలో కొత్త బాధ్యతలను కల్పిస్తుంది అని ఆంధ్రప్రదేశ్ గుంటూరు ఆడిట్ కమిషనరేట్ కమిషనర్ పీ.ఆనంద్ కుమార్ పేర్కొన్నారు. జీఎస్టీ 2.0 సవరణలు, ఆడిటర్ల పాత్ర పై అవగాహన పెంచేందుకు కేంద్ర పరోక్ష పన్నులు మరియు కస్టమ్స్ బోర్డు సిబిఐసి శ్రీసిటీ సంయుక్త ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం శ్రీసిటీలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తిరుపతి రీజియన్ జీఎస్టీ అసిస్టెంట్ కమిషనర్ నాగరాజ్ సభకు ఆనంద్ కుమార్ ను పరిచయం చేసి ఈ సమావేశం యొక్క ఉద్దేశ్యాన్ని వివరించారు. ఉపన్యాసం అనంతరం ఆయనతో నేరుగా చర్చించి తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని సదస్సులో పాల్గొన్న వారిని కోరారు.



శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి మాట్లాడుతూ..కమిషనర్ తో తనకున్న దీర్ఘకాల అనుబంధాన్ని మరియు శ్రీసిటీ ప్రారంభ దశలో ఆయన అందించిన విలువైన సేవలను గుర్తుచేశారు. ఇటువంటి అవగాహన సదస్సులు వ్యాపార సంస్థలకు, ముఖ్యంగా బహుళజాతి యూనిట్లకు విధాన మార్పులను సులభంగా, సమర్థవంతంగా అమలు చేసేందుకు ఉపయోగపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. సదస్సులో ఆనంద్ కుమార్ మాట్లాడుతూ, 2025 సెప్టెంబర్ 22 నుంచి అమల్లోకి వచ్చిన జీఎస్టీ 2.0 ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ వికసిత్ భారత్ 2047 దృక్పథానికి ప్రతిరూపమని పేర్కొన్నారు. 5 శాతం, 18 శాతం అనే రెండు స్లాబ్‌లతో కూడిన నూతన పన్ను విధానం ఇంటి ఖర్చులను తగ్గించడంతో పాటు సుస్థిర ఆర్థిక వృద్ధికి తోడ్పడుతుందని వివరించారు. మెరుగైన ఈ - ఇన్వాయిసింగ్ విధానం, వేగవంతమైన రీఫండ్‌లు, కాగితరహిత ఆడిట్‌లతో అనుసరణ కంప్లయన్స్ సులభమైందని పన్ను ఎగవేతకు అడ్డుకట్ట పడుతోందని తెలిపారు. ఈ సంస్కరణలు ఆడిటర్ల పాత్రను కూడా కొత్త దిశలో నిర్వచించాయని పేర్కొన్నారు. సాధారణ తనిఖీలకు మాత్రమే పరిమితం కాకుండా ఇక పై ఆడిటర్లు వ్యూహాత్మక సలహాదారులుగా వ్యవహరించాల్సి ఉంటుందన్నారు. మార్పుల దశలో కొన్ని సవాళ్లు ఉన్నప్పటికీ జీఎస్టీ 2.0 పారదర్శకతను, పోటీతత్వాన్ని, సమగ్ర వృద్ధిని ప్రోత్సహిస్తూ..ప్రధాన మంత్రి నాయకత్వంలో భారతదేశ దీర్ఘకాలిక ఆర్థిక రూపాంతరానికి బలమైన పునాది వేస్తోందని ఆయన స్పష్టం చేశారు. ఈ సదస్సులో శ్రీసిటీకి చెందిన 100కుపైగా పరిశ్రమల ప్రతినిధులు పాల్గొని జీఎస్టీ 2.0 అమలు పై తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమం ద్వారా వ్యాపార అనుకూల వాతావరణాన్ని మరింత బలోపేతం చేయడంలో శ్రీసిటీ తన నిబద్ధతను మరోసారి చాటుకుంది...

## స్విమ్స్ యూనివర్శిటిలో ర్యాగింగ్ పై ఉక్కుపాదం

### స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి. కుమార్




ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి - తిరుపతి

శ్రీవేంకటేశ్వర వైద్య విజ్ఞాన సంస్థ స్విమ్స్ యూనివర్శిటీలో పద్మావతి ఆడిటోరియం, ఓ.పి.డి. బ్లాక్ నందు యాంటి ర్యాగింగ్ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించినట్లు స్విమ్స్ మెడికల్ సూపరింటెండెంట్ డా.రామ్ తెలియజేశారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా.ఆర్.వి.కుమార్, డి.ఎస్.పి. క్రైమ్ అండ్ మహిళా పోలీస్ స్టేషన్, తిరుపతి శ్యామ్ సుందర్, ఇన్స్పెక్టర్ తమీమ్ అహ్మద్, క్లినికల్ సైకాలజిస్టు మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనర్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి, మరియు స్విమ్స్ రిజిస్ట్రార్ డా.అపర్ణ ఆర్.బిట్లా, ఎస్.పి.ఎం.సి.డబ్ల్యు ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ డా.నాగరాజ్, ఫిజియోథెరపి ప్రిన్సిపాల్ డా.కె.మాధవి, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా.సుధారాణి, అలైడ్ హెల్త్ సైన్సస్ ప్రిన్సిపాల్ డా.మధుబాబు, బయో ఇన్ఫర్మేటిక్స్ విభాగాధిపతి డా. ఉమామహేశ్వరి జ్యోతిని వెలిగించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి. కుమార్ మాట్లాడుతూ.. విద్యార్థులు ర్యాగింగ్ కు గురైతే యాజమాన్యానికి ఎలా తెలియజేయాలి? విద్యార్థులకు ఎలాంటి సహాయ సహకారాలు అందిస్తాం అనే విషయాలను తెలియజేశారు. సీనియర్ విద్యార్థులు ర్యాగింగ్ కు పాల్పడితే ఎలాంటి ప్రభావాలు ఎదుర్కోవాలి ర్యాగింగ్ పాల్పడే వారికీ ఎటువంటి శిక్షలను ఉంటాయి అని విశదీకరించారు. విద్యార్థులు ర్యాగింగ్ చేస్తే తీవ్రమైన చర్యలు తీసుకుంటామని, తద్వారా వారి బంగారు భవిష్యత్తు నాశనమౌతుందని చెప్పారు. జూనియర్స్ విద్యార్థులతో సీనియర్స్ విద్యార్థులు పరస్పర సహకారం అందించుకుని చదువులో రాణించాలని కోరారు. డి.ఎస్.పి. క్రైమ్ అండ్ మహిళా పోలీస్ స్టేషన్ శ్యామ్ సుందర్ మరియు ఇన్స్పెక్టర్ తమీమ్ అహ్మద్ మాట్లాడుతూ..ర్యాగింగ్ యాక్ట్ 1997లో ప్రవేశపెట్టడం జరిగిందని,




5 సంవత్సరాల తర్వాత 2002 సంలో రూల్స్ అఫ్ రెగ్యులేషన్స్ క్రింద 29 రూల్స్ ప్రవేశపెట్టడం జరిగిందని తెలియజేశారు. విద్యార్థుల్లో ఆత్మస్థైర్యం నింపేందుకు ఈ అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయడం మంచి విషయమన్నారు. ర్యాగింగ్ చట్టవిరుద్ధమని ర్యాగింగ్ జరిగితే విద్యార్థులు భయపడకుండా మొదట సంబంధిత అధ్యాపకులకు తెలియజేయడం చాలా ముఖ్యమని వివరించారు. విద్యార్థినిలు శక్తియాప్ డౌన్లోడ్ చేసుకోని ర్యాంగింగ్ పై నమోదు చేసుకోవచ్చునని తెలిపారు. క్లినికల్ సైకాలజిస్టు మరియు పర్సనాలిటీ డెవలప్మెంట్ ట్రైనర్ ఎన్.బి.సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ..సీనియర్ విద్యార్థులు కాలేజీలో చేరిన విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలగాలని, కానీ కొంత మంది వికృత చేష్టలు, హింసా కార్యకలాపాలు, వేధింపులతో జూనియర్ విద్యార్థులు మానసిక ఆందోళన చెంది బలవన్మరణాలకు దారి తీస్తున్నాయని, దీని పర్యవసానం ద్వారా ర్యాగింగ్ పాల్పడే విద్యార్థులను కాలేజీ నుండి సస్పెన్షన్, కేసులు వంటివి వాటిని ఎదుర్కోవలసి వస్తోందని, దీనిని దృష్టిలో పెట్టుకొని విద్యార్థులందరూ ఐక్యమత్యంగా మెలగాలని హితువు పలికారు. స్విమ్స్ సంచాలకులు మరియు ఉపకులపతి డా. ఆర్.వి.కుమార్, డి.ఎస్.పి. క్రైమ్ అండ్ మహిళా పోలీస్ స్టేషన్ శ్యామ్ సుందర్ మరియు ఇన్స్పెక్టర్ తమీమ్ అహ్మద్, క్లినికల్ సైకాలజిస్టు మరియు పర్సనాలిటీ డెవలవ్ మెంట్ ట్రైనర్ ఎన్.బి. సుధాకర్ రెడ్డి శాలువతో సత్కరించి మెమొంటోను అందించారు. ఈ కార్యక్రమం లో స్విమ్స్ డిప్యూటీ రిజిస్ట్రార్ డా.యర్రమ రెడ్డి, సిబ్బంది, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# దేవుడంటే భయం లేదు, భక్తి లేదు, నిత్యం నిరాధారమైన ఆరోపణలు

## -ఏపీజీ మరియు బిసి చైర్మన్, మన్నూరు.సుగుణమ్మ

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి



తిరుపతి జిల్లా తిరుపతి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్చార్జ్, తిరుపతి మాజీ ఎమ్మెల్యే మన్నూరు.సుగుణమ్మ నివాసం వద్ద జరిగిన మీడియా సమావేశం లో సుగుణమ్మ మాట్లాడుతూ.. ఆంధ్ర రాష్ట్రంలో సుపరిపాలన కూటమి ప్రభుత్వం అందిస్తూ ప్రజలకు చేరువై ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను నూటికి నూరు శాతం నెరవేర్చి ప్రజలందరూ కూడా ఎంతో సంతోషంగా ఉన్నారు అని అన్నారు. తిరుమలలో పోలీస్ గెస్ట్ హౌస్ వెనకాల మద్యం బాటిళ్లు దొరికాయి అని చెప్తున్నారు. మరి ప్రతిదీ మీకు ఎలా తెలుస్తుంది. ముందుగానే మీరు చెప్పేటువంటి ప్రతిదీ కూడా అబద్ధపు ప్రచారాలు అని మేము నిరూపిస్తూనే ఉన్నాం. అయినప్పటికీ కూడా మీకు లెక్క లేదు, మీకు దేవుడంటే భయం లేదు, మీకు దేవుడంటే భక్తి లేదు. కాబట్టే మీరు ఇన్ని చెప్తున్నప్పటికీ మీకు ఇంత వరకు కూడా బుద్ధి రాలేదు. తిరుమలలో జరిగినటువంటి మద్యం బాటిళ్లు నీకే దొరుకుతాయా? నీకే కనపడతాయా ముందస్తుగా.. గుమ్మడికాయ దొంగ ఎవరంటే భుజం తడుముకుంటావు ఎందుకు. సతీష్ పోలీస్ విజిలెన్స్ ఆఫీసర్ రైల్వే యాక్సిడెంట్ లో చనిపోయినట్టుగా చిత్రీకరించి నువ్వే ముందస్తుగానే ఎవరో ఏదో చేశారు అంటావు. ఆయన చనిపోయాడు అని నువ్వే ముందుగా



ఎందుకు చెప్పాల్సి వచ్చింది? అంటే నాకంతా తెలుసు, చేయించింది మీరే కాబట్టి ముందస్తుగానే చెప్పేస్తే మన మీద తప్పు పడకుండా పోతుంది. ఆ బురదను ఎదుటి వాళ్ళ మీద చల్లొచ్చు అనే ఒకే ఒక ఉద్దేశంతో నువ్వు చేశావు. కానీ అదంతా కూడా నిరూపణ అయింది. అది ఆత్మహత్య కాదు, హత్యే. నువ్వు ఆత్మహత్య చేసుకున్నాడు అన్నావు. ఆయన భయపడి ఆయన్ని బెదిరించారు అని చెప్పావు. కానీ మరి పోస్ట్ మార్టం రిపోర్ట్ ఏం చెప్పింది? అది హత్యే, ఎవరో చంపి పడేశారు, రైల్లోనే చంపారు అని కూడా చాలా ఆధారాలు కూడా వచ్చాయి. అవన్నీ కూడా మరి సిఐడి వాళ్ళ దగ్గర కూడా ఉన్నాయి అనేది అందరికీ తెలిసినటువంటి నిజం. మరి ఈ రోజున మరలా అక్కడ వాళ్ళ ఫోటోగ్రాఫర్ ని పంపించి ఆ బాటిల్లను ఫోటో తీయిచ్చి, దాన్ని ప్రచారం చేసి మళ్ళా ఈయన ప్రెస్ మీట్ పెట్టి ఈ విధంగా మద్యం బాటిళ్లు దొరికాయి, నిఘా వ్యవస్థ పతనమైపోయింది, నిఘా వ్యవస్థే లేదు, ఎవరూ పట్టించుకునే వాళ్ళు లేరు అని గగ్గోలు పెడతావు. నీ అబద్దాలను ఒక్కసారంటే నమ్ముతారు. ప్రతిదీ నువ్వు చెప్పేదంతా అబద్ధాలే. నువ్వే చేసి దాన్ని వేరే వాళ్ళ మీద రుద్ది, నువ్వే ముందు ప్రెస్ మీట్ కి వస్తున్నావంటే ఇంతకన్నా దారుణమైనటువంటిది ఇంకేమన్నా ఉందా..పోనీ ఎవరో ఒక తెలియని వాడో, లేదో ఒక సామాన్యుడు ఎవరో వైకాపా కార్యకర్తో ఎవరో అన్నారంటే ఏదో వాళ్ళు ప్రతిపక్షంలో ఉన్నారు కాబట్టి చెబుతుంటారు అనుకోవచ్చు. అలాంటి వారిని దేవుడు క్షమించచ్చు గాని నిన్ను మాత్రం దేవుడు క్షమించడు అని చెప్పారు. కూటమి సుపరిపాలన చూడలేక, ఓర్చుకోలేక ఎక్కడికక్కడ అలజడులు సృష్టించాలని ప్రజల్ని ఒక మైండ్ గేమ్ ఆడాలని ఆయన చేస్తున్నటువంటి ఆయన వారి బృందము చేస్తున్నటువంటి ఈ మైండ్ గేమ్ అన్నీ కూడా ఈ రోజు ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు. గత ఐదు సంవత్సరాలు కూడా మీ యొక్క డైవర్షన్ పాలిటిక్స్ ప్రజలందరికీ పూర్తిగా అర్థమైంది. మరి అటువంటి పరిస్థితుల్లో మీరు ఇలాంటి తప్పుడు ప్రచారాలు చేస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించాలని ముఖ్యంగా తిరుమల తిరుపతి దేవస్థానాన్ని మీరు ఒక ఆయుధంగా తీసుకుని దాని ద్వారా మీరు కూటమి ప్రభుత్వాన్ని ఈ రోజు అక్కడ ఉన్నటువంటి చైర్మన్ బి.ఆర్ నాయుడుని యాజమాన్యాన్ని, అధికారుల్ని అందరినీ కూడా మీ తప్పుడు ప్రచారాలు చేసి వాళ్ళ మీద అక్రమంగా అన్యాయమైన మాటలు అంటూ మీరు చేస్తున్నటువంటి ఈ దుష్ప్రచారం మీకే ఒక రోజు ఎవరు తవ్వుకున్న గోతిలో వాళ్ళే పడతారు అన్న విధంగా అది మీకే వర్తిస్తుంది. మీరే చేసి దాన్ని మరి మీ ఫోటోగ్రాఫర్ల ద్వారా బహిర్గతం చేసి ప్రచారం చేసి ఈ విధంగా చేస్తున్నారు అనేది ఇప్పటికే ఎన్నో కార్యక్రమాల ద్వారా నిరూపించబడింది. మేమేం ఊరికే చెప్పట్లేదు. ఆ రోజున మరి ఎప్పుడో అక్కడున్నటువంటి శని విగ్రహాన్ని సాక్షాత్తు వెంకటేశ్వర విగ్రహాన్ని అక్కడ పడేశారు. అక్కడ జరిగినటువంటి అపచారాలు జరుగుతున్నాయని చెప్పావ్. అది నిరూపించలేకపోయావు. ఎందుకు అక్కడ ఉంది, దాన్ని కావాలని చేయించుకున్న వాళ్ళు, చేసిన వాళ్ళు మరి ఏ విధంగా పతనమైపోయారు అని కూడా నీకు నిదర్శనంగా చూపించబడింది. అంతటితో ఊరుకోక మీరు పిచ్చి పట్టి మతి భ్రమించి మీరు చేస్తున్నటువంటి ఈ కార్యక్రమాలకు తప్పకుండా తగులుతాయి. ప్రజలను తప్పుద్వావ పట్టిస్తూ నేను ఒక్కడే నిజాయితీపరుడు అంటూ సత్య హరిశ్చంద్రుడిలా మాట్లాడతాడు. తిరుమల తిరుపతి దేవస్థానం పైన గాని, అక్కడ కొలువైనటువంటి కలియుగ దైవం వెంకటేశ్వర స్వామి మీద గాని నువ్వు ప్రయోగాలు చేయొద్దు. దుష్ప్రచారాం చేయడం తప్పు, నువ్వు చెప్పిన చెప్పకపోయినా, నువ్వు విన్నా వినకపోయినా నువ్వు చేసేది తప్పు. తప్పకుండా దేవుడు శిక్షస్తాడని అని హెచ్చరిస్తున్నాను. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, రాష్ట్ర నాయకులు శ్రీధర్ వర్మ, మన్యం శ్రీనివాసులు, తిరుపతి పార్లమెంట్ అధికార ప్రతినిధి ఊట్ల.సురేంద్ర నాయుడు, తిరుపతి పార్లమెంట్ సెక్రటరీ రేవతి, తిరుపతి నగర మహిళా అధ్యక్షురాలు బ్యాంక్ శాంతమ్మ, మునిశేఖర్ రాయల్, సూర్య కుమారి, సుజాత, అనిత, వైష్ణవి, విశ్వనాథం, రాజారాం, గంగులయ్య, యువరాజు, మురళి, అశోక్ మరియు తిరుపతి తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులందరూ పాల్గొన్నారు...

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజా దర్బార్ వేదిక

## అధికారులకు తక్షణ చర్యల పై ఆదేశాలు జారీ చేసిన ఎమ్మెల్యే కోనేటి.ఆదిమూలం

ప్రజాభూమి ప్రతినిధి – బుచ్చినాయుడు కండ్రిగ



తిరుపతి జిల్లా బి.ఎన్ కండ్రిగ మండలంలోని ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునే ఉద్దేశంతో నిర్వహించిన ప్రజా దర్బార్ కార్యక్రమానికి సత్యవేడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం ముఖ్య అతిథిగా పాల్గొని మండలంలోని 28 గ్రామ పంచాయతీలకు చెందిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. 28 పంచాయతీలకు 210 అర్జీలు రావడం జరిగినది అందులో రెవెన్యూకు సంబంధించి 180 పంచాయతీల అభివృద్ధికి సంబంధించి 30 అర్జీలు రావడం జరిగినది ప్రజలు తమ గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను అర్జీల రూపంలో ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా విద్యుత్ సరఫరాలో అంతరాయాలు, భూ సంబంధిత సమస్యలు, పంచాయతీరాజ్ శాఖకు సంబంధించిన మౌలిక సదుపాయాల లోపాలు, డ్రైనేజీ, రహదారులు, త్రాగునీటి సమస్యలు వంటి అనేక అంశాలు ప్రజా దర్బార్‌లో ప్రస్తావనకు వచ్చాయి. అర్జీలను పరిశీలించిన ఎమ్మెల్యే కోనేటి.ఆదిమూలం, ప్రజల సమస్యల పై సానుకూలంగా స్పందిస్తూ..సంబంధిత శాఖల అధికారులకు స్పష్టమైన సూచనలు చేశారు. విద్యుత్ శాఖ, రెవెన్యూ భూ.శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు పరస్పర సమన్వయంతో పని చేసి సమస్యలను కాలపరిమితిలో పరిష్కరించాలని ఆయన ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యం తగదని ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా అధికారులు బాధ్యతతో పనిచేయాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ప్రజా ప్రతినిధులుగా ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకోవడం తమ ప్రధాన కర్తవ్యమని ఆయన అన్నారు. అనంతరం వెలుగు కార్యాలయంలో మహిళలు వేసిన రంగవల్లిని వివిధ శాఖలకు సంబంధించిన రీతిలో ఏపిఎం మునయ్య వివరంగా తెలియజేశారు...

# న్యాయవాదులపై దాడులు పెరిగాయి

## - జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షలు వెంకటేశ్వర్లు

ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేదు:



న్యాయవాదులపై దాడులు పెరిగాయి, న్యాయవాదుల సంరక్షణ కైన చట్టాన్ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలని జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షలు వెంకటేశ్వర్లు కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయవాదుల బార్ అసోసియేషన్ సూచన మేరకు సత్యవేడు మండల కేంద్రంలోని జూనియర్ సివిల్ జడ్జి కోర్ట్ న్యాయవాదుల బార్ అసోసియేషన్ అధ్యక్షలు వెంకటేశ్వర్లు సభ్యులతో కలిసి ఈ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగ మొదటగా బార్కౌన్సిల్ అధ్యక్షులు వెంకటేశ్వర్లు, కోశాధికారి జానయ్య, కార్యదర్శి ముని చంద్రశేఖర్ శుక్రవారం ఉదయం సత్యవేడు సివిల్ జడ్జి కోర్ట్ న్యాయమూర్తి వెంకట నాగరాజు ను కలిసి ఈ మేరకు వినతి సమర్పించారు. దీనిని అనుసరించి కోర్టు బయట బార్ సభ్యులతో కలిసి తిరుపతికి వెళ్లే రహదారిపై నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై దాడులు పెరిగాయి అన్నారు. న్యాయవాదుల భద్రత కొరకు న్యాయవాదుల సంరక్షణ కైన చట్టాన్ని ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలన్నారు. కొత్తగా న్యాయవాద వృత్తికి వచ్చిన జూనియర్ న్యాయవాదులకు న్యాయ మిత్ర భృతి వెంటనే పునః ప్రారంభించాలన్నారు. ఏపీ హైకోర్టు యొక్క 10/2025 జీవోను వెంటనే ఉపసంహరించాలంటూ నినాదించారు. దీన్ని అనుసరించి మండల మెజిస్ట్రేట్ రాజశేఖర్ కు వినతి పత్రం సమర్పించారు. కోర్టు ఆవరణంలో ఉన్న బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు పిడి వెంకటేశ్వర్లు, వై శివానందం యాదవ్, వై మునిశేఖర్ రాజు, కృష్ణారావు, లోకేష్, శ్రావణ్ ,జూనియర్ వెంకటేశ్వర్లు, గోపీనాథ్, కుబేరన్, మహేష్, వినోద్, కిషోర్, దినకరన్ తదితరులు పాల్గొన్నారు.

# పొంచి ఉన్న ప్రమాదం

**ముందు నుయ్యి..వెనుక గొయ్యి**
**మున్సిపల్ అధికారులు పర్మిషన్ మాత్రమే ఇస్తారా.. పర్యవేక్షంచరా..**
**అనుకోని ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరు వహిస్తారు..**
**స్కూల్ జోన్..వ్యాపార సముదాయంతో అను నిత్యం రద్దీగా ఉన్న ప్రదేశం..**

ప్రజాభూమి ప్రతినిధి – నాయుడుపేట





తిరుపతి జిల్లా నాయుడుపేట, పెద్ద దర్గా సమీపంలోని ఆంధ్ర బ్యాంక్ వీధిలో గృహ నిర్మాణం కోసం తీసిన బేస్మెంట్ గొయ్యి ప్రమాదకరంగా మారింది. ఈ ప్రదేశంలో బ్యాంకులు, స్కూల్ జోన్, హాస్పిటల్ లు ఉండడంతో చిన్న పిల్లలు ప్రతి రోజు స్కూల్ కి, పల్లెల నుంచి వ్యాపారస్తులు, ఆరోగ్యం బాగాలేక హాస్పిటల్ లో చూపించుకోవడానికి రోగులు ప్రతి రోజు వందల మంది ఈ మార్గంలో సంచరిస్తూ ఉంటారు. ఈ మార్గంలో ఉన్న రోడ్డు చిన్నది కావడంతో జనసంచారం ఎక్కువ ఉండటంతో వాహన చోదకులు ట్రాఫిక్ సమస్యతో అనేక ఇబ్బందులను ఒకపక్క ఎదుర్కొంటుంటే..మరో పక్క గొయ్యి పెను ప్రమాదాన్ని కలిగిస్తోంది అని అంటున్న పట్టణ ప్రజలు. కానీ సంబంధిత అధికారులు మాత్రం ప్రజలకు ఏం జరిగితే మాకెందుకు అంటూ వారి పనుల్లో వారు బిజీగా ఉన్నారు. ఇకనైనా సంబంధిత అధికారులు సత్వరమే స్పందించి ప్రమాద నివారణకు తగు చర్యలు తీసుకోవాలంటూ ప్రజలు కోరుతున్నారు...

# ఘనంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పుట్టిన రోజు వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి – చిత్తూరు బ్యూరో



చిత్తూరు ఎంపీ కార్యాలయంలో చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహిం చారు. చిత్తూరు ఎంపీ శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు అభిమానులు, శ్రీ దగ్గుమళ్ళ రాథేయ్ బాబు అభిమానులు కేక్ కట్ చేసి దగ్గుమళ్ళ ప్రసాదరావు హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజాసేవే పరమావధిగా భావించి ప్రజలకు సేవలందిస్తున్న చిత్తూరు పార్లమెంటు సభ్యులు శ్రీ దగ్గుమళ్ళ ప్రసాదరావు ఇలాంటి పుట్టిన రోజు వేడుకలు మరిన్ని జరుపుకోవాలని, సంపూర్ణ ఆరోగ్యంతో మరిన్ని పదవులు అలంకరించారని, భగవంతుని ఆశ్శీసులు మెండుగా అందాలని వారు ఆ కాంక్షంచారు. ఈ కార్యక్రమంలో టిడిపి చిత్తూరు పార్లమెంటరీ మాజీ ప్రధాన కార్యదర్శి శ్రీ కోదండ యాదవ్ , టీడీపీ నాయకులు శ్రీ రాజశేఖర నాయుడు , శ్రీ బ్రహ్మయ్య , శ్రీ కుప్పయ్య , శ్రీశోభన్ బాబు ,ఏ.పి.ఈ. డ్బ్యూ.ఐ.డి.సి.డైరెక్టర్ వుయ్యాల శ్రీనివాస్, దగ్గుమళ్ళ రాథేయ్ అభిమానులు టీడీపీ పార్లమెంట్ మాజీ జిల్లా ఉపాధ్యక్షులు ఈ శ్రీనివాసులు , శ్రీనివాస మూర్తి , మహేష్ , గంగాధర్, కుట్టి రాయల్ , గల్లా రమేష్ , ఆన్సర్, రాకేష్ , ఈశ్వర్ , నవీన్ , మరియు ఎంపీ కార్యాలయం పి.ఏ. హర్షద్ బాషా,పి.ఆర్.వో.వెంకట సుబ్బయ్య మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి ఆర్డీఓ కార్యాలయం వద్ద విద్యార్థి సంఘాలు భారీ ధర్నా

**ప్రభుత్వం విద్యార్థి సంఘం నాయకుల మీద అక్రమ కేసులు పెట్టడం, రౌడీ షీట్లు పెట్టడానికి నిరసనగా ధర్నా**
**భారీగా తరలి వచ్చిన యువకులు, విద్యార్థి సంఘం నేతలు**

ప్రజాభూమి ప్రత్యేక ప్రతినిధి – తిరుపతి





ధర్నాకు హాజరైన తిరుపతి నియోజక వర్గం వైఎస్ఆర్ సీపీ ఇన్ చార్జి భూమన అభినయ్ రెడ్డి, రాష్ట్ర వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ విద్యార్థి విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, ఆర్డీఓ కార్యాలయం వద్ద నడిరోడ్డు పై బైఠాయించిన చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి, భూమన అభినయ్ రెడ్డి, అడ్డుకున్న పోలీసులు, పోలీసులకు విద్యార్థి సంఘం నేతలు మధ్యన తోపులాట, నడిరోడ్డు పై నుంచి పక్కకు లాగే ప్రయత్నం చేసిన పోలీసులు, కొంత సేపు ఉద్రిక్తత, పోలీసులు, ప్రభుత్వానికి వ్యతిరేకంగా హోరెత్తిన నినాదాలు భారీ ఉద్రిక్తత నడుమ ఆర్డీఓ కు వినతి పత్రం అందించిన భూమన అభినయ్, చెవిరెడ్డి హర్షిత్ రెడ్డి లతో పాటు విద్యార్థి సంఘం నేతలు, ఆర్డీఓ కార్యాలయం వద్ద భారీగా చేరుకున్న పోలీసులు..

# పాకాల జిల్లా పరిషత్ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని

**-పాఠశాలకు విచ్చేసిన ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికిన ఉపాధ్యాయులు**
**-విద్యార్థుల నుండి గౌరవ వందనం స్వీకరించిన ఎమ్మెల్యే**
**-పాఠశాలలో అసంపూర్తిగా ఉన్న తరగతి గదులను పరిశీలించిన ఎమ్మెల్యే**

ప్రజాభూమి ప్రతినిధి – పాకాల





పాఠశాలకు కావలసిన సౌకర్యాలు స్కూల్ హెడ్ మాస్టర్, విద్యార్థి కమిటీ సభ్యులు వినతిపత్రం రూపంలో అర్జీ ఇస్తే విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటా అని తెలిపిన ఎమ్మెల్యే. అనంతరం పాఠశాల ఉపాధ్యాయులతో కొంతసేపు ముచ్చటించి సాధకబాధలు అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే పులివర్తి నాని. ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు...

# టికెట్ ధరలు పెంచితే కఠిన చర్యలు

## -ట్రావెల్స్ యజమానులతో తిరుపతి రవాణాశాఖాధికారి

ప్రజాభూమి ప్రతినిధి -- తిరుపతి కలెక్టరేట్:

సంక్రాంతి రద్దీ నేపథ్యంలో ట్రావెల్స్ బస్సుల నిర్వాహకులు టికెట్ ధరలు పెంచితే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి రవాణాశాఖాధికారి తెలిపారు. తిరుపతి జిల్లా కార్యాలయంలో శుక్రవారం యజమానులతో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదాలపై యజమానులతో చర్చించి ప్రమాదాల నివారణకు పలు సూచనలు చేశారు. మంచు కురుస్తున్నందున డ్రైవర్లందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. కార్యక్రమంలో కృష్ణవేణి, వాహన తనిఖీ అధికారులు పాల్గొన్నారు.



# శ్రీనివాసా స్కూల్ లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

## స్కూల్ ఆవరణలో రంగవల్లులు గాలిపటాల పోటీలు.

ప్రజాభూమి ప్రతినిధి – కోట



తిరుపతి జిల్లా కోట మండలం విద్యానగర్ లోని శ్రీనివాస స్కూల్ నందు శుక్రవారం సంక్రాంతి సంబరాలు ఘోరెత్తాయి. విద్యార్థినీ విద్యార్థులకు జూనియర్, సీనియర్స్ విభాగంలో రంగవల్లులు గాలిపటాల పోటీలను నిర్వహించారు. అనంతరం సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో ముగ్గులు వేసి విద్యార్థులకు గాలి పటాల పోటీలు నిర్వహించి భోగి మంటలు వేసి ముందస్తు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం డాన్స్ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ సురేందర్ రెడ్డి మాట్లాడుతూ..సాంప్రదాయాలకు ఎంతో ప్రతీకగా సంక్రాంతి పండుగను నిర్వహిస్తారని ఆ పండుగను మా పాఠశాలలో శోభాయమానంగా తీర్చిదిద్ది ఆహ్లాద కరంగా రంగవల్లులు గాలి పటాల పోటీలు నిర్వహించిన ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినీ, విద్యార్థులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, పాల్గొన్నారు...

# నిరుపేదలకు వరం ముఖ్యమంత్రి సహాయనిధి

## - ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ

ప్రజా భూమి ప్రతినిధి– వెంకటగిరి టౌన్



ముఖ్యమంత్రి సహాయనిధి నిరుపేదలకు నిజంగా వరమని వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కార్యాలయంలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను ఆయన లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ.. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేదలకు సరైన వైద్య సేవలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయని విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల ఆరోగ్యానికి అత్యున్నత ప్రాధాన్యం ఇస్తూ కార్పొరేట్ స్థాయి వైద్యాన్ని కూడా అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. వెంకటగిరి నియోజకవర్గానికి చెందిన 63 మంది నిరుపేదలు వివిధ కార్పొరేట్ ఆస్పత్రుల్లో చికిత్స పొందారని, వారి వైద్య ఖర్చుల కింద మొత్తం రూ.45 లక్షల 92 వేల సహాయాన్ని ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేశామని వివరించారు. పేద కుటుంబాలు ధైర్యంగా కార్పొరేట్ ఆస్పత్రులకు వెళ్లి చికిత్స చేయించుకుంటున్నాయంటే దానికి కారణం ముఖ్యమంత్రి సహాయనిధి కల్పిస్తున్న ఆర్థిక భరోసేనని పేర్కొన్నారు. ఈ సహాయనిధి పేదల జీవితాల్లో కొండంత ధైర్యాన్ని నింపుతోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటగిరి పట్టణ, రూరల్, డక్కిలి మండల అధ్యక్షులు, మండలాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు, పార్టీ కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీసిటీలో 'హెల్తియం మెడిటెక్ణ పరిశ్రమ విస్తరణ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీసిటీ వరదయ్యపాలెం భారతదేశంలోని ప్రముఖ వైద్య పరికరాల తయారీ సంస్థ హెల్తియం మెడిటెక్ శ్రీసిటీలోని తన తయారీ యూనిట్ ను విస్తరించింది. నూతన విస్తరణ యూనిట్‌ను శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఇతర ప్రముఖుల సమక్షంలో హెల్తియం సీఈఓ అనీష్ బఫ్నా ప్రారంభించారు. ఈ సందర్భంగా అనీష్ బఫ్నా మాట్లాడుతూ..ఈ విస్తరణ భారత్ ఆరోగ్య రంగంలో స్వయం సమృద్ధిని పెంపొందించడంలో తమ నిబద్ధతను చాటుతుందన్నారు. ఇక్కడ నాణ్యమైన వైద్య పరికరాల తయారీ ద్వారా దిగుమతులను తగ్గించడంతో పాటు, దేశంలోనే కాక ప్రపంచ వ్యాప్తంగా రోగులకు అత్యాధునిక సాంకేతికత అందించగలుగుతామని చెప్పారు. తమ సంస్థలో మహిళలే అధికంగా పని చేస్తున్నారని ఇది మహిళా సాధికారత, సమగ్ర అభివృద్ధి పై తమ నిబద్ధతను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. హెల్తియం మెడ్‌టెక్ విస్తరణ పట్ల హర్షం వ్యక్తం చేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, ఈ విస్తరణ శ్రీసిటీలో ఆరోగ్య సంరక్షణ తయారీ రంగంలో పర్యావరణ వ్యవస్థను మరింత బలోపేతం చేస్తుందన్నారు. నూతన ఆవిష్కరణలు, గ్లోబల్ పోటీ సామర్థ్యానికి కేంద్రంగా శ్రీసిటీని తీర్చిదిద్దాలన్న తమ దృష్టికి ఇది సాక్ష్యంగా నిలుస్తుందని అని తెలిపారు. హెల్తియం మెడ్‌టెక్ సంస్థ 2012 లో శ్రీసిటీ ఎస్ఈజెడ్ లో కంపెనీ స్థాపించి స్యూటర్లు, మెష్‌లను తయారు చేస్తోంది. ఈ విస్తరణతో ఉత్పత్తి సామర్థ్యం నెలకు 1.3 లక్షల డజన్ల నుంచి 2.8 లక్షల డజన్లకు పెరుగనుంది. గాయాల మూసివేత పరికరాలు, శస్త్రచికిత్స స్యూటర్లు, మెష్‌లు తదితర ఆధునిక వైద్య ఉత్పత్తులు ఇక్కడ తయారవుతాయి. హెల్తియం ఉత్పత్తులు భారత దేశంతో పాటు యూరప్, ఆఫ్రికా, లాటిన్ అమెరికా సహా 90కి పైగా దేశాలకు ఎగుమతి అవుతున్నాయి. ఈ విస్తరణతో ఉద్యోగావకాశాలు రెట్టింపు కానుంది. భారతదేశ ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు గణనీయమైన సహకారం అందించడం దిశగా ఈ విస్తరణ ఒక కీలక మైలురాయిగా నిలుస్తోంది. అదే సమయంలో ఆధునిక తయారీకి ప్రాధాన్య గమ్యస్థానంగా శ్రీసిటీ పాత్రను మరింత బలపరుస్తోంది...



# హిందువుల సాంప్రదాయ పండుగ సంక్రాంతి

## అందరూ కలిసి జరుపుకోవాలని పిలుపునిచ్చిన సిస్టర్ షేర్లీ



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి పట్టణంలోని సెయింట్ జేవియర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల నందు సంక్రాంతి వేడుకలు జరిగింది. బాలబాలికలు సాంప్రదాయ దుస్తులతో వేడుకల్లో పాల్గొన్నారు.



పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ షేర్లీ మాట్లాడుతూ..నూతన సంవత్సరంతో నూతన జీవితాన్ని పొందాలని పాత వాటిని ఉంటే వస్తువులు ఇతర సామగ్రిలు బోగీలో వేసి నూతన పద్ధతులతో నూతన జీవితాన్ని పొందాలని సంక్రాంతి సందేశాన్ని బాల బాలికలకు తెలియజేశారు. అనంతరం అధ్యాపకులు మరియు విద్యార్థులచే పొంగళ్ళు చేసే అందరికీ ప్రసాదంగా పెట్టడం, గొబ్బిళ్ళ తీయడం, పాటలు పాడడం, గాలిపటాలు ఎగరవేయడం, భోగి మంటలు వేయడంతో కార్యక్రమాలు పాఠశాల సిబ్బంది సహకారంతో విజయవంతంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు...

# ఫెన్సింగ్ తొలగించి, దాడికి యత్నించారని ఫిర్యాదు



ప్రజాభూమి ప్రతినిధి -- సత్యవేడు: తన స్వంత భూమిలో ఫెన్సింగ్ రాళ్ళు తొలగించి దాడికి యత్నించిన వారిపై కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరుతూ చెంచయ్య పోలీలకు ఫిర్యాదు చేయడం జరిగినది. బాదితుడు తెలిపిన వివరాల మేరకు సత్యవేడు పట్టణం డిపో వీధికి చెందిన చెంచయ్య మండలంలోని ఎన్ఆర్ అగ్రహారం పంచాయతీ సర్వే నెంబర్ 87/6లో 51 సెంట్ల భూమిని 2011లో కొనుగోలు చేసి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు తెలిపాడు. అయితే ఈ భూమిలో డీకేటీ భూమి కూడా ఉందని అదే గ్రామానికి చెందిన దాసరి నారాయణ అనే వ్యక్తి తన అనుచరులతో దౌర్జన్యంగా పొలంలోకి ప్రవేశించి ఫెన్సింగ్ రాళ్ళను తొలగించాడని తెలిపాడు. అడ్డుకోబోయిన తనను నారాయణతో పాటు అతని అనచరులయిన బాలాజీ, మునస్వామి. హరిప్రసాద్, వినోద్, సాయి, వినయ్ అనే వ్యక్తులు ఆయుధాలతో తనపై దాడికి పాల్పండేందుకు వెంబడించారని, తాను ప్రాణ భయంతో అక్కడ్నుంచి పారిపోయినట్లు పిర్యాదులో పేర్కొన్నాడు. ఈ ఘటనపై విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరాడు.

# పాఠశాలల్లో ముందస్తు సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమిప్రతినిధి. – విజయపురం మండలంలోని అన్ని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఉపాధ్యాయులు, విద్యార్థులు ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. విద్యార్థులచే ముగ్గులు వేయించి, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల ఆవరణంలో బోగి మంటలు వేసి సంక్రాంతి పండుగను జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, నారాయణరాజు, లక్ష్మయ్య విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తిలో రంగోలి సంబరాలు

## ఆడపడుచులందరికీ సాదర ఆహ్వానం



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బోజ్జల సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలోఅబశ్రీశ్రీ నేడు శనివారం సాయంత్రం 3 గంటలకు పట్టణంలోని పొన్నాలమ్మ గుడి వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రాంగణంలో అత్యంత వైభవంగా రంగోలి పోటీలు నిర్వహిస్తున్నామని నిర్వాహకులు తెలియజేశారు. ఈ పోటీలో మన నియోజకవర్గంలోని ప్రతి మహిళ ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకోవాలని సంస్కృతిని కాపాడుకుంటూ..ఈ పండుగ వేడుకలను అందరం కలిసికట్టుగా జరుపుకుందామని ఎమ్మెల్యే బోజ్జల.సుధీర్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ పోటీలో మొదటి బహుమతి వాషింగ్ మిషన్, రెండవ బహుమతి ఎల్ఈడి టీవీ, మూడవ బహుమతి మొబైల్ ఫోన్ బహుమతులు ఉంటాయని తెలిపారు. ఎవరైనా రంగోలి పోటీలో పాల్గొనదలచిన వారు మనోజ్ 9491706316, సుజాత 8367090320 సంప్రదించాలని కోరారు...

# శివయ్యను దర్శించుకున్న తలసాని శ్రీనివాస్ యాదవ్



ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన్ ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీకాళహస్తీశ్వర స్వామి వారిని మాజీ మంత్రి సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ శుక్రవారం కుటుంబ సమేతంగా దర్శించుకున్నారు. వారికి ముందుగా బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు కోలా.ఆనంద్, బోర్డు సభ్యులు గుర్రపు శెట్టి అధికారులు సాదరంగా ఆహ్వానించి అంతరాలయ దర్శనం వేద ఆశీర్వచనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ ఓ రవి తదితరులు పాల్గొన్నారు...

# అభివృద్ధి, సంక్షమం విషయంలో తగ్గేదే లేదు

- పేద విద్యార్థులకు మెరుగైన వసతులే లక్ష్యంగా పనిచేస్తాం- ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం
- నారాయణవనం జడ్పీ హైస్కూల్ లో ఫ్లోరింగ్ కు భూమిపూజ
- జడ్పీ నిధులు రూ.4 లక్షల తో పాఠశాల కు ఫ్లోరింగ్ నిర్మాణం
- నిధులు తేవడంలో జడ్పీటీసీ కోనేటి సుమన్ కుమార్ కీలక పాత్ర





ప్రజాభూమి ప్రతినిధి నారాయణవనం సత్యవేడు నియోజకవర్గం అభివృద్ధి, సంక్షమ విషయంలో తగ్గేది లేదని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.శుక్రవారం ఉదయం నారాయణవనం జడ్పీ హైస్కూల్ లో జడ్పీ నిధులు రూ.4లక్షలు తో నిర్మించ తలపెట్టిన ఫ్లోరింగ్ నిర్మాణానికి జడ్పీ ఫైనాన్స్ కమిటీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం భూమి పూజ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిమూలం, జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ లకు విద్యార్థులు, ఉపాధ్యాయులు గజమాలతో సత్కరించి ఘన స్వాగతం పలికారు.అనంతరం అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తో కలిసి ఎమ్మెల్యే, జడ్పీటీసీ సభ్యులు భూమి చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తామని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం స్పష్టం చేశారు.పాఠశాల అభివృద్ధికి నిధులు తేవడంలో కీలక పాత్ర పోషించిన జడ్పీటీసీ సభ్యులు కోనేటి సుమన్ కుమార్ కు టీచర్లు, విద్యార్థులు ధన్యవాదములు తెలిపారు.అనంతరం పాఠశాలలో మినీ ఆడిటోరియం నిర్మాణ దాత టాసా కంపెనీ మేనేజర్ మురుగేషన్ ను ఎమ్మెల్యే ఆదిమూలం ఘనంగా సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అధికారులు ప్రజాప్రతినిధులు కూటమి పార్టీలకు చెందిన నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి -అణగారిన వర్గాల ఆశాజ్యోతి ఫాతిమా షేక్

## గూడూరులో ఘనంగా ఫాతిమా షేక్ 195వ జయంతి వేడుకలు




ప్రజాభూమి ప్రతినిధి – గూడూరు టౌన్ భారతదేశ తొలి ముస్లిం మహిళా ఉపాధ్యాయురాలు, సామాజిక సంస్కర్త ఫాతిమా షేక్ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని ఇన్సాఫ్ సమితి రాష్ట్ర నాయకుడు జమాలుల్లా షేక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం గూడూరు పట్టణంలోని సీపీఐ కార్యాలయంలో ఫాతిమా షేక్ జయంతి వేడుకలను ఇన్సాఫ్ సమితి, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఫాతిమా షేక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఇన్సాఫ్ సమితి రాష్ట్ర నాయకులు షేక్ జమాలుల్లా మాట్లాడుతూ..ఆధునిక భారతదేశపు తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అన్నారు. చదువుకోవడమే ఒక పాపంగా భావించిన రోజుల్లో కలం పట్టి వేలాది మందికి జ్ఞానాన్ని పంచిన ధీశాలి ఫాతిమా షేక్ అన్నారు. నేటి తరానికి ఆమె ఒక గొప్ప ప్రేరణ అన్నారు. ప్రతి ఆడపిల్ల పాఠశాలకు వెళ్లే వెనుక ఫాతిమా షేక్ వంటి మహనీయుల త్యాగం దాగి ఉందన్నారు. మహిళలకు, ముఖ్యంగా దళితులు, ముస్లిం బాలికలకు విద్య అందాలనే దృఢ సంకల్పంతో తన జీవితాన్ని అంకితం చేశారన్నారు. శూద్రులు, అట్టడుగు వర్గాల వారంటూ ముద్ర వేసి మహిళలకు సైతం విద్యను అందుబాటులో లేకుండా చేసిన ఆ కాలంలో అందరికీ విద్య అందుబాటులోకి రావాలని సావిత్రీబాయి పూలేతో కలిసి విద్యాబోధన చేసిన ఆధునిక భారత తొలి ముస్లిం ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ అన్నారు. నాటి విపత్కర పరిస్థితులను సామాజిక కట్టుబాట్లను ఎదిరించి బాలికలకు విద్యాబోధన చేసి అనేక కష్టానష్టాలను ఎదుర్కొన్నారన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారంటే 170 ఏళ్ల క్రితం సావిత్రిబాయి పూలే, ఫాతిమా షేక్ ల త్యాగాలు, శ్రమ ఫలితమేనన్నారు. ప్రతి ఒక్కరూ చరిత్ర తెలుసుకుని వీర వనితల త్యాగాలను స్మరించుకోవాలన్నారు. ఏపీ ప్రజా సంఘాల రాష్ట్ర అధ్యక్షులు ఎల్ వీ.సుబ్బయ్య మాట్లాడుతూ..దళితులు, బాలికలు, ఇతర కులాల వారికి విద్యాబోధన చేసినందుకు సావిత్రీబాయి పూలే దంపతులను ఊరి నుండి తరిమి వేసిన సంగతి తెలుసుకుని ఫాతిమా షేక్, ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ పూణే లోని తమ ఇంట ఆశ్రయం కల్పించారన్నారు. పూలే దంపతులు 1848లో పూణే నగరంలోని ఉస్మాన్ షేక్ నివాసంలో స్థాపించిన తొలి మహిళా పాఠశాలలో ఫాతిమా షేక్ తొలి విద్యార్థి. సావిత్రీ బాయి పూలే కలను సాకారం చేసేందుకు నాడు ఉస్మాన్ షేక్ నివాసమే బడిగా మారిందన్నారు. ఆ తర్వాత ఇద్దరూ కలిసి పూణె పరిసర ప్రాంతాల్లో పలు పాఠశాలలను, వసతి గృహాలను ప్రారంభించారన్నారు. సావిత్రీ బాయితో కలిసి బలహీన వర్గాల విద్య కోసం సాగిన అక్షర ఉద్యమంలో ఫాతిమా షేక్ భాగస్వాములయ్యారని తెలిపారు. ఇన్సాఫ్ గూడూరు డివిజన్ నాయకులు షేక్ ఇబ్రహీం మాట్లాడుతూ..1848లో జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలేలు మహిళల కోసం పాఠశాల ప్రారంభించినప్పుడు సమాజం వారిని వెలివేసిందన్నారు. ఆ క్లిష్ట సమయంలో ఫాతిమా షేక్, ఆమె సోదరుడు ఉస్మాన్ షేక్ తమ ఇంట్లోనే బడి పెట్టుకోవడానికి ఆశ్రయమిచ్చారన్నారు.

# శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ లో ఘనంగా33వ వార్షిక క్రీడా దినోత్సవం..!






ప్రజా భూమి ప్రతినిధి,చంద్రగిరి: శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ మరియు మోహన్ బాబు యూనివర్సిటీ సహకారంతో పాఠశాల ప్రాంగణంలో ఘనంగా33వ వార్షిక క్రీడా దినోత్సవాన్ని శుక్రవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గోవా రాష్ట్ర రవాణా, పంచాయతీలు, గృహ నిర్మాణం,ప్రోటోకాల్ శాఖల మంత్రి మావిన్ గలిన్హో ముఖ్య అతిథిగా హాజరై వేడుకలకు పాల్గొన్నారు.ఈ వేడుకలకు మోహన్ బాబు యూనివర్సిటీ ఛాన్సలర్,అధినేత డా. ఎం. మోహన్ బాబు, ప్రో ఛాన్సలర్ మంచు విష్ణు , ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వినయ్ మహేశ్వరి, ప్రొవోస్ట్ మరియు వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ నాగరాజ్ రామరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.




క్రమబద్ధమైన మార్చ్ పాస్ట్ ప్రత్యేక ఆకర్షణగా ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. అలాగే మోహన్ వారు విద్యార్థుల క్రీడా ప్రతిభను ప్రశంసించారు. అనంతరం విద్యార్థులు నిర్వహించిన నిలిచింది. నాలుగు హౌస్‌ల విద్యార్థులు ప్రదర్శించిన శాసనబద్ధత, ఐక్యత, సమన్వయం బాబు యూనివర్సిటీ నుంచి వివిధ క్రీడా పోటీల విజేతలు పాల్గొని కార్యక్రమాన్ని ఉత్సాహభరితం చేశారు.హులా హూప్ కర్ర–సాము, అంబ్రెల్లా డ్రిల్ వంటి వినూత్న ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి.ప్రత్యేక నృత్య ప్రదర్శన, డా. మోహన్ బాబు సినీ రంగంలో స్వర్ణ జయంతి సందర్భంగా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.అనంతరం జరిగిన అథ్లెటిక్ పోటీల్లో విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించారు. తల్లిదండ్రుల కోసం నిర్వహించిన క్రీడలు కూడా ఉత్సాహంగా సాగాయి. చివరగా విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి మావిన్ గలిన్హో మాట్లాడుతూ, విద్యార్థులు విద్య, క్రీడా రంగాల్లో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షస్తూ, ఇలాంటి అద్భుతమైనటువంటి సంస్థలను స్థాపించిన డాక్టర్ ఎం. మోహన్ బాబుని ,మంచు విష్ణుని అభినందించారు. తర్వాత డాక్టర్ ఎం. మోహన్ బాబు, మంచు విష్ణు మాట్లాడుతూ, విజేతలను అభినందించి, వారి క్రమశిక్షణను, అంకితభావాన్ని, క్రీడాస్ఫూర్తిని ప్రశంసించారు.మొత్తం మీద 33వ క్రీడాదినోత్సవంఉత్సాహభరితంగా, క్రీడాస్ఫూర్తితో విజయవంతంగా ముగిసింది.

# విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి





ప్రజాభూమిప్రతినిధి – నగరి విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలి సీఐ మల్లికార్జున్‌రావ్ అన్నారు. శుక్రవారం జాతీయ రహదారి భద్రత వారోత్సవాల్లో భాగంగా మోటార్ వెహికల్ విభాగం అధికారులు నిర్వహించిన వాకథన్‌లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రమాదాలకు ఎక్కువ సందర్భాల్లో అతివేగమే ప్రమాదానికి కారణమౌతోందన్నారు. జాగ్రత్తగా వాహనం నడపడం యువకులకు అలవడాలన్నారు. ఒక ప్రమాదం కుటుంబాన్నే రోడ్డున పడేస్తుందన్నారు. హెల్మెట్ వాడకం, సీటు బెల్టువాడకం వాహనదారుల నిత్యకర్తవ్యం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఎంవీఐ హిమశేఖర్, హెడ్‌కానిస్టేబుళ్లు యేసురత్నం, రాజేష్, పోలీసులు. అద్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సేవకు అధికారిక హోదా అవసరం లేదు

## -డా.యం.ఉమేష్ రావు, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి





ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి టౌన్

చాలీచాలని జీతాలతో తమ జీవితాలను గడుపుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాల వారికి అండగా నిలబడి వారికి అవసరమైన సేవలు అందించడానికి అధికారిక హోదా అవసరం లేకుండా ఎవ్వరైనా సేవ చేయవచ్చని తెలుగుదేశం పార్టీ బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి సాయం కోరిన లబ్ధిదారులకు మంజూరు అయిన చెక్కులు అందజేయడానికి బొజ్జల బృందమ్మ స్థానిక 18 వార్డుకు విచ్చేసి చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వార్డు అధ్యక్షుడు షేక్ నూర్ మొహమ్మద్ ఆధ్వర్యంలో బొజ్జల.బృందమ్మకి స్వర్గీయ పూలే దంపతుల చిత్రపటాన్ని బహూకరించి దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు ఏ హోదా లేకపోయినా ప్రజలకు సేవ చేయడానికి ముందుంటారని నిస్వార్ధ సేవకు హోదా మరియు అధికారిక గుర్తింపు అవసరం లేదని దీనికి చక్కని ఉదాహరణగా బొజ్జల బృందమ్మ నిలుస్తున్నారని కొనియాడారు. తమ పుట్టింటి నుండి వారసత్వంగా పుణికి పుచ్చుకున్న సేవా గుణాన్ని మెట్టినింటిలో కూడా కొనసాగిస్తూ..మానవతా దృక్పథంతో సమాజంలోని అన్ని వర్గాలకు అవసరమైన మేరకు పలురకాలుగా సేవలందిస్తున్న నారా భువనేశ్వరి మరియు బొజ్జల బృందమ్మ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో వన్నెకుల క్షత్రియ సంక్షేమం మరియు అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ మిన్నల్ రవి, బిసి విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు, శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గాదిపాకుల.గోపీనాథ్, సీనియర్ నాయకులు లక్కమనేని మధుబాబు, బి.రేణుకా దేవి, మాజీ కౌన్సిలర్లు షేక్.మహబూబ్ బాషా, డా.నివేదిత మోరె, శ్రీకాళహస్తి పట్టణ ప్రధాన కార్యదర్శి కాసరం రమేష్, కార్యనిర్వాహక కార్యదర్శి వజ్రం.కిషోర్, కోట చంద్రశేఖర్, సయ్యద్ చాంద్ బాషా, రమణమూర్తి, నూర్.మొహమ్మద్, గాజుల.భగత్, భరత్, కృష్ణమూర్తి, షబీనా, కరీమా, ఆఫ్రిన్, రత్నమ్మ తదితరులు పాల్గొన్నారు...

# కుశస్థలి నది కలుషిత నదిగా మారింది

## - నది నీటి పక్కనే లోతట్టువంతెనపై బైటాయించి సీపీఐ నాయకుల ధర్నా

ప్రజాభూమిప్రతినిధి - నగరి




కుశస్థలి నది కలుషిత నదిగా మారిందిదంటూ సీపీఐ పార్టీ నాయకులు కుశస్థలి లోతట్టు వంతెనపై కూర్చుని శుక్రవారం ధర్నా, రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా సీపీఐ నాయకుడు కోదండయ్య మాట్లాడుతూ తమిళనాడు డైయింగ్ యూనిట్లను అరికట్టడంలో అధికారుల పూర్తిగా విఫలమయ్యారన్నారు. డైయింగ్ యూనిట్లవారు నదినీటిని కలుషితం చేసి ఎంతో మంది ప్రజల ఆరోగ్యంతో ఆడుకుంటున్నారన్నారు. చర్మ, కిడ్నీ, ఎముకలు, లివర్ సమస్యలు ఎక్కువై నగరి ప్రజలు భాదపడుతున్నారన్నారు.ఈనెల 5వ తారీఖున ప్రజలు మున్సిపల్ కార్యాలయం వద్ద విషపూరిత రసాయన నీటి సమస్యపై ధర్నా చేయడం జరిగిందన్నారు. ఆ పోరాటాన్ని అక్రమ డైయింగ్ యూనిట్ల యజమానులు నూలుపోగులా తీసిపడేశారన్నారు. నదిలో పారే రంగునీరు తగ్గినపాపానపోలేదన్నారు. కుశస్థలి నది కలుషితనదిగా మారిందన్నారు. ఈ నీటితోపంటసాగు కాకుండా రైతులు ఆవేదనకు లోనౌతున్నారన్నారు. అక్రమడైయింగ్ యూనిట్లను నిషేదించాలని ప్రజలు కోరుతుంటే వాటికి అనుమతులున్నాయని అధికారులు చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు హానికలిగిస్తుందని తెలిసి అధికారులు ఎలా అనుమతులు ఇస్తున్నారో వారికే తెలియాలన్నారు. ప్రజాసంక్షమం అధికారులకు పట్టదా అని ప్రశ్నించారు. జనజీవనానికి దూరంగా డైయింగ్ యూనిట్లను పంపాలని డిమాండ్ చేశారు. రోడ్డుపై వాహనాలు ఆగిపోవడంతో సంఘటనా స్థలానికి చేరుకున్న మున్సిపల్ కమిషనర్ బాలాజినాయక్, డీఈ రవీంద్ర నిరసనకారులతో మాట్లాడారు. డైయింగ్ యూనిట్ల యజమానులతో ఈ అంశంపై చర్చిస్తామన్నారు. దీంతో నిరసనకారులు శాంతించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పార్టీ పట్టణ కార్యదర్శి వేలన్, నాయకులు బాషా, విజయ్ కుమార్, రాజేంద్ర, ముత్తు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సంక్రాంతి వేడుకలు

ప్రజాభూమిప్రతినిధి - నగరి



శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ఉండటంతో కళాశాలలు, పాఠశాలల్లో శుక్రవారం సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. దీంతో కళాశాలకు, పాఠశాలలకు సంక్రాంతి కళ ముందే వచ్చింది. డిగ్రీకళాశాలలో విద్యార్థులకు సంక్రాంతిని పురస్కరించుకొని ముగ్గుల పోటీలు నిర్వహించడంతో కళాశాల ఆవరణలు రంగవల్లికలతో నిండి కళకళలాడింది. సంక్రాంతి విశిష్టతను తమ రంగవల్లికలలో ప్రదర్శించారు. సంప్రదాయ దుస్తులతో వచ్చిన అధ్యాపకులు, విద్యార్థులు బోగిమంటలువేసి, పొంగళ్లుపెట్టి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ప్రిన్సిపాల్ భాస్కర్‌రాజు, కార్యక్రమ సమన్వయకర్త డాక్టర్ చినపాపమ్మ, అధ్యాపకులు ఇందిరాప్రియదర్శిని, వరలక్ష్మి, రేవతి, పంకజ, అరుణకుమారి, ఐక్యూ కోఆర్డినేటర్ రామాంజులు, సీఓఈ వేణుగోపాల్, ఎన్‌సీసీ కేప్టెన్ భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. మున్సిపల్ పరిధి ఏకాంబరకుప్పం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సంక్రాంతి వేడుకలను ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా నిర్వహించుకున్నారు. బోగిమంటల చుట్టూ విద్యార్థులు, ఉపాధ్యాయులు కోలాటాలు ఆడుతూ నృత్యాలు చేయడం, పాఠశాల ఆవరణలో పొంగళ్లు పెట్టి, చెరకు గెడలతో అలంకరించి సంక్రాంతి లక్ష్మికి ముందస్తు స్వాగతం పలకడం అందరినీ ఆకర్షించింది. ముగ్గుల పోటీలు నిర్వహించగా విద్యార్థినులు తమ ప్రతిభనుచూపారు. విద్యార్థులు కేరింతలు కొడుతూ ఆనందంగా గడిపారు. హరిదాసు వేషధారణలో వచ్చిన విద్యార్థులు అలరించారు. ఈ కార్యక్రమానికి ఎంఈవో శ్రీదేవి ముఖ్యఅతిధిగా హాజరై విద్యార్థులకు సంక్రాంతి పండుగ విశిష్ఠతను తెలియజేశారు. చక్కెర పొంగళి పెట్టి విద్యార్థులకు పంచిపెట్టారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఫ్లెమింగో ఫెస్టివల్ కు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

- కలెక్టర్, ఎస్పి సమక్షంలో మీడియాకు తెలిపిన ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ
- పండుగను ఆహ్లాదకరంగా ఆనందంగా జరుపుకుందాం
- మాజి ఎంపి నెలవల సుబ్రహ్మణ్యం

ప్రజాభూమిప్రతినిధి - సూళ్లూరుపేటటౌన్




ఆంధ్రప్రదేశ్‌లో సూళ్లూరుపేట నియోజకవర్గంలో ప్రత్యేకంగా నిర్వహించే ఫ్లెమింగో ఫెస్టివల్ కార్యక్రమం ఈ నెల 10, 11, 12వ తేదీల్లో నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, కలెక్టర్ ఎస్ వెంకటేశ్వర్, ఎస్పి సుబ్బరాయుడు సమక్షంలో మీడియాకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎప్పటి నుంచో మనం ఎదురుచూస్తున్న సీఎం చంద్రబాబు మన నియోజకవర్గానికి రాక కోసం ఆ సమయం వచ్చేసింది అని ఆమె తెలిపారు. ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఫ్లెమింగో ఫెస్టివల్ కు చివరి రోజు 12 వ తేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వస్తారని ఆమె తెలియజేశారు. స్వల్ప మార్పులతో ఫ్లెమింగో ఫెస్టివల్ ను మూడు రోజులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పక్షుల ప్రేమికులు నేలపట్టు, ఆటకానితిప్ప, బివీ పాలెంను సందర్శించి ఈ మూడు రోజులు ఆహ్లాదకరంగా గడపాలని తెలియజేశారు. పక్షుల పండగను ఎంతో ఆహ్లాదకరంగా ఆనందంగా మీడియా ద్వారా ఆమె ప్రజలను కోరారు. అంతేకాకుండా పుస్తకాలలో బోర్డుల్లో చూసే వివిధ పక్షులను ప్రత్యక్షంగా విద్యార్థులు చూడచ్చని ఇంకా అర్థమయ్యేలా ఎగ్జిబిషన్ ద్వారా పూర్తిగా పక్షుల గురించి అవగాహన కల్పించేలా ఏర్పాట్లు అధికారి యంత్రం చేసిందని ఆమె తెలియజేశారు. ఈ మీడియా సమావేశంలో ఆమెతోపాటు జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్, జిల్లా ఎస్పీ సుబ్బరాయుడు, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, సూళ్లూరుపేట ఆర్డీఓ కిరణ్మాయ్, నాయుడుపేట డిఎస్పి చెంచుబాబు వివిధ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

ప్రజాభూమిప్రతినిధి - నగరి

మండలంలోని తడుకుపేట గ్రామం వద్ద జాతీయరహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో భరత్‌కుమార్ (25) అనే వ్యక్తి మృతిచెందాడు. సీఐ మల్లికార్జునరావు తెలిపిన వివరాల మేరకు తమిళనాడు, రాణిపేట జిల్లా, పర్వత్తూరు గ్రామానికి చెందిన భరత్ కుమార్ శుక్రవారం నారాయణవనంలో మృతిచెందిన తన బంధువులు అంత్యక్రియలకు హాజరై తిరిగి పర్వత్తూరుకు వెళుతుండగా మార్గమధ్యంలో తడుకుపేట వద్ద ఎదురుగా వచ్చిన గుర్తుతెలియని లారీ ఢీకొనడంతో తీవ్రగాయాలపాలై అక్కడికక్కడే మృతిచెందాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదుచేసి ఢీకొన్న వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టారు.మృతుడు తల్లిదండ్రులకు ఏకైకకుమారుడు, వివాహమై రెండేళ్ల పాప ఉంది. కూలిపనులు చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే ఇతని మృతి అందరినీ తీవ్రంగా కలచివేసింది.

# పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే పులివర్తి నాని..!

ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:



నియోజకవర్గం పరిధిలోని, పాకాల మండలం, పాకాల జడ్పిటిసి నంగా పద్మజా రెడ్డిని శుక్రవారం వారిస్వ గృహానికి వెళ్లి చంద్రగిరి ఎమ్మెల్యే పులివర్తి నాని పరామ ర్శించి,ధైర్యం చెప్పారు.టిడిపి నేత,సీనియర్ నాయకుడు నంగా బాబు రెడ్డితో మాట్లాడి యోగక్షమాలు అడిగి తెలుసుకున్నారు.పార్టీ తరపున,మా నుండి అన్ని విధాల సహాయ సహకారాలు ఉంటాయని,మనో ధైర్యం చెప్పారు.అనంతరం పార్టీ నేతలతో స్థానికంగా మండలంలో జరుగుతున్న స్థితిగతుల గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు.కార్యక్రమంలో టిడిపినాయకులు,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# వెంకటగిరి పట్టణములోని ఎన్.టి.ఆర్ నగర్ టిడ్కో ఇళ్ళ వద్ద ఘనంగా "మన ఇల్లు - మన సంక్రాంతి" సంబరాలు!

ప్రజా భూమి ప్రతినిధి -వెంకటగిరి టౌన్





వెంకటగిరి పట్టణములోని , ఎన్.టి.ఆర్ నగర్ లో టిడ్కో గృహ సముదాయంలో ఘనంగా జరిగిన "మన ఇల్లు - మన సంక్రాంతి" కార్యక్రమంలో పాల్గొన్న శాసనసభ్యులు కురుగొండ్ల రామకృష్ణ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంప్రదాయబద్ధంగా భోగి మంటలు వెలిగించి వేడుకలను ప్రారంభించారు. అనంతరం లబ్ధిదారులతో మమేకమై, ముగ్గుల పోటీల్లో గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. సొంత ఇంటి కల నెరవేరిన ఆనందంలో, ప్రజలందరూ కుటుంబ సమేతంగా పండుగను జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని ఎమ్మెల్యే తెలిపారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారికి ఎస్సై మల్లికార్జున్ హెచ్చరిక

ప్రజాభూమి ప్రతినిధి - వరదయ్యపాలెం



సంతోషకరమైన పండుగలు కుటుంబాలలో విషాదకరం కాకూడదు అనేదే పోలీసు శాఖ బాధ్యతాయుతమైన ఉద్దేశం. సకుటుంబంగా సంతోషాలతో జరుపుకునే సంక్రాంతి పండుగ.. పండగ ముసుగులో కొంత మంది వివిధ రకాల వ్యసనాలతో జూదాలు, కోడిపందాలు, బైక్ రైడింగ్ లు, బలికాకుండా సుఖ సంతోషాలతో సుఖప్రదమైన పండుగను జరుపుకోవాలని ప్రజలకు పోలీసు శాఖ విజ్ఞప్తి చేస్తుంది అని తెలిపారు. వరదయ్యపాలెం ఎస్సై మల్లికార్జున్ ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తిరుపతి జిల్లా ఎస్పీ ఆదేశాలతో పుత్తూరు డిఎస్పి పర్యవేక్షణలో సత్యవేడు సిఐ మురళి, ఆధ్వర్యంలో సంక్రాంతి పండుగ సందర్భంగా గట్టి నిఘా ఏర్పాటు చేశామని ప్రజల ధన, మాన, ప్రాణాల సంరక్షణ పోలీసు శాఖ మొదటి కర్తవ్యం. కాబట్టి ప్రజలు కూడా అర్థం చేసుకొని తెలుగువారి సంస్కృతి సాంప్రదాయాలతో జరుపుకునే పెద్ద పండుగ అయిన సంక్రాంతి పండుగ కుటుంబ సమేతంగా బంధువులతో కలిసి సుఖ సంతోషాలతో భక్తిశ్రద్ధలతో సాంప్రదాయ బద్ధంగా ఉత్సాహంగా ఉల్లాసంగా జరుపుకునే ఈ పండుగలు భవిష్యత్తు తరాలకు సూచికల్లాగా, వారసత్వ సంపదగా..విలువలతో కూడిన జీవన విధానాన్ని సూచించేలా ఉండాలే కాని పండగ ముసుగులో వ్యసనపరులు కోడి పందాలు, జూదాలు ఆడి కుటుంబాలను పండగపూట ఆర్థిక ఊబిలో కూలికుపోయేలాగా ప్రవర్తించవద్దని హెచ్చరిస్తున్నాం. చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని తెలిపారు...

# నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాభూమిప్రతినిధి - నగరి

మున్సిపల్ పరిధి నత్తం, రాజీవ్‌నగర్ పరిధిలో గల సబ్‌స్టేషన్ల నిర్వహణ నిమిత్తం నగరి పట్టణం, రూరల్ మండల ప్రాంతాల్లో శనివారం ఉదయం 9 గంటల నుండి 1.00 గంట వరకు విద్యుత్ కోత విధిస్తున్నట్లు ఏడీ ప్రభాకర్ తెలిపారు. అంతరాయాన్ని దృష్టిలో ఉంచుకొని వినియోగదారులు ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని విద్యుత్ శాఖకు సహకారం అందించాలని కోరారు.

# తిరుచానూరులో మద్యం మోత

- -ప్రిన్స్ రెస్టారెంట్ అండ్ బార్ పై రూరల్ ఎక్సైజ్ నిఘా ఎక్కడ?
- -ఉదయం 5 గంటల నుంచే మద్యం విక్రయం
- -ఒక్కో బాటిల్ పై 20 రూపాయిలు దండుకోవడం

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు






పవిత్ర పుణ్యక్షత్రం తిరుచానూరులో మద్యం విక్రయాలు హద్దులు దాటుతున్నాయి. తిరుచానూరు నుండి తిరుపతికి వెళ్లే ప్రధాన రహదారిలో ఫ్లై ఓవర్ దాటిన వెంటనే ఎడమ వైపు, పెట్రోల్ బంక్ ఎదురుగా ఇటీవల నెలల క్రితమే ప్రారంభమైన ప్రిన్స్ రెస్టారెంట్ అండ్ బార్ లో నిబంధనలకు విరుద్ధంగా మద్యం విచ్చలవిడిగా విక్రయిస్తున్నారు. ప్రభుత్వ నిర్ణయించిన ధరలకు మించి ఒక్కో బాటిల్‌పై రూ.20 వరకు అధికంగా వసూలు చేస్తూ..ఉదయం 5 గంటల నుంచే మద్యం అమ్మకాలు జరుపుతున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడిగితే "మేము ఇవ్వాల్సిన వాళ్లకే ముడుపులు ఇస్తున్నాం" అంటూ నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అక్రమాల పై రూరల్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్ సీఐని ప్రజాభూమి రిపోర్టర్ ఫోన్ ద్వారా సంప్రదించగా 'సరే' అని చెప్పినప్పటికీ ఆ తర్వాత ఎలాంటి చర్యలు కనిపించలేదు. వాట్సాప్ ద్వారా వీడియో ఆధారాలు పంపినా స్పందన లేదన్న ఆరోపణలు అధికారుల నిర్లక్ష్యన్ని స్పష్టంగా చూపిస్తున్నాయి. పుణ్య క్షత్ర పరిసరాల్లో ఇలాంటి అక్రమ మద్యం విక్రయాలు కొనసాగితే భక్తుల మనోభావాలు దెబ్బతినడంతో పాటు శాంతి భద్రతలకు ముప్పుగా మారే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ షాప్ వెనుక ఎవరి అండదండలు ఉన్నాయన్న అనుమానాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా అధికారులు, ఎక్సైజ్ ఉన్నతాధికారులు స్పందించి ప్రిన్స్ రెస్టారెంట్ అండ్ బార్ పై తక్షణమే తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు, భక్తులు డిమాండ్ చేస్తున్నారు...

# రాఘువారిపాలెం ప్రాథమిక పాఠశాలలో ముందస్తు పండగ వాతావరణం

## సంక్రాంతి,భోగి సంబరాలు విద్యార్థుల ఉత్సాహం

ప్రజాభూమి ప్రతినిధి - చిట్టమూరు



తిరుపతి జిల్లా చిట్టమూరు మండలం ఆరూరు పంచాయతీ రాఘువారిపాలెం గ్రామంలోని మండల ప్రజా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో పండుగ వాతావరణం అలరించింది. సంక్రాంతి, భోగి సంబరాలను ముందుగానే విద్యార్థులు ఉత్సాహంగా జరుపుకున్నారు.ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు వేణు, మహిళ ఉపాధ్యాయులు రుతుగ్రేసి ఆధ్వర్యంలో విద్యార్థులు రంగురంగుల ముగ్గులు వేసి పాఠశాల ఆవరణను అందంగా తీర్చిదిద్దారు. భోగిమంటలు వెలిగించి పండుగ ఉత్సాహాన్ని ప్రతిబింబించారు.పిల్లలు సంప్రదాయ ఆటలు, పాటలతో ఆనందాన్ని పంచుకున్నారు. ఉపాధ్యాయులు పండుగల విశిష్టతను విద్యార్థులకు సవివరంగా వివరించారు.సంక్రాంతి పంట పండుగగా,భోగి పాతదాన్ని వదిలి కొత్తదాన్ని ఆహ్వానించే పండుగగా వివరించారు.విద్యార్థులు ఆసక్తిగా వినిపిస్తూ పండుగల అర్థాన్ని గ్రహించారు.పాఠశాల ఆవరణలో పిల్లల ఉత్సాహం, నవ్వులు, పాటలు ప్రతిధ్వనించాయి.ఉపాధ్యాయులు పిల్లలకు సంప్రదాయ విలువలను చేరవేయడం లక్ష్యంగా పెట్టుకున్నారు.పండుగల ద్వారా ఐక్యత,ఆనందం,సాంప్రదాయం పట్ల గౌరవం పెరుగుతుందని చెప్పారు.విద్యార్థులు ముగ్గుల పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. భోగిమంటల చుట్టూ పిల్లలు పాటలు పాడుతూ ఆనందించారు.పాఠశాల వాతావరణం పండుగ రంగులతో కళకళలాడింది.ఉపాధ్యాయులు పిల్లలకు పండుగల వెనుక ఉన్న ఆధ్యాత్మికతను వివరించారు.విద్యార్థులు పండుగలలో భాగస్వామ్యం కావడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.గ్రామ ప్రజలు కూడా పిల్లల ఉత్సాహాన్ని చూసి సంతోషం వ్యక్తం చేశారు.పాఠశాలలో పండుగ జరుపుకోవడం పిల్లలకు మరపురాని అనుభూతిగా నిలిచింది

# సంక్రాంతి పండగ శతకోటి సంబరాల సాంస్కృతిక సమ్మేళనం


ప్రజాభూమి ప్రతినిధి - తొట్టంబేడు



ఈ సంక్రాంతి ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని కోరుకుంటూ ఉన్నట్లు ఉన్నత పాఠశాల, చియ్యవరం ప్రధానోపాధ్యాయురాలు సుమతి తెలిపారు. రేపటి నుంచి సంక్రాంతి సెలవులు సందర్భంగా ముందస్తుగా ఆదర్శ ప్రాథమిక పాఠశాల చియ్యవరం నందు అంగన్వాడీ కేంద్రం, ఆదర్శ ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల చియ్యవరం ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు ,ఆయా సిబ్బంది, మధ్యాహ్న భోజన సిబ్బంది అందరూ కలిసి సమైక్యంగా భోగి మంటలు వేసి, గొబ్బెమ్మ పాటలతో విద్యార్థినీ విద్యార్థులతో చేసిన సందడి సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ఉంది. తదనంతరం అందరికీ స్వీట్లు, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవేంద్ర పెరిమిడి, విశ్రాంత ఉపాధ్యాయులు లక్ష్మప్రసాద్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గౌతమ్, చంద్రశేఖర్, యాదగిరి, యశోద, ఢిల్లీ రాణి, సురేంద్రబాబు, రాంబత్తయ్య, సుహాసిని, గంగారావు, రాజేంద్రప్రసాద్, సుబ్రహ్మణ్యం అంగన్వాడి ఉపాధ్యాయులు సుజాత, మధ్యాహ్న భోజన పథకం సిబ్బంది రమణమ్మ, ఆయాలు వీరమ్మ, రాములమ్మ, సుజాత, తదితరులు పాల్గొన్నారు...

# రైల్వే ట్రాక్ పై మృతి చెందిన భరత్ కుమార్

ప్రజాభూమి ప్రతినిధి - శ్రీకాళహస్తి రూరల్



తిరుపతి జిల్లా శ్రీకాళహస్తి మండలం చల్లపాలెం గ్రామానికి చెందినటువంటి భవకుమార్ తొన్నాటి 35 సం. వ్యక్తి రైల్వే ట్రాక్ పై మృతి చెందడం జరిగింది. కారణాల తెలియాల్సి ఉంది...

# ప్రజాభూమి

జనరల్

శనివారం, జనవరి 10, 2026






## పర్యాటక శాఖ అభివృద్ధికి నిరంతర కృషి

### లేపాక్షి హరిత రెస్టారెంట్లో పది అదనపు గదులకు ప్రతిపాదనలు

### రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్ప

ప్రజాభూమి, లేపాక్షి:

రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధికి నిరంతరం సమైక్యంగా కృషి చేద్దామని విజయవాడలో జరిగిన సమావేశంలో టూరిజం శాఖ మేనేజింగ్ డైరెక్టర్ అమ్రా పాలి, చైర్మన్ నూకల బాలాజీలు తీర్మానించారు. విజయవాడ టూరిజం శాఖ కార్యాలయంలో రాష్ట్ర పర్యాటకం అభివృద్ధిపై డైరెక్టర్ల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా మొదటి సమావేశానికి హాజరైన రాష్ట్ర టూరిజం శాఖ డైరెక్టర్ జయప్పను డైరెక్టర్లు ఘనంగా సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రాష్ట్రంలో పర్యాటకం అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నాయన్నారు. పర్యాటక ప్రాంతాలను మరింత అభివృద్ధి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. పర్యాటకులను ఆకర్షించే విధంగా పర్యాటక కేంద్రాలను తీర్చిదిద్దుదామన్నారు. పర్యాటక కేంద్రాల్లో అభివృద్ధికి అవసరమైన సూచనలు, సలహాలను అందజేయాలని డైరెక్టర్లను కోరారు. అందుకు డైరెక్టర్ జయప్ప మాట్లాడుతూ, పర్యాటక క్షేత్రమైన లేపాక్షికి పర్యాటకుల తాకిడి అధికంగా ఉందన్నారు. పర్యాటక వసతి గృహంలో గదులు తక్కువగా ఉన్నాయి అన్నారు. మరో 10 అదనపు గదుల అవసరం ఉందన్నారు. అదనపు గదుల నిర్మాణానికి స్థలం కూడా ఉందని వారికి తెలిపారు. అందుకు అవసరమైన చర్యలను చేపట్టాలని డైరెక్టర్ జయప్ప కోరగా అందుకు స్పందించిన ఎండి ఆమ్రపాలి మాట్లాడుతూ, త్వరలోనే లేపాక్షిలో మరో 10 అదనపు గదుల నిర్మాణానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి నిధులను కూడా మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. పర్యాటక శాఖ పై డైరెక్టర్లు పర్యవేక్షణ అవసరమని తెలిపారు. కార్యక్రమంలో టూరిజం శాఖ డైరెక్టర్లు, అధికారులు పాల్గొన్నారు.

## రిషి విద్యాలయంలో ముందస్తు సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమి, ధర్మవరం




ధర్మవరం పట్టణంలోని రిషి విద్యాలయలో ముందస్తుగా సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంప్రదాయ పద్ధతిలో భోగి మంటలు వేయడం, పాలు పొంగించడం వంటి కార్యక్రమాలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో నిర్వహించారు. చిన్నపిల్లలకు భోగి పండ్లు వేయడం ద్వారా పండుగ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ప్రజల కోసం రంగోలి పోటీలు, విద్యార్థుల కోసం గాలిపటాల పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా హాజరైన ప్రేరణాత్మక వక్త కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ఇచ్చిన ప్రేరణాత్మక ప్రసంగం అందరినీ ఉత్తేజపరిచింది. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సంక్రాంతి నృత్యాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా విద్యార్థులు, ఉపాధ్యాయులు మరియు తల్లిదండ్రులందరికీ భోజన ఏర్పాట్లు చేయగా, అందరూ కలిసి ఆనందంగా భోజనం చేశారు. ఈ వేడుకలను వీక్షించిన తల్లిదండ్రులు ఎంతో ఆనందం వ్యక్తం చేస్తూ పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న డీన్ భాస్కర్ రెడ్డి, సీఏఓ రవీంద్ర, ప్రిన్సిపాల్ కరణ్ స్వరూప సింగ్, వైస్ ప్రిన్సిపాల్ కల్యాణి, ఏఓ రంగారెడ్డి విద్యార్థులు, సిబ్బంది, తల్లిదండ్రులందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. సంప్రదాయం, సంస్కృతి, ఆనందాన్ని ఏకం చేసిన ఈ సంక్రాంతి వేడుకలు అందరికీ మధుర జ్ఞాపకంగా నిలిచాయి.

## జనవరి 18న జరిగే చలో కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి. పెద్దయ్య

ప్రజాభూమి పుట్లూరు

సిపిఐ 100 సంవత్సరాల వేడుకలు సందర్భంగా జనవరి 18న చలో ఖమ్మం కార్యక్రమాన్ని జయప్రదం చేయాలనికోరుతూ జీపు జాతర కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు డి పెద్దవి మాట్లాడుతూ!ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా జనవరి 9 నుండి 11 వరకు సాంస్కృతిక జీపు జాతర నుకామ్రేడ్ డి జగదీష్ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులుశుక్రవారంఉదయం 9:30 గంటలకు అనంతపురం నగరంలో ప్రారంభించదంజరిగినది.ఈ కార్యక్రమం అనంతపురం నుండి బయలుదేరిబుక్కరాయసముద్రంఉదయం 11:30 గంటలకు,నార్పలమధ్యాహ్నం 1:00 గంటలకుమధ్యాహ్నం భోజనం నార్పలనాయన పల్లి క్రాస్మధ్యాహ్నం 3:00 గంటలకు పుట్లూరు మండలంలోని ఏ కొండాపురం గ్రామానికి సాయంత్రం 5, గంటలకు రావడం జరిగినది. కొండాపురం గ్రామంలోని నాలుగు రోడ్ల కూడలిలో జీప్ జాతర బృందం పాటలు కమ్యూనిస్టు పార్టీ వీరుల గురించి కమ్యూనిస్టు పార్టీ గురించి పాటల రూపంలో పాడుతూ! ఈనెల 18వ తేదీన తెలంగాణ రాష్ట్రంలోని ఖమ్మం జిల్లాలో 5 లక్షల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని ఖమ్మం బహిరంగ సభకు ప్రత్యేక రైళ్లు ధర్మవరం నుంచి ఒకటి, గుంతకల్ నుంచి ఒక రైలు, అనంతపురం జిల్లాకు ఏర్పాటు చేయడం జరిగినది, కావున ఈ సభకు సిపిఐ పార్టీ సానుభూతిపరులు, రైతులు, వ్యవసాయ కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి, జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, G, ప్రేమ్ కుమార్, కుళ్లాయప్ప, కళాకారులు, గిరి, వెంకట్రాముడు, మండల సహాయ కార్యదర్శి, బాలు, ఓబుళపతి, పెద్దన్న, వెంకటనారాయణ, నడిపి నారాయణ, సత్య, పెద్ద బాలనాగన్న, గుర్రప్ప, నారాయణ, తదితరులు పాల్గొన్నారు.




## నేడు గజ లక్ష్మి అలంకారంలో శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి

ప్రజాభూమి, వేంపల్లె



స్థానిక పట్టణం నందు గల మెయిన్ బజార్ లో వెలసియున్న శ్రీ లక్ష్మీ వృషభాచలేశ్వర స్వామి దేవస్థానము నందు ధనుర్మాసం నాలుగవ శనివారం పురస్కరించుకొని దేవస్థానం ముఖ్య అర్చకులు హరి ప్రవీణ్ ఆధ్వర్యంలో శ్రీ స్వామివారికి తామర పుష్పాలతో లక్ష అర్చన పూజా కార్యక్రమం మహిళలచే సామూహికముగా నేడు ఉదయం 05 గంటల నుండి 6 గంటల వరకు నిర్వహించబడును. తదుపరి ఉదయం 6 గంటల నుండి ధనుర్మాస పూజకార్యక్రమము లు యధావిధిగా నిర్వహించబడునని, శ్రీ స్వామి వారు గజ లక్ష్మి అలంకారంలో భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు. సదరు లక్షార్చన పూజా కార్యక్రమం నందు మహిళలంతా పాల్గొని శ్రీ స్వామివారి కృపాకటాక్షము లు పొందవలసినదిగా దేవస్థానం కార్యనిర్వహణాధికారి కే.సుభాష్, దేవస్థానం చైర్మన్ పివి.రమణ లు తెలిపారు.



## భారతీయ జనతా పార్టీ జండాను తొలగించిన వారిపై చర్యలు తీసుకోవాలి: బిజెపి నాయకులు

ప్రజాభూమి,పులివెందుల

పులివెందుల పూలంగళ్ల సర్కిల్ సమీపంలో ఉన్న శ్రీకృష్ణదేవరాయల వారి విగ్రహం పక్కన ఆవిష్కరించబడిన భారతీయ జనతా పార్టీ జెండాను దురుద్దేశ పూర్వకంగా తొలగించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి వంగల శశిభూషణ్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జెండాను తొలగించిన వారిపై రెండు రోజుల్లో చర్యలు తీసుకొని లేని పక్షంలో బి.జె.పి నిరసన కార్యక్రమాలు చేపడుతామని ఆయన అన్నారు . బిజెపి జెండాల జోలికొస్తే ఖబడ్దార్ ఎవరైనా ఎంతటి వారైనా బుద్ధి చెప్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ దాసరి భాను ప్రకాష్, పులివెందుల మండల అధ్యక్షులు వై. నవీన్, ఎస్సీ మోర్చా జిల్లా అధ్య క్షులు కోడి మూర్తి శ్రీరాములు, ఎస్టి మోర్చా జిల్లా అధ్యక్షులు అనిల్ కుమార్ , విష్ణు, రాజశేఖర్, తిరుపాల్, ఉపేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డుకు అడ్డంగా సిమెంటు తొట్టి సమస్యను పరిష్కరింపజేసిన వైయస్ మనోహర్ రెడ్డి

ప్రజాభూమి,పులివెందుల టౌన్



పులివెందుల పట్టణంలోని అంబక పల్లె రోడ్డు ఆంధ్ర ప్రగతిగ్రామీణ బ్యాంక్ సమీప సందులో ఎరువుల దుకాణానికి సంబంధించిన గోదాములు ఉండడం తో అక్కడికి లోడు లారీలు రావడం తో డ్రైనేజీ పై ఉన్న మూతలు పగిలిపోతున్నాయని ఆ ఏరియా ప్రజలు లారీలు రాకుండా రోడ్డుకు అడ్డంగా సిమెంట్ తొట్టిని ఏర్పాటు చేశారు. ఈ విషయాన్ని ఆ ప్రాంత ప్రజలు మున్సిపల్ వైకాపా ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వర ప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్ ల దృష్టికి తేవడంతో వారు శుక్రవారం అక్కడికి వెళ్లి, ఎరువుల దుకాణ యజమానులను, గుజిలీ షాపు యజమానాలను పిలిపించి ఇకమీదట డ్రైనేజీ బిళ్ళలు పగిలి పోతే మీరే సొంత డబ్బులతో వేయించాలని వారికి తెలిపారు. లారీలు వెళ్లేటప్పుడు డ్రైనేజీ మూతల మీద వెళ్లకుండా నిదానంగా చూసుకుంటూ వెళ్లాలని తెలిపారు. దీంతో ఆ ఏరియా ప్రజలతో మాట్లాడి అక్కడ ఉన్న తొట్టిని పక్కకు తీసివేయిం చి సమస్యను పరిష్కరింపజేశారు.ఈ కార్యక్రమం లో వైకాపా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం లేని విద్య వ్యర్థం.. విలువలతో కూడిన విద్య అవసరం

డీఎస్పీ మురళి నాయక్

ప్రజాభూమి,పులివెందుల టౌన్



లక్ష్యం లేని విద్య వ్యర్థమని,విలువలతో కూడిన చదువు అవసరమని డిఎస్పి మురళి నాయక్ అన్నారు. శుక్రవారంపట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శ్రీనివాసులు అధ్యక్ష తన కళాశాల వార్షికోత్సవ వేడుక, సీనియ ర్ విద్యార్థుల వీడ్కోలు సమావేశాన్ని ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డి. ఎస్. పి మురళి నాయక్ హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి మంచి ఉన్నత స్థానాలను పొందాలని ఆయన ఆకాంక్షించారు. సమాజంలో మోసాలు ఎక్కువగా జరుగుతున్నా యని విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని వారికి సూచించారు. బాల నారాయణ మాట్లాడుతూ గురువుల సేవలు ఉపయోగించుకొని మంచి స్థాయి ని పొందాలని సూచించారు అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి ఈ కార్యక్రమంలో అధ్యాపకులు అనిత, నాగేంద్రమ్మ, షీలా రోజ్ రామచంద్రారెడ్డి, రామయ్య, దస్తగిరి,సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాంప్రదాయ దుస్తులతో ముందస్తు సంక్రాంతి సంబరాలు

### గాలిపటాలు ఎగిరేసి ఉత్సాహంగా జరుపుకున్న విద్యార్థులు

ప్రజాభూమి,పులివెందుల టౌన్

పట్టణంలోని వికాస్ పాఠశాలలో ముందస్తు సంక్రాం తి సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ రవికుమార్ రెడ్డి ఉపాధ్యాయులతో కలిసి సంప్రదాయ దుస్తులు ధరించి విద్యార్థులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సంద ర్భంగా మన తెలుగు సంస్కృతి సంప్రదాయం గురించి చక్కగా వివరించారు. చిన్నారులకు భోగిపండ్లు వేసి ఆశీర్వదించి బాలికలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం బోగి మంటలు వేసి గాలిపటాలు ఎగుర వేసి ఉత్సాహంగా జరుపుకున్నారు. విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమంలు అందరిని అలరించాయి .



## ముద్దనూరులో రైలు స్టాపింగ్ కు అనుమతులకు కృషిచేసిన ఎంపీకి కృతజ్ఞతలు

ప్రజాభూమి,పులివెందుల



మచిలీపట్నం- ధర్మవరం ఎక్స్ప్రెస్ రైలు ముద్దనూ రులో స్టాపింగ్ కు ఈనెల 11 నుండి అనుమతులు మంజూరుకు కృషిచేసిన ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డికి వైకాపా రాష్ట్ర దూదేకుల సంఘ అధ్యక్షుడు ఓతురు రసూల్, వైకాపా చేనేత ప్రధాన కార్యదర్శి ఈశ్వరయ్య లు ప్రజల తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ మచిలీపట్నం-ధర్మవరం ఎక్స్ప్రెస్ రైలు ముద్దనూరులో నిలిపేందుకు గత నెలలో ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతి పత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇందుకు స్పందించిన రైల్వే శాఖ మంత్రి ముద్దనూరు స్టేషన్లో స్టాపింగ్ సౌకర్యం కల్పిస్తూ కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖ అనుమతులు మంజూ రు చేయడం హర్షణీయమన్నారు. ఈ సందర్భంగా ముద్దనూరు పులివెందుల ప్రజలతోపాటు వైకాపా నాయకులు వైఎస్ అవినాష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.

## శిల్పారామంలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

### 2026 జనవరి 11 నుంచి 16 వరకు సాంస్కృతిక కార్యక్రమాల సందడి

ప్రజాభూమి ప్రతినిధి - తిరుచానూరు




తిరుపతి శిల్పారామంలో సంక్రాంతి సంబరాలు 2026ను ఘనంగా నిర్వహించనున్నట్లు శిల్పారామం, తిరుపతి పరిపాలనాధికారి సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా తిరుపతి ప్రజలందరికీ ముందస్తుగా సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేశారు. జనవరి 11 నుంచి 16 వరకు జరిగే ఈ వేడుకల్లో భాగంగా జనవరి 11న ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు రంగోలి ముగ్గుల పోటీలు నిర్వహించనున్నట్లు, పోటీల్లో పాల్గొనేవారు అవసరమైన సామగ్రిని స్వయంగా తీసుకురావాలని వివరాలకు 8886652044 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. అదే రోజు సాయంత్రం 5.30 నుంచి 7 గంటల వరకు తమిళనాడు కుంభకోణానికి చెందిన డా. వి. విజయమాలతి ఆధ్వర్యంలో శ్రీ అభినయ కళై కుజుమమ్ బృందం చేత భరతనాట్యం, అనంతరం సాయంత్రం 7 నుంచి 8.30 గంటల వరకు తిరుపతికి చెందిన విన్నార్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ డిజైనింగ్ ఆధ్వర్యంలో సంప్రదాయ ఫ్యాషన్ షో నిర్వహించనున్నారు. జనవరి 14 భోగి సందర్భంగా తిరుపతికి చెందిన శ్రీ నటరాజ డాన్స్ అకాడమీకి చెందిన తలారి రోజశ్రీ బృందం చేత కూచిపూడి నృత్య ప్రదర్శన, జనవరి 15 సంక్రాంతి రోజున కోటి ఈవెంట్స్ ఐకాన్స్, తిరుపతి ఆధ్వర్యంలో పాశ్చాత్య, శాస్త్రీయ నృత్యాలు మరియు సంగీత కార్యక్రమాలు, జనవరి 16 కనుమ రోజున తిరుపతికి చెందిన శ్రీ లలితాంబిక నృత్యాలయంకి చెందిన కె.వాణీ చంద్ర బృందం చేత భరతనాట్యం నృత్య ప్రదర్శన జరుగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో పరిపాలనాధికారి సుధాకర్, సాంస్కృతిక కార్యక్రమాల పరిపాలనాధికారి ఖాదర్ వలి, జియో ఈవెంట్స్ సందీప్, విన్నర్ ఫ్యాషన్ డిజైనర్ కాలేజ్ వెంకటేశ్వర రెడ్డి, రాధ కృష్ణ, పప్పీ తదితరులు పాల్గొనగా..మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ సంక్రాంతి సంబరాలను తిరుపతి ప్రజలు శిల్పారామాన్ని సందర్శించి ఆస్వాదించాలని ఆయన కోరారు.

## బద్వేలులో ప్రెస్ క్లబ్ ఏర్పాటుకు స్థలం మంజూరు చేయాలని కోరుతూ ఆర్డీఓ కు ఏపీఎంఎఫ్ వినతి

ప్రజాభూమి పోరుమామిళ్ల :



ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ బద్వేల్ నియోజకవర్గం అధ్యక్షులు ఆవుల కృష్ణ కిషోర్ ఆధ్వర్యంలో జర్నలిస్ట్ యూనియన్ నాయకులు బద్వేల్ లో ప్రెస్ క్లబ్ కోసం స్థలాన్ని మంజూరు చేయాలని కోరు తూ స్థానిక కార్యాలయంలో ఆర్డిఓ చంద్రమోహన్ కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భం గా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ నిత్యం సమాజంలో ప్రజా సమస్యలపై పోరాడుతున్న జర్నలిస్టులకు బద్వేల్ లో కనీసం ప్రెస్ క్లబ్ కూడా లేకపోవడంతో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టులు ఇబ్బందులు పడుతున్నారని ఆర్డీవో దృష్టికి తీసుకెళ్లారు. వార్తా సేకరణల కోసం అనేక అవస్థలు పడుతున్న జర్నలిస్టులకు ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేయాలని ఇప్పటికే అనేక దఫాలుగా అధికారులకు విన్నవించి ఉన్నామని తెలిపారు. ఆ మేరకు స్పందించిన ఆర్డిఓ చంద్రమోహన్ బద్వేల్ లో ప్రెస్ క్లబ్ ఏర్పాటు కోసం స్థలాన్ని తప్పనిసరిగా మంజూరు చేస్తామని ఏపీ ఎంఎఫ్ నాయకులకు హామీ ఇచ్చారు. ఆమేరకు ప్రెస్ క్లబ్ ను ఏర్పాటు చేసుకోవడానికి భవనం నిర్మాణం కోసం నిధులను కూడా సమకూర్చుకోవాలని అప్పుడే బద్వేల్లో ప్రెస్ క్లబ్ ఏర్పడి జర్నలిస్టులకు అన్ని విధాలుగా అనుకూలంగా ఉంటుందని సూచించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ఉపాధ్యక్షులు దేవిరెడ్డి వెంకట సురేష్ బాబు, ప్రధాన కార్యదర్శి ఉప్పలపాటి రఘు రాములు, వర్కింగ్ సెక్రటరీ సురేష్ బాబు, సహాయ కార్యదర్శి ఏ. కిషోర్, ఎగ్జిక్యూటివ్ మెంబర్లు రహీమ్, రవికుమార్, చాంద్ బాషా, చీదెళ్ల వెంకటసుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూలకుంటలో సంక్రాంతి సంబరాలు

### -92 మంది మహిళల ముగ్గులతో గ్రామమే రంగుల వేదిక



ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం రూరల్ మండల పరిధిలోని పూలకుంటలో శుక్రవారం సంక్రాంతి రంగులతో కళా వేదికగా మారింది. హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ సేవా స్ఫూర్తితో, గ్రామ సర్పంచ్ మంజునాథ్ సౌజన్యంతో స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ అవరణంలో నిర్వహించిన సంక్రాంతి ముగ్గు ల పోటీలు అట్టహాసంగా సాగాయి. ఈ పోటీల్లో 92 మంది మహిళలు, బాలికలు పాల్గొని తమ ప్రతిభతో వేసిన రంగురంగుల ముగ్గులు అందరినీ కనువిందు చేశాయి. దీంతో గ్రామమంతా సంక్రాంతి సంబరాలతో కళాత్మకంగా మెరిసింది. మహిళలు వేసిన ముగ్గులను న్యాయ నిర్ణేతలు జయశ్రీ, సవిత, సరస్వతి, విజయలక్ష్మి, పద్మ, వాణి లు ముగ్గులను క్షుణ్ణంగా పరిశీలించి విజేతలను ఎంపిక చేశారు. ప్రధమ బహుమతి ప్రత్యక్ష, ద్వితీయ బహుమతి మైత్రి, తృతీయ బహుమతి హారికలను ఎంపిక చేశారు. వీరికి నగదు బహుమతితో పాటు జ్ఞాపికలను అందించారు. వీరితో పాటు పోటీల్లో పాల్గొన్న 10 మంది మహిళలకు నూతన చీరలు, మరికొందరికి హాట్ బాక్సులు అందజేశారు. ఎమ్మెల్యే బాలకృష్ణ వ్యక్తి కార్యదర్శి డాక్టర్ సురేంద్ర రంగు రంగుల ముగ్గులను తిలకించి విజేతలకు బహుమతులు అందజేసి, సర్పంచ్ మంజునాథ్ ను అభినందించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని నిర్వహించిన సర్పంచ్ మంజూనాథ్ మాట్లాడుతూ, సంక్రాంతి మన సంస్కృతికి ప్రతీక. మహిళల్లో దాగి ఉన్న కళా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు ఈ ముగ్గుల పోటీలు నిర్వహించామన్నారు. అదే విధంగా అందరికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ముగ్గుల పోటీలు ఏర్పాటు చేసి తమను ఉత్సాహపరిచిన సర్పంచ్ మంజునాథ్ కు మహిళలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్య క్రమంలో మార్కెట్ యార్డు చైర్మెన్ అశ్వర్థ నారాయణ రెడ్డి, టిడిపి మండల కన్వీనర్ రాము, న్యాయవాది శివ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at sri lakshmi narasimha artprinters, H.NO. 28-5-257,housing board colony, Anantapur-515001, Andhra Pradesh.and Published from H.NO. 28-5-257,housing board colony, ANANTAPUR-515001, Andhra Pradesh. Editor : A.RAMAMOHANREDDY.RNI NO:APTEL/2023/90641, Cell: 9502116677

ప్రజాభూమి

జనరల్ 13

శుక్రవారం 28, నవంబర్ 2025





# మల్లికార్జున స్వామి ఆలయంలో విశేష పూజలు

ప్రజాభూమిప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి స్థానిక శ్రీ శోభనాచల గట్టుపై గల స్వయంభు బ్రహ్మసూత్ర సహిత శ్రీ దుర్గా పార్వతీ సమేత మల్లికార్జున స్వామి వారి ఆలయంలో పుష్యమాసం కృష్ణ పక్షం సప్తమి సందర్భంగా గురువారం ఉదయం మహాన్యాస పూర్వక ఏకవారాభిషేకం, పంచామృత ఫలాభిషేకం, స్నపన, అలంకరణ, సహస్రనామార్చన, అష్టోత్తర శతనామావళి వంటి పూజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అలాగే వరాహ పుష్కరణి సమీపంలోని స్వయంభు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో లలితా సహస్రనామం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి పూజలు జరిపి, అనంతరం ఆలయ అర్చకులు దేవులపల్లి శ్రీనివాసమూర్తి నీరాజనం, మంత్రపుష్పం, తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ పూజా కార్యక్రమాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారని ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు.

# కేంద్ర పథకాలపై ప్రజల్లో అవగాహన కలిగించాలి

## బ్యాంకర్లకు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచన



ప్రజాభూమి ప్రతినిధి - ఏలూరు

ఇతర జిల్లాలతో పోల్చితే ఏలూరు జిల్లాలో వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉందని, పంటల బీమా ప్రీమియం కూడా ఎక్కువగా ఉందని, తగ్గించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ బ్యాంకర్లకు సూచించారు. శుక్రవారం జిల్లా కలెక్టరేట్ లోని గౌతమి సమావేశ మందిరంలో జరిగిన బ్యాంకర్ల (ాణవీ) సమీక్ష సమావేశంలో ఎంపీ పాల్గొన్నారు. వ్యవసాయ రుణాలు, ఎమ్ఎస్ఎమ్ఈ, పీఎం స్వానిధి లాంటి రుణాల అమలు తీరుపై బ్యాంకర్లను అడిగి తీసుకున్నారు. ప్రాథమిక రంగానికి రుణాల వితరణ, ఎంఎస్ఎంఈలకు ఆర్థిక సహకారం, వార్షిక రుణ ప్రణాళికలపై బ్యాంకుల ప్రతినిధులు ఎంపీ, ఎమ్మెల్యేలకు నివేదికను అందజేశారు. 2025-26 సంవత్సరానికి జిల్లాలో బ్యాంకులకు నిర్దేశించబడిన వార్షిక రుణ ప్రణాళిక మొత్తం రూ. 21,261 కోట్లుగా నివేదికలో పేర్కొన్నారు. ఇందులో వ్యవసాయ రుణాలకు కేటాయింపు రూ. 13,845 కోట్లు. మొత్తం ప్రణాళిక వ్యయంలో ఇది 65.11%. డిసెంబర్, 2025 నాటికి బ్యాంకులు డిఆర్డిఏ పరిధిలోని 15,535 గ్రూపులకు రూ. 1,421.17 కోట్ల రుణ లక్ష్యం నిర్దేశించుకోగా, ఇప్పటివరకూ 13,562 గ్రూపులకు రూ. 1,233.67 కోట్లు ఆర్థిక సహాయం అందించాయి. 2025–26 ఆర్థిక సంవత్సర లక్ష్యంలో ఇది 77.13%. మెప్మా పరిధిలోని 2,050 గ్రూపులకు రూ. 205 కోట్ల లక్ష్యానికి గాను, 1,127 గ్రూపులకు రూ. 134.63 కోట్లు ఆర్థిక సహాయం అందించినట్లు బ్యాంకర్లు తెలియచేశారు. పీఎం సూర్యఘర్ పథకంలో రుణ తిరస్కరణలు ఎక్కువగా ఉండటంపై బ్యాంకుల ప్రతినిధులను ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని ప్రశ్నించారు. పీఎం స్వనిధి పథకం కింద వీధి వ్యాపారులకు ఇచ్చే రుణ పరిమితి పెంచే విషయం పరిశీలించాలని బ్యాంకర్లను ఎంపీ కోరారు. బ్యాంకుల ద్వారా కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలపై ప్రజాప్రతినిధులకు సమాచారం ఇవ్వాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యే చింతమనేని కోరారు. చిన్న, మధ్యతరహా సంస్థలకు రుణ సహాయం అందించేందుకు తెచ్చిన పీఎంఈజీపి వంటి అనేక కేంద్ర పథకాల గురించి ప్రజలకు తెలియని పరిస్థితి ఉందని, వీటిపై ప్రజలకు అవగాహన కలిగేందుకు బ్యాంకుల ప్రతినిధులు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ సూచించారు. ఇతర జిల్లాలతో పోల్చితే ఏలూరు జిల్లాలో వ్యవసాయ రుణాలపై వడ్డీ రేటు ఎక్కువగా ఉందని, పంటల బీమా ప్రీమియం కూడా ఎక్కువగా ఉందని, తగ్గించాలని, బ్యాంకర్లకు సూచించిన ఎంపీ, రుణాల వసూళ్లపై కూడా శ్రద్ధ వహించాలని బ్యాంకుల ప్రతినిధులకు సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో ఎంపీ పుట్టా మహేష్ కుమార్, ఎమ్మెల్యేలు చింతమనేని ప్రభాకర్, ఉంగుటూరు ఎమ్మెల్యే ధర్మరాజు, కలెక్టర్ వెట్రి సెల్వి, బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## సెంట్ థెరిసా మాంటిస్సోరి యు పి పాఠశాలలో అంబరాన్నంటిన సంక్రాంతి సంబరాలు

ప్రజాభూమిప్రతినిధి - బుట్టాయగూడెం



స్థానిక సెంట్ థెరిస్సా మాంటిసోరి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో ఆనం దోత్సాహాల మధ్య విద్యార్థులు, పాఠశాల సిబ్బంది జరుపుకున్న సంక్రాంతి సంబరాలు అంబరాన్నం టాయి. పాఠశాల ప్రిన్సిపాల్ శివ పాల్ నాయక్ ఆధ్వర్యంలో శుక్రవా రం పాఠశాలలో సంక్రాంతి సంబ రాలను జరుపుకున్నారు. సంక్రాంతి పర్వదినాలలో తెలుగుజాతి ఆచరించే సంప్రదాయాలను, ఆచార, వ్యవహారాలను భావితరాలైన పాఠశాల విద్యార్థు లకు పరిచయం చేస్తూ, వివిధ కార్యక్రమాలను నిర్వహించారు. ముందుగా విద్యార్థులు హరిదాసు, గంగిరెద్దులు, తదితర వివిధ వేషధారణతో పాటు విద్యార్థిని విద్యార్థులు భారతీయ సంప్రదాయాన్ని ప్రతిబింబించే విధంగా వస్త్రధార ణతో పలువురిని ఆకర్షించారు. అనంతరం పాఠశాల ఆవరణలో భోగిమంటలు, భోగి పళ్ళు, బొమ్మల కొలువు, పొంగలి తయారీ, సహ పంక్తి భోజనం, తదితర కార్యక్రమాలను విద్యార్థుల భాగస్వామ్యంతో ఉపాధ్యాయ బృందం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రిన్సిపాల్ నాయక్ మాట్లా డుతూ తెలుగుజాతి సంస్కృతి, సంప్రదాయాలు ప్రపంచ స్థాయిలో గుర్తింపు పొందడం తెలుగుజాతికి గర్వకారణం అన్నారు. తెలుగు లోగిళ్ళలో సంక్రాంతి సంబరాలు పాడిపంటలతో, ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాం క్షించారు. విద్యార్థులకు ముగ్గుల పోటీలు, ఆటల పోటీలు, ఫ్యాన్సీ డ్రెస్ పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్ర మంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నూజివీడులో వాహనాల వేలం, మద్యం నిల్వల ధ్వంసం



ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి

నూజివీడు ప్రొహిబిషన్ మరియు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో, ఏలూరు జిల్లా డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఆఫీసర్ అవులయ్య ఆదేశాల మేరకు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ & ఎక్సైజ్ సూపరింటెండెంట్ జి. పాండు రంగారావు సమక్షం లో శుక్రవారం (09-01-2026) వాహనాల వేలం నిర్వ హించారు. మొత్తం ఐదు వాహనాల్లో రెండు వాహనాలు వేలంలో విక్రయించగా, అప్సెట్ ధర రూ.18,500/-కు గాను రూ.19,500/- ఆదాయం లభించింది. అలాగే ఏప్రిల్--అక్టోబర్ 2025 మధ్య కాలానికి సంబంధించిన 347 ఐఎంఎల్ మరియు బీర్ సీసాల మద్యం నిల్వలను నిబంధనల మేరకు ధ్వంసం చేసినట్లు ప్రొహిబిషన్ & ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎ. మస్తానయ్య తెలిపారు.

## యువతను సక్రమమైన మార్గంలో పెడతానికి క్రీడల ప్రాధాన్యత

### శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి


ప్రజాభూమిప్రతినిధి - జీలుగుమిల్లి



యువతను సక్రమమైన మార్గంలో పెడతానికి క్రీడలు దోహదపడతాయని జగదీశ్వరి అన్నారు. పోలవరం నియోజకవర్గం పోలవరం ఆర్ అండ్ ఆర్ పునరావాస గ్రామం చీదూరులో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి ఆధ్వర్యంలో నిర్వహించిన మెగా క్రికెట్ టోర్నమెంట్ లో ఫైనల్ టీం లు శుక్రవారం తలబడ్డాయి. ఫైనల్ లో వాడపల్లి టీం,పెద్దూరు టీంలు మధ్య హోరాహోరీగా జరిగగా వాడపల్లి టీం విజేతగా ,పెద్దూరు టీం రన్నర్ గా నిలిచాయి.ఈ ఫైనల్ మెచ్ ను శాప్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి,ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్ లు వీక్షించి విజతలను అభినందించారు. అనంతరం విజేత వాడపల్లి టీం కు మొదటి బహుమతి 20 వేలు రూపాయలు, రెండో బహుమతి పెద్దూరు కి పదివేల రూపాయలు అందజేశారు..ఈ సందర్భంగా శాప్ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ ఈ మెగా టోర్నమెంట్ లో 20 టీములు పాల్గొన్నాయని అన్ని టీములు మంచి ప్రతిభను కనబరిచాయని అన్నారు. ఓటమి గెలుపుకు తొలిమెట్టని ఈ టోర్నమెంట్లో ఓడిన జట్లు మరో టోర్నమెంట్ లో విజయాలు సాధించేందుకు కృషి చేయాలని అన్నారు. విజేతగా నిలిచిన వాడపల్లి టీం ను రన్నర్ గా నిలిచిన పెద్దూరు టీమ్ ను ఆమె అభినందించారు. ప్రతి సంవత్సరం క్రీడాకారులకు తమ సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ్ నాయక్, చీదూరు సర్పంచ్ విజయలక్ష్మి ,ఉప సర్పంచ్ రామలక్ష్మి, క్రీడాకారులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి ఫలితాల మెరుగుదలకు 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక పరిశీలన

ప్రజాభూమి ప్రతినిధి - ఆగిరిపల్లి



ఆగిరిపల్లి మండల తహసీల్దార్ పి ఎన్ వి ప్రసాద్ ఆగిరిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను శు క్రవారం సందర్శించి, పదవ తర గతి విద్యార్థుల ఫలితాల మెరుగు దల లక్ష్యంగా అమలు చేస్తున్న ఎస్ఎస్సి 100 రోజుల కార్యా రణ ప్రణాళికను పరిశీలించారు. వచ్చే మార్చి 2026లో జరిగే పదవ తరగతి పరీక్షల్లో మెరుగైన ఫలితాలు సాధించేందుకు జిల్లా కలెక్టర్ వెట్రి సెల్వి ఐఏఎస్ ఆదేశాల మేరకు ఈ పాఠశాలకు దత్తతాధికా రిగా మండల రెవెన్యూ అధికారి పి.ఎన్.వి. ప్రసాద్‌ను నియమించినట్లు ఆనంద్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థుల అభ్యాస స్థాయి, బోధనా విధానాలు, ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ--2 ఆనంద్ కుమార్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పులి పుష్పలత పాల్గొన్నారు.

## లింగ నిర్ధారణ నిషేధ చట్టంపై మండల స్థాయి కమిటీ సమావేశం



ప్రజాభూమిప్రతినిధి - ఆగిరిపల్లి

ఆగిరిపల్లి మండల తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం తహసీల్దార్ పి.ఎన్.వి. ప్రసాద్ అధ్యక్షతన లింగ నిర్ధారణ నిషేధ చట్టం--1994పై మండల స్థాయి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ చట్టం గర్భం ధరించే ముందు లేదా గర్భధారణ అనంతరం శిశువు లింగాన్ని తెలుసుకోవడం, వెల్లడించడం పూర్తిగా నిషేధిస్తుందని, లింగ ఆధారిత గర్భస్రావాలను అరికట్టి లింగ నిష్పత్తిని కాపాడడమే దీని ప్రధాన లక్ష్యమని వైద్యులు వివరించారు. గర్భస్థ శిశువులో పుట్టుకతో వచ్చే లోపాలు లేదా జన్యు సమస్యలను గుర్తించేందుకు మాత్రమే వైద్య పరీక్షలకు అనుమతి ఉంటుందని, లింగాన్ని వెల్లడించడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. లింగ ఎంపిక కోసం వైద్య పద్ధతుల దుర్వినియోగాన్ని అడ్డుకోవడమే ఈ చట్ట ఉద్దేశమని తహసీల్దార్ తెలిపారు. జన్యు సలహా కేంద్రాలు, ప్రయోగశాలలు, వైద్య కేంద్రాలు, గర్భసాధన చికిత్స కేంద్రాలు తదితర అన్ని సంస్థలు ఈ చట్ట పరిధిలోకి వస్తాయని, వాటి ద్వారా లింగ ఎంపికకు ఎలాంటి అనుమతి లేదని మండల అభివృద్ధి అధికారి బి.భార్గవి పేర్కొన్నారు. మహిళలపై వివక్షను నిర్మూలించి సమానత్వాన్ని కాపాడేందుకు ఈ చట్టం ఎంతో కీలకమని ఎస్ఐ శుభశేఖర్ తెలిపారు. ఈ సమావేశంలో సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్ లో ఘనంగా సంక్రాంతి ఉత్సవాలు




ప్రజాభూమి ప్రతినిధి - రామచంద్రపురం

రామచంద్రపురం పట్టణం ముచ్చిమిల్లి లో ఉన్న ఏబీసీ మోడరన్ ప్రైమరీ స్కూల్లో శుక్రవారం ముందస్తు సం క్రాంతి సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి. రావు మాట్లాడుతూ భారతదేశం పండుగల దేశం అని, సంక్రాంతి తెలుగువారందరికి వైభవోపేతమైన పండుగ అన్నారు. అనంతరం ముఖ్యఅతిధిగా విచ్చేసిన ఆర్టీఓ దేవరకొండ అఖిల మాట్లాడుతూ విద్యార్థులకు సంస్కృతి సంప్రదాయాలు తెలియపరిచేలా అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి ఆధ్వ ర్యంలో సంక్రాంతి సంబరాలు నిర్వహించడం అభినంద నీయం అన్నారు.అకడమిక్ డైరెక్టర్ ఎ. రమాదేవి మాట్లాడుతూ విద్యార్థి దశ నుండే పండుగల ప్రాముఖ్యతను తెలియజేసే ఉద్దేశ్యంతో ప్రతీ పండుగ సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మోడరన్ ప్రైమరీ విద్యార్థులు ప్రదర్శన సంక్రాంతి కోలాహలం తీసుకునివచ్చిందని అభినందించారు.ఈ సందర్భంగా పేరెంట్స్ కి నిర్వహించిన పోటీల్లో విజేతలుగా నిలిచిన వారికి ఆర్టీఓ అఖిల,డాక్టర్ భాగ్యలక్ష్మి, డాక్టర్ హిమజ బహుమతులు అందజేసారు. స్కూల్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేపు శ్రీ శోభనాచల స్వామివారి కూడారోత్సవం

ప్రజా భూమి ప్రతినిధి -- ఆగిరిపల్లి



ఏలూరు జిల్లా ఆగిరిపల్లి స్థానిక శ్రీ శోభనాచల వ్యాఘ్ర లక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో ధనుర్మాస ఉత్సవాల్లో భాగంగా ఆదివారం (27వ పాశురం) కూడారోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు వేదాంతం శేషబాబు తెలిపారు. ఈ సందర్భంగా స్వామివారికి విశేష అలంకరణలు, ప్రత్యేక పూజలు, పల్లకి సేవ తదితర కార్యక్రమాలు జరుగుతాయని చెప్పారు. అలాగే 14వ తేదీన భోగి గోదా కళ్యాణం, 15వ తేదీన మకర సంక్రాంతి ఉత్సవాలతో ధనుర్మాస ఉత్సవాలు ముగుస్తాయని ఆలయ కార్యనిర్వహణాధికారి సిహెచ్ సాయి తెలిపారు. ఈ కూడారోత్సవానికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. కాగా శుక్రవారం (25వ పాశురం) సందర్భంగా బ్రహ్మ ముహూర్తంలో సుప్రభాత సేవ, స్నపన, నిత్య హోమం, తిరుప్పావై పాశుర పారాయణం, అష్టోత్తర శతనామావళి అనంతరం నీరాజన, మంత్రపుష్పం, తీర్థ ప్రసాద వినియోగం నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రానున్న రోజులు వైఎస్ఆర్సిపివే : కన్వీనర్ విజయరాజు

ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట



రానున్న రోజులన్నీ కూడా వైఎస్ఆర్సిపివేనే వైఎస్ఆర్సిపి చింతలపూడి నియోజకవర్గ కన్వీనర్ కంభం విజయ రాజు అన్నారు. చింతలపూడి నియోజకవర్గంలో కామవరపుకోట మండలం పార్టీ నిర్మాణ సంస్థగత సమావేశం వీరిశెట్టి గూడెం సర్పంచ్ దేవరపల్లి రామ్మోహనరావు (సర్పంచ్) ఇంటి దగ్గర నిర్వహించారు. చింతలపూడి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు పర్యవేక్షణలో మండల అధ్యక్షులు రాయంకుల సత్యనారాయణ అధ్యక్షతన ఈ సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మన చింతలపూడి నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ కంభం విజయరాజు, జిల్లా పార్టీ అధ్యక్షులు దూలం నాగేశ్వరరావు , పార్లమెంట్ సమన్వయకర్త & రాష్ట్ర యూత్ వింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కారుమూరి సునీల్ కుమార్ , ఏలూరు పార్లమెంట్ పరిశీలకులు ఎమ్మెల్సీ వంకా రవీంద్రనాథ్ మరియు పలువురు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి నాయకులు, జిల్లా స్థాయి నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు మరియు మండల, గ్రామ కమిటీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కార్యదర్శులు, ఎగ్జిక్యూటివ్స్, వివిధ కమిటీ సభ్యులు, వివిధ విభాగాల మాజీ అధ్యక్షులు, డైరెక్టర్లు, పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమమును విజయవంతం చేయడం జరిగింది.

## కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్ స్కూల్లో సంక్రాంతి సంబరాలు



ప్రజాభూమి ప్రతినిధి - కామవరపుకోట



కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్ కాలేజీలో సంక్రాంతి సంబరాలు అంగరంగ వైభవంగా నిర్వహించేశారు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో ఉన్న కె ఆర్ ఆర్ బ్రైట్ మైండ్స్ విద్యాసంస్థలందు భోగి సం క్రాంతి పండగల సందర్భంగా స్కూళ్లకు సెలవు కావడంతో స్కూలు ఆవరణ ప్రాంగణంలో విద్యార్థులందరికి సంక్రాంతి పండుగ ముందుగానే పండగ స్కూలు ప్రాంగణ ఆవరణలో ఘనంగా జరుపుకోవడం చేశారు. ప్రాంగణ ఆవరణలో భోగి మంటలు వేసి గంగిరెద్దులతో స్కూలు ఆవరణ చుట్టూ గంగిరెద్దుల ప్రదర్శన నిర్వహించడం చేశారు. విద్యార్థులు చిన్నతనం నుంచే పండగలు ఎలా ఉంటాయో భోగి సంక్రాంతి పండుగ యొక్క చిత్రాలను స్కూలు ప్రాంగణంలో ముగ్గులు వేసి రంగులు దిద్ది గొబ్బెమ్మలు పెట్టి పూలతో అలంకరణ చేయడం చేశారు. స్కూలు ప్రాంగణము అంతా ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు స్కూల్‌టీచర్స్ యాజమాన్య సిబ్బంది ఉత్సాహభరితంగా పాల్గొన్నారు .



# ఉజ్వల, దీపం -2 పథకాలతో మహిళల జీవితాల్లో వెలుగు

## రావులపాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్లు అందజేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు

ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

రావులపాలెం – ఉజ్వల, దీపం 2 పథకాలతో మహిళల జీవితాల్లో కూటమి ప్రభుత్వం వెలుగు నింపుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం రావులపాలెం ఎంపీడీవో కార్యాలయంలో ఉజ్వల పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ కనెక్షన్స్ పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఒక్కొక్కరికీ రూ.5వేల విలువైన మొత్తం రూ.10.75లక్షల విలువైన 215 కనెక్షన్స్ మహిళలకు అందజేసారు. దీపం పథకం కింద ఇప్పటికే కొత్తపేట నియోజకవర్గంలో 15,108 సబ్సిడీ సిలిండర్లు కింద రూ.1.33 కోట్లను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేశామన్నారు.



దీపం పథకం, ఉజ్వల పథకం రాయితీల కింద కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి కొత్తపేట నియోజకవర్గంలో రూ.5.66 కోట్లను అందించడం జరిగిందన్నారు. సాధారణ సిలిండర్ కి సైతం రాష్ట్రం రూ.572లు సబ్సిడీ కేంద్రం రూ.310లు సబ్సిడీ కింద అందిస్తున్నాయన్నారు. ఉజ్వల పథకం కింద గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేసిన రాహుల్ ఇండేన్ గ్యాస్ ఏజెన్సీ కృషిని ప్రశంసించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సూపర్ సిక్స్ పథకాలతో సంక్షమాన్ని అమలు చేస్తున్నామన్నారు. పింఛన్లను రూ.4వేలకు పెంచడం జరిగిందన్నారు. ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ.15వేలను తల్లికి వందనం కింద ఇస్తున్నామన్నారు. మూడు గ్యాస్ సిలిండర్లు ఉచితంగా అందిస్తున్నామన్నారు. మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు చేస్తున్నామన్నారు. అన్నదాత సుఖీభవ కింద రైతుల ఖాతాల్లో ఇప్పటికే రూ.14వేలు జమ చేశామన్నారు. కొత్తపేట నియోజకవర్గంలోనే ముఖ్యమంత్రి సహాయనిధి కింద ఇప్పటికే రూ.6కోట్లను అందజేశామన్నారు. డ్వాక్రా మహిళలు ఎవరైనా పారిశ్రామికవేత్తలుగా మారాలనుకుంటే ఎమ్ ఎస్ ఎమ్ ఈ కింద సలహాల కోసం రావులపాలెం లో కార్యాలయం ఏర్పాటు చేశామన్నారు. అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కేతా శ్రీను, గుత్తుల రాంబాబు, జక్కంపూడి బాలాజీ, కొప్పిశెట్టి ప్రసాద్,సాధనల శ్రీను,పెచ్చేటి చిన్నారావు,చిన్నం శ్రీనివాసరెడ్డి, రాచకొండ సతీష్,చింత శ్రీరామరెడ్డి, కోట వెంకటేశ్వరావు, కోట రమణి దుర్గ, కొవ్వూరి అచ్చిరెడ్డి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నూతన పాస్ పుస్తకాలు రాజముద్రతో ఇవ్వడంతో రైతుల ముఖాల్లో ఆనందం

## కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనపరెడ్డి

ప్రజాభూమి ప్రతినిధి–కాజులూరు

భూ రీ సర్వేలో లోపాలను సరిదిద్ది రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలులను రైతులకు పంపిణీ చేయడంతో రైతులు ముఖాల్లో ఆనందాలు చూస్తున్నామని కాజులూరు మండల జనసేన యువత అధ్యక్షులు కూనప రెడ్డి శివకృష్ణ పేర్కొన్నారు. ఈమేరకు కాజులూరు మండలం శీల గ్రామంలో రెవెన్యూ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించిన గ్రామ సభలో కూటమి ప్రభుత్వం నూతనంగా రాజముద్రతో తయారుచేసిన పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా మండల జనసేన యువత అధ్యక్షులు కూనపురెడ్డి శివకృష్ణ మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో మాజీ సీఎం జగన్ చిత్రపటాన్ని పాస్ పుస్తకాలపై ముద్రించి రైతులకు ఇవ్వడంతో రైతుల్లో అప్పట్లో ఆందోళన మొదలైందని పేర్కొన్నారు. దీంతో విషయం గ్రహించిన కూటమి ప్రభుత్వం ఏ విధమైన రాజకీయ నాయకులు చిత్రపటాలు ముద్రించకుండా కేవలం రాజ్యాంగ నిబంధన ప్రకారం రాజముద్రను మాత్రమే ముద్రించి ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా రైతులకు ఇవ్వడంతో రైతులు ముఖాల్లో చిరునవ్వులు చూడడంతో పాటు తమ భూహక్కులపై ప్రభుత్వం భరోసా కల్పించిందని ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారని అన్నారు . సభకు అధ్యక్షత వహించిన సర్పంచ్ కోమల వెంకటరమణ మాట్లాడుతూ రైతులకు రాజముద్ర తో కూడిన పట్టాదార్ పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం రైతులకు కూటమి ప్రభుత్వం ఎంతో ప్రాధాన్యత కలిగించిందిని అన్నారు. గతంలో భూ సర్వేలో జరిగిన పొరపాట్ల కారణంగా పలువురు రైతులు తమ హక్కులను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని



ప్రభుత్వం చేపట్టిన భూ రీ సర్వే ద్వారా కూటమి ప్రభుత్వం చేపట్టిన రికార్డుల సవర రైతులకు తిరిగి మనోధైర్యాన్ని ఇస్తుందని పేర్కొన్నారు. ప్రస్తుతం పంపిణీ చేస్తున్న పట్టాదార్ పాస్ పుస్తకాలతో రైతులకు భూమిపై స్పష్టమైన భరోసా లభిస్తుందన్నారు.రైతులకు అందజేసిన పాస్ పుస్తకాల్లో ఏవైనా తప్పులు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ చందన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ ఇన్స్పెక్టర్ వేగేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి హేమా దేవి , విఆర్వో సాయి కుమార్, సర్వేయర్ కాశీ విశ్వనాథ్ . కూటమి నాయకులు ముమ్మిడి గోపయ్య, గారగా కొండలరావు, ముసలి సత్యన్నారాయణ, గుంటముక్కల వెంకటేశ్వర రావు, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం (జోన్-2) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చింతా అనురాధ నియామకం

### –తన నియామకంపై వైయస్ జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన అనురాధ

ప్రజాభూమి ప్రతినిధి–అమలాపురం



వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మహిళా విభాగం (జోన్–2) వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తనను నియమించినందుకు అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైయస్ జగన్ మోహన్ రెడ్డి కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. తనపై విశ్వాసంతో ఈ బాధ్యతాయుతమైన పదవిని అప్పగించి నందుకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటానని ఆమె పేర్కొన్నారు. మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియామకం తన బాధ్య తను మరింత పెంచిందని, పార్టీ బలోపేతం కోసం అహర్నిశలు శ్రమిస్తానని తెలిపారు. 2029 ఎన్నికల్లో వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీని మళ్లీ అధికారం లోకి తీసుకువచ్చే లక్ష్యంతో మహిళా శక్తిని సమీకరిస్తూ,పార్టీ విధానాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు నిరంతరం కృషి చేస్తా నని చింతా అనురాధ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా, ఎల్లప్పుడూ తనకు ప్రోత్సాహం అంది స్తున్న ఉభయ గోదావరిజిల్లాల వైయస్ఆర్సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్, ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ కి, డా. బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా వైయస్ ఆర్సీపీ అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి కి, అలా గే అనునిత్యం తనకు అండగా నిలుస్తున్న ప్రజలకు, వైయస్ఆర్సీపీ శ్రేణులకు అనురాధ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## మార్చురీ గదిని లాంఛనంగా ప్రారంభించిన రంపచోడవరం ఎమ్మెల్యే



ప్రజా భూమి ప్రతినిధి–చింతూరు

జమాల్ ఖాన్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో చింతూరు ప్రభుత్వ హాస్పిటల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన మార్చురీ గదిని శుక్రవారం రంపచోడవరం శాసన సభ్యురాలు శ్రీమతి మిరియాల శిరీష దేవి చేతుల మీదుగా ప్రారంభించారు. రెండు లక్షల 80 వేల రూపాయల వ్యయంతో జమాల్ ఖాన్ తన సొంత నిధులతో హాస్పిటల్ నందు మార్చురీ గది ఏర్పాటు చేసినందుకు మండల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అంతరం అనంతరం నిమ్మలగూడెం జమాల్ ఖాన్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన దర్బారులో ఎమ్మెల్యే చేతుల మీదుగా 24 వేల రూపాయల విలువైన కుట్టు మిషన్లను మహిళలకు అందజేశారు. క్రికెట్ క్రీడాకారులకు 14 వాలీబాల్ కిట్లను అందజేశారు అగ్ని ప్రమాదానికి గురైన నాలుగు కుటుంబాల వారికి లక్ష రూపాయల విలువైన ఇనుప పైపులు సిమెంట్ రేకులను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శిరీష దేవి మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సారథ్యంలో అభివృద్ధి పదంలో దూసుకుపోతుందని అదేవిధంగా చింతూరు ఏజెన్సీ మండలంలో మండల అధ్యక్షులు జెకెసి ట్రస్ట్ చైర్మన్ జమాల్ ఖాన్ తన సొంత ఖర్చులతో అగ్ని బాధితులకు క్రీడాకారులకు,వరద బాధితులకు,కుటుంబ యజమానుల మృతి చెందిన కుటుంబాలకు తన వంతు సహాయంగా ఆర్థికంగా ఆదుకుంటూ ఉన్నారని పార్టీ అభివృద్ధికి, ప్రజల శ్రేయస్సును కోరుతూ సంక్షమ పథకాలను అందజేయడంలో జమాల్ ఖాన్ ముందున్నారని కొనియాడారు. తాను కూడా అంబులెన్స్ వాహనాన్ని ఏరియా ఆసుపత్రికి కేటాయించి తన వంతు సహాయంగా ప్రజలకు ఉపయోగపడుతున్నానని జమాల్ ఖాన్ లాంటి వారిని ఆదర్శంగా తీసుకొని ప్రజలకు చేయూతని ఇవ్వాలని ఆమె ఈ సందర్భంగా సూచించారు. పోలవరం పరిహారం చెల్లిస్తూ ఏజెన్సీ ముంపు మండలాల ప్రజలకు ధైర్యాన్ని నూరిపోస్తున్న ఏకైక ప్రభుత్వం తెలుగుదేశం కూటమి ప్రభుత్వమేనని ఆమె మరోసారి గుర్తు చేశారు. ప్రజలు వివిధ సమస్యలపై తీసుకువచ్చిన దరఖాస్తులను ఆమె స్వయంగా పరిశీలించి జమాల్ ఖాన్ అభ్యర్థన మేరకు వాటిని అధికారులతో చర్చించి పార్టీ శ్రేణుల దృష్టికి తీసుకువెళ్లి సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక పెద్దలు తెలుగుదేశం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## గొల్లపల్లి సూర్యారావు గారిని పరామర్శించిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి



ప్రజాభూమి ప్రతినిధి–కొత్తపేట

కొత్తపేట – హైదరాబాద్‌లోని స్టార్ ఆసుపత్రిలో ఇటీవల బైపాస్ సర్జరీ చేయించుకుని చికిత్స పొందుతున్న రాజోలు నియోజకవర్గ వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, రావులపాలెం వాస్తవ్యులు మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కొనసీమ జిల్లా వైఎస్ఆర్సిపి అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా వైద్యులను సంప్రదించి గొల్లపల్లి సూర్యారావు ప్రస్తుత ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకొని మళ్లీ ప్రజా సేవలోకి రావాలని ఆకాంక్షంచారు. ఆయనతో పాటుగా జవ్వాది రవి, చీకరమిల్లి చిన్న, తోట రాజేష్ లు పరామర్శించించిన వారిలో ఉన్నారు.

# అంతరించిపోతున్న కళలకు జీవం పోయడమే పీఠికాపుర సంక్రాంతి సంబరాలు లక్ష్యం

## మంత్రి కందుల దుర్గేష్

ప్రజాభూమి ప్రతినిధి–కాకినాడ

అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడటానికి చేతి వృత్తులను ప్రోత్సహించి మన సాంస్కృతిక వైభవాన్ని పునర్జీవింపజేయడానికే పీఠికాపుర సంక్రాంతి సంబరాలను నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గం ఓ.బి.ఎస్. మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో శుక్రవారం ఘనంగా ప్రారంభమైన ఈ వేడుకల్లో ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, నాదెండ్ల మనోహర్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ సంబరాల్లో తోలుబొమ్మలాట, తప్పెట గుళ్ళు, హరికథ, బుర్రకథ, జముకులాట వంటి అరుదైన కళారూపాలను ప్రదర్శించడం ద్వారా మన వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నామన్నారు. కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసి హస్త కళాకారులకు అండగా నిలిచామని తెలిపారు.ప్రపంచ రాజకీయ చరిత్రలో 100 శాతం స్ట్రైక్ రేట్‌తో జనసేనను గెలిపించి, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణకు జనసేనాని పవన్ కళ్యాణ్ చేసిన త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. పంచాయతీరాజ్



మంత్రిగా ఒకే రోజు రికార్డు స్థాయిలో గ్రామ సభలు నిర్వహించడం, 'పల్లె పండుగ' ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం చేపట్టడం విప్లవాత్మకమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించి ఉభయ గోదావరి ప్రకాశం జిల్లాల తాగునీటి కష్టాలను తీర్చేందుకు అమరజీవి జలధర వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు నిడదవోలు నియోజకవర్గం లోని పెరవలి వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఎమ్మెల్యేగా తనకు వచ్చే వేతనాన్ని పిఠాపురంలోని అనాథ పిల్లల సంక్షమానికి కేటాయించడం పవన్ కళ్యాణ్ సేవా నిరతికి నిదర్శనమని మంత్రి కొనియాడారు. ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో పరిపాలన దక్షుడైన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి సూచనలు దిశానిర్దేశం చేస్తున్నాయని పర్యావరణం మరియు ఎకో టూరిజంపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పేదరికం లేని సమాజం కోసం అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. పేదవాడి కంట కన్నీరు రాకుండా, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలని, పేదవాడికి అండగా ఉండాలన్న ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాజకీయ అధికారమంటే పరపతి ఉన్న వారికి కాదు పేదవారికి చేయూతనివ్వాలని పార్టీని స్థాపించి, పది సంవత్సరాలు మొక్కవోనని ధైర్యంతో పార్టీని నడిపించారు...నడిపిస్తున్నారు అన్నారు. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జనసేన శ్రేణులు తలెత్తుకొని నిలబడుతున్నామంటే అందుకు కారణం జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ అని, కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అని అన్నారు. నాడు నియంతృత్వ పాలనను అంత మొందించాలని ఆలోచన చేయకపోయి ఉంటే, కూటమి ఏర్పాటు చేయకపోయి ఉంటే నేడు ప్రజాస్వామ్య పాలన సాధ్యమయ్యేది కాదన్నారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా పయనింపజేయాలన్న ఆలోచనతో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అందరం బలం అందించాలని కోరారు. చేసే ప్రతి కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి అందరి సహకారం అవసరమన్నారు.అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆ ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. మంత్రి కందుల దుర్గేష్ స్పీచ్ తో సభా ప్రాంగణమంతా చప్పట్ల తో మారుమోగిపోయింది.

## విద్యా ప్రదాత శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు.



ప్రజాభూమి ప్రతినిధి–రామచంద్రపురం

విద్యా వికాసమే సమాజ అభివృద్ధికి పునాది అన్న నమ్మకంతో తన సర్వస్వాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు అంకితం చేసిన మహానుభా వుడు శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు అని మంత్రి సుభాష్ సత్యం వాసంశెట్టి ఫౌండే షన్ చైర్మన్ వాసంశెట్టి సత్యం పేర్కొన్నారు. కొనియాడారు. శ్రీ కృతివెం టి పేర్రాజు పంతులు 17వ సంస్మరణ దినోత్సవం సభ శుక్రవారం కృత్తివెంటి విద్యా ట్రస్ట్ బోర్డు, పూర్వ విద్యార్థుల సంఘం ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ సలాది నాయుడు అధ్యక్షతన వేడుకగా నిర్వహించారు. ఈ సందర్భంగా సత్యం మాట్లాడుతూ విద్య కోసం 96 ఎకరాల భూమిని దానం చేసి చరిత్ర సృష్టించిన ఆ మహనీయుని సంస్మరణ సభను ఈ రోజు ఘనంగా నిర్వహించడం ఆనందకరమన్నారు. స్వార్థరహితంగా సమాజ హితాన్ని కాంక్షంచి చేసిన ఆయన త్యాగం తరతరాలకు ఆదర్శమని పేర్కొన్నారు. నేటి తరానికి విద్య ఎంత అవసరమో గుర్తించి, ఆ దిశగా పేర్రాజు పంతులు చేసిన సేవలు మరువలేనివని అన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు కృత్తివెంటి పేర్రాజు పంతులు పేరు పెట్టేలా మంత్రి సుభాష్ దృష్టికి తీసుకెళ్లి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ ఒక వ్యక్తి జీవితం ముగిసినా, ఆయన ఆలోచనలు, ఆదర్శాలు చిరకాలం నిలిచిపోతాయని, ఆ కోవలోనే పేర్రాజు పంతులు ఉన్నారని అన్నారు. ప్రస్తుత కాలంలో కృత్తివెంటి పేర్రాజు పంతులు లాంటి దాతలు అరుదని అయన చేసిన దానం రాష్ట్రానికే గర్వకారణమని సభలో తెలిపారు. ఈ సంస్మరణ సభలో ట్రస్ట్ బోర్డ్ సభ్యులు సిరిగినీడి దుర్గాప్రసాద్, శివరామకృష్ణ, బండి స్వామి, నరాల సురేష్, అంపోలు సత్యనారాయణ, కొండపల్లి రవికుమార్, తదితరులు ఆధ్వర్యంలో విద్యార్థులకు బహుమతులు, ట్రస్ట్ లో పనిచేస్తున్న ఆయాలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు,పూర్వ విద్యార్థులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆ మహనీయుని విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు.

# అంతరించిపోతున్న కళలకు జీవం పోయడమే 'పీఠికాపుర సంక్రాంతి సంబరాలు' లక్ష్యం

## మంత్రి కందుల దుర్గేష్

ప్రజా భూమి ప్రతినిధి–పిఠాపురం

అంతరించిపోతున్న ప్రాచీన కళలను కాపాడటానికి, చేతివృత్తులను ప్రోత్సహించి మన సాంస్కృతిక వైభవాన్ని పునర్జీవింపజేయడానికే 'పీఠికాపుర సంక్రాంతి సంబరాలను' నిర్వహిస్తున్నట్లు రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కందుల దుర్గేష్ వెల్లడించారు. పిఠాపురం నియోజకవర్గం ఓ.బి.ఎస్. మున్సిపల్ హైస్కూల్ ప్రాంగణంలో ఘనంగా ప్రారంభమైన ఈ వేడుకల్లో గౌరవ ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో కలిసి మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగూరు నారాయణ, నాదెండ్ల మనోహర్, స్థానిక ప్రజా ప్రతినిధులు మరియు కూటమి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ ఈ సంబరాల్లో తోలుబొమ్మలాట, తప్పెట గుళ్ళు, హరికథ, బుర్రకథ, జముకులాట వంటి అరుదైన కళారూపాలను ప్రదర్శించడం ద్వారా మన వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెబుతున్నామన్నారు. కొండపల్లి బొమ్మలు, చేనేత వస్త్రాల స్టాళ్లను ఏర్పాటు చేసి హస్తకళాకారులకు అండగా నిలిచామని తెలిపారు. ప్రపంచ రాజకీయ చరిత్రలో 100 శాతం



స్ట్రైక్ రేట్‌తో జనసేనను గెలిపించి, రాష్ట్రంలో ప్రజాస్వామ్య పాలన పునరుద్ధరణకు జనసేనాని పవన్ కళ్యాణ్ చేసిన త్యాగం వెలకట్టలేనిదని కొనియాడారు. పంచాయతీ రాజ్ మంత్రిగా ఒకే రోజు రికార్డు స్థాయిలో గ్రామసభలు నిర్వహించడం, 'పల్లె పండుగ' ద్వారా గ్రామీణ రహదారుల నిర్మాణం చేపట్టడం విప్లవాత్మకమని పేర్కొన్నారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన జల్ జీవన్ మిషన్ నిధులను వినియోగించి ఉభయ గోదావరి మరియు ప్రకాశం జిల్లాల తాగునీటి కష్టాలను తీర్చేందుకు 'అమరజీవి జలధర వాటర్ గ్రిడ్ణ ప్రాజెక్టుకు నిడదవోలు నియోజకవర్గం లోని పెరవలి వేదికగా డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ శ్రీకారం చుట్టారని తెలిపారు.

ఎమ్మెల్యేగా తనకు వచ్చే వేతనాన్ని పిఠాపురంలోని అనాథ పిల్లల సంక్షమానికి కేటాయించడం పవన్ కళ్యాణ్ సేవా నిరతికి నిదర్శనమని మంత్రి కొనియాడారు. ఏపీని ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దడంలో పరిపాలన దక్షుడైన సీఎం చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి సూచనలు దిశానిర్దేశం చేస్తున్నాయని, పర్యావరణం మరియు ఎకో టూరిజం పై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నామని మంత్రి వివరించారు. కూటమి ప్రభుత్వం నేతృత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆశయాలకు అనుగుణంగా పేదరికం లేని సమాజం కోసం అందరూ భాగస్వాములు కావాలని మంత్రి కందుల దుర్గేష్ పిలుపునిచ్చారు. పేదవాడి కంట కన్నీరు రాకుండా, పేదల ముఖాల్లో చిరునవ్వు చూడాలని, పేదవాడికి అండగా ఉండాలన్న ఏకైక లక్ష్యంతో రాజకీయాల్లోకి వచ్చిన మహా నాయకుడు పవన్ కళ్యాణ్ అని కొనియాడారు. రాజకీయ అధికారమంటే పరపతి ఉన్న వారికి కాదు పేదవారికి చేయూతనివ్వాలని పార్టీని స్థాపించి, పది సంవత్సరాలు మొక్కవోనని ధైర్యంతో పార్టీని నడిపించారు.. నడిపిస్తున్నారు అన్నారు.. నేడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో జనసేన శ్రేణులు తలెత్తుకొని నిలబడుతున్నామంటే అందుకు కారణం జనసేన అధినాయకుడు పవన్ కళ్యాణ్ అని, కూటమి ప్రభుత్వంలో భాగస్వామ్యం అని అన్నారు. నాడు నియంతృత్వ పాలనను అంత మొందించాలని ఆలోచన చేయకపోయి ఉంటే, కూటమి ఏర్పాటు చేయకపోయి ఉంటే నేడు ప్రజాస్వామ్య పాలన సాధ్యమయ్యేది కాదన్నారు. రాష్ట్రాన్ని సమగ్ర అభివృద్ధి దిశగా పయనింపజేయాలన్న ఆలోచనతో ఉన్న డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు అందరం బలం అందించాలని కోరారు. చేసే ప్రతి కార్యక్రమం ముందుకు తీసుకెళ్లడానికి అందరి సహకారం అవసరమన్నారు. అంతకుముందు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన వివిధ స్టాళ్లను పరిశీలించారు. మంత్రి కందుల దుర్గేష్ స్పీచ్‌తో సభా ప్రాంగణమంతా మారుమోగిపోయింది.

## మురుగు నీటిలోనే కామవరపుకోట !



**రహదారి బంగ్లా నుండి ఉప్పలపాడు పెట్రోల్ బంక్ వరకు ఇరువైపుల రోడ్ల ఆక్రమణ,!**
**30 ఏళ్ల నిరీక్షణ.. మురుగులోనే కామవరపుకోట జీవనం!**
**అధికారుల నిర్లక్ష్యనికి ప్రజల బలి – రోడ్లపైనే ప్రవహిస్తున్న మురుగు!**
**ప్రజా భూమి ప్రతినిధి, కామవరపుకోట**

పాలకులు మారుతున్నా, ప్రభుత్వాలు మారుతున్నా కామవరపుకోట ప్రజల కష్టాలు మాత్రం తీరడం లేదు. ఏలూరు జిల్లా కామవరపుకోట మండల కేంద్రంలోని ఆర్ అండ్ బి బంగ్లా నుంచి చెక్‌పోస్ట్ వరకు డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం అధికారుల ఘోర నిర్లక్ష్యనికి నిలువెత్తు నిదర్శనంగా నిలుస్తోంది. ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నా, సంబంధిత శాఖాధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లు వ్యవహరించడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రోడ్లు ఆక్రములతో డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో వాడకం మీరే రోడ్డుపైన వెళుతూ అందరి పైన బురద నీరు పడుతుంది. దుర్గంధ భరితంతో ప్రయాణాలు కూడా మానివేసిన సందర్భంగా అనేకం ఉన్నాయి.



**పాలన వైఫల్యానికి సాక్ష్యం:** గ్రామంలోని మురుగునీరు బయటకు వెళ్లే దారి లేక నేరుగా రోడ్డుపైకి వదలాల్సిన దుస్థితి నెలకొంది. ఇది పాలనా యంత్రాంగం యొక్క వైఫల్యాన్ని స్పష్టంగా చూపిస్తోంది. ప్రమాదాల నిలయంగా రహదారి: రోజూ రోడ్డుపై ప్రవహిస్తున్న మురుగునీటి వల్ల ద్విచక్ర వాహనదారులు, పాదచారులు నరకయాతన అనుభవిస్తున్నారు. బురదలో జారిపడి అనేకమంది ప్రమాదాలకు గురవుతున్నా ఎవరూ పట్టించుకోవడం లేదు. గుంతలమయమైన రోడ్లు: నిత్యం నీరు నిలవ ఉండటంతో కోట్ల రూపాయలతో వేసిన రహదారి కాస్తా గుంతలమయమై భీతిని గొల్పుతోంది.



**ముప్పై ఏళ్ల ఆవేదన:** ఇది నిన్నటి సమస్య కాదు.. గత 30 ఏళ్లుగా ప్రజలు మొరపెట్టుకుంటున్నా అధికార యంత్రాంగం కన్నెత్తి చూడకపోవడం దారుణమని గ్రామస్తులు మండిపడుతున్నారు. "డ్రైనేజీ పనులకు నిధులు లేవా? లేక మా కష్టాలు మీకు కనిపించడం లేదా?" అని స్థానికులు అధికారులను నిలదీస్తున్నారు.

**తక్షణమే స్పందించాలి:**
ప్రజల ఆరోగ్యం, భద్రత దృష్ట్యా అధికారులు వెంటనే స్పందించి కామవరపుకోటలో శాశ్వత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. ఇప్పటికైనా చర్యలు తీసుకోకపోతే గ్రామస్తులందరినీ ఏకం చేసి పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని హెచ్చరిస్తున్నారు..

## ప్రయాణికుల భద్రతే పరమావధి



**ప్రైవేట్ బస్సు ఆపరేటర్లకు జిల్లా రవాణా శాఖ సూచనలు**
**ప్రయాణికుల భద్రతే అత్యున్నత ప్రాధాన్యత**
**ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రవాణా కమిషనర్ స్పష్టమైన ఆదేశాల మేరకు రాజమహేంద్రవరం లో జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయం ఆధ్వర్యంలో ప్రైవేట్ ట్రావెల్స్ కాంట్రాక్ట్ క్యారేజ్ (సీసీ ) బస్సు యజమానులు, ఆపరేటర్లతో శుక్రవారం సమగ్ర అవగాహన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రయాణికుల భద్రతే అత్యున్నత ప్రాధాన్యతగా ఉండాలని అధికారులు స్పష్టం చేశారు. ప్రయాణికులతో బాధ్యతాయుతంగా మర్యాదపూర్వకంగా మరియు స్నేహపూర్వకంగా వ్యవహరించడం ఆపరేటర్ల నైతిక బాధ్యత అని గుర్తు చేశారు. ముందుగా ప్రకటించిన ప్రయాణ షెడ్యూల్‌ను ఎటువంటి కారణాలతోనైనా రద్దు చేయడం లేదా వాయిదా వేయడం అనుచితమని, ఇటువంటి చర్యలు ప్రయాణికులకు తీవ్ర అసౌకర్యాన్ని కలిగిస్తాయని హెచ్చరించారు. వాహనాల నడపడంలో అతివేగం, అజాగ్రత్త మరియు ర్యాష్ డ్రైవింగ్‌ను పూర్తిగా నిషేధిస్తున్నట్లు తెలిపారు. రహదారి భద్రతా నిబంధనలను కఠినంగా పాటించడంతో పాటు, ప్రమాదాలను నివారించేందుకు అనుభవజ్ఞులైన డ్రైవర్లను మాత్రమే నియమించాలని సూచించారు. సుదీర్ఘ ప్రయాణాలకు తప్పనిసరిగా ఇద్దరు డ్రైవర్లు ఉండాలని, డ్రైవర్ విశ్రాంతి నియమాలను ఖచ్చితంగా అమలు చేయాలని ఆదేశించారు. అదేవిధంగా ప్రతి బస్సులో తప్పనిసరిగా ఫైర్ సేఫ్టీ పరికరాలు అమర్చడంతో పాటు, అవి పనిచేసే స్థితిలో ఉండాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రయాణికులు సహాయం పొందేందుకు ప్రభుత్వం ప్రకటించిన హెల్ప్‌లైన్ నంబర్ 9281607001 ను బస్సులో స్పష్టంగా, చదవదగిన రీతిలో ప్రదర్శించాలని ఆదేశించారు.

ప్రయాణికుల నుండి అధిక చార్జీలు వసూలు చేయడం పూర్తిగా నిషేధమని అధికారులు స్పష్టం చేశారు. చార్జీల విషయంలో ఏదైనా ఫిర్యాదు అందితే సంబంధిత బస్సు యజమానులు, ఆపరేటర్లపై ఆర్టీఏ అధికారులు చట్టపరమైన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు. అదనంగా వాహనాలకు సంబంధించిన పన్నులు, ఫిట్‌నెస్ సర్టిఫికెట్లు (ఎఫ్ సి ), పర్మిట్లు, ఇన్సూరెన్స్ తదితర పత్రాలను ఎప్పటికప్పుడు నవీకరించుకోవాలని సూచించారు. డాక్యుమెంట్లలో ఏ చిన్న లోపం ఉన్నా చర్యలు తప్పవని తెలిపారు. సమావేశం ముగింపులో ప్రభుత్వ ఆదేశాల అమలులో నిర్లక్ష్యం వహిస్తే, రవాణా శాఖ తనిఖీలను మరింత కఠినతరం చేసి ఉల్లంఘనలపై తక్షణ చర్యలు తీసుకుంటామని జిల్లా రవాణా శాఖ అధికారి స్పష్టం చేశారు. ప్రజల ప్రాణాల రక్షణే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, అందుకు ప్రతి ఆపరేటర్ పూర్తి సహకారం అందించాలని ఆయన కోరారు.

## ఎమ్మెల్యే చే ప్రజా భూమి క్యాలెండర్ ఆవిష్కరణ

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారతుల పనిచేస్తాయని కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. శుక్రవారం తాలపూడి ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సంక్రాంతి సంబరాలకు విచ్చేసిన ఎమ్మెల్యే ప్రజాభూమి క్యాలెండర్ ను ఆవిష్కరించారు. క్యాలెండర్ మంచి క్వాలిటీతో కలర్ ఫుల్ గా వేసారని యాజమాన్యాన్ని ఈ సందర్భంగా అభినందించారు. తాళ్లపూడి మండలం లో ప్రజా భూమిని ప్రతి ఒక్కరు ఆదరించాలని ఈ సందర్భంగా ప్రజలకు ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. రిపోర్టర్ శ్రీనివాస్ ఈ సందర్భంగా విచ్చేసిన అతిధులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జొన్నలగడ్డ వెంకట సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణ, నామన పరమేశ్వరరావు, విలియమ్స్ తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు జొన్నకూటి ప్రమోద్ కుమార్ కన్వీనర్ అప్పన రాజా తదితరు పాల్గొన్నారు.

## సర్పంచ్ పై దాడి ఖండించిన సర్పంచ్లుల సమాఖ్య అధ్యక్షుడు చిన్నవరాజు

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి ,**



అమలాపురం కామన గరువు పంచాయితీ సర్పంచ్ అయినటువంటి నక్క అరుణ చంద్రశేఖర్ పై ఇతర కులస్తులు తలమీద దాడి చేయడం జరిగిందని. దాడి చేసిన వారిని తక్షణమే అరెస్టు చేయాలని వారిపై తగిన చర్యలు హత్యాయత్నం కేసులు నమోదు చేయాలని. ఉప్పలగుప్తం సర్పంచ్ల సమాఖ్య అధ్యక్షుడు కడిమి చిన్నవ రాజు మరియు సర్పంచులు నల్లా వెంకటేశ్వరరావు (బాపన్న) పెయ్యల రాజకుమార్. ఎర్రంశెట్టి రామచంద్రరావు. జొన్నాడ శ్రీదుర్గ సర్పంచులు ఈ దాడిని ఖండించారు ,

## ఘనంగా ప్రభుత్వబాలికల జూనియర్ కళాశాల వార్షికోత్సవం వేడుకలు..!



**ప్రజా భూమి ప్రతినిధి, చంద్రగిరి:**

చంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలవార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంచార్జ్ డిఐఈఓరాజశేఖర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూచంద్రగిరి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల విద్యార్థినిలువిద్యాభ్యాసమునందుఅత్యుత్తమ ఘనత వహించినట్లు ఆయన తెలిపారు. భవిష్యత్తుబంగారు మయం చేసుకోవడంలోపూర్వ విద్యార్థుల అత్యుత్తమస్ఫూర్తి పొందాలన్నారు. ఈక్రమంలోకళాశాలలోమొదటి శ్రేణి మార్కులు సాధించిన 30 మంది విద్యార్థినిలకుఒక్కొక్కరికి రూ"3000/– లునగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా వ్యాసరచనపోటీలలో రాణించిన విద్యార్థినీలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. అనంతరం అధ్యాపకులందరూ కలిసిఇంచార్జ్ డిఐఈఓఆధ్వర్యంలోచిన్న గొట్టిగల్లు ప్రిన్సిపల్ విశ్వనాథ నాయుడు,నాగలాపురం ప్రిన్సిపాల్ శ్రీలతనుఘనంగా సన్మానించారు. అదేవిధంగా ఇంచార్జ్ డి ఐఈ ఓనుఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలోబాలికల ఉన్నత పాఠశాల పిడి పూర్ణచంద్ర,కళాశాల అధ్యాపకులు ప్రసాదు,లావణ్య,సంధ్య ,సుమిత్ర,వాణి, రెడ్డి రాణితదితరులు పాల్గొన్నారు.

## మహిళల ప్రగతితోనే గ్రామాభివృద్ధి సాధ్యంద ఏపీఎం చంద్రకళ



**ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు:**

పిచ్చాటూరు వెలుగు మహిళ సమాఖ్య కార్యాలయంలో నాలుగు రోజులపాటు నిర్వహించిన విజన్ బిల్డింగ్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం ఘనంగా ముగిసింది. ఈ కార్యక్రమానికి ఏపీఎం చంద్రకళ హాజరై మాట్లాడుతూ, మహిళలు ప్రగతి పథంలో ముందుకు సాగితే గ్రామాలు, మండలాలు సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. పొదుపు సంఘాల ద్వారా గ్రామాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, మహిళల ఆర్థిక స్వావలంబనకు అవసరమైన ఉపాధి అవకాశాల పెంపుపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందన్నారు. శిక్షణలో భాగంగా మహిళలకు ఆర్థిక క్రమశిక్షణ, స్వయం ఉపాధి మార్గాలు, సంఘాల నిర్వహణపై అవగాహన కల్పించినట్లు తెలిపారు. శిక్షణ ముగింపు సందర్భంగా మహిళలు ముందస్తుగా సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. రంగుల అలంకరణలు, ఆటల పోటీలు, ఉత్సాహభరిత కార్యక్రమాలతో పాల్గొని కార్యక్రమానికి మరింత శోభను చేకూర్చారు. ఈ కార్యక్రమంలో డైరీ ఏపీఎం సుదర్శన్, ఏపీవో నాగభూషణమ్మ, సీసీలు రజని, సుబ్రహ్మణ్యం, శశికళ, సమాఖ్య అధ్యక్షురాళ్లు గజలక్ష్మ, ప్రమీల తదితరులు పాల్గొన్నారు.

## వేణు విద్యా విహార్ లో ముగ్గుల పోటీలు

**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



సంక్రాంతి పండుగను పురస్కరించుకుని పట్టణంలోని వేణు విద్యావిహార్ లో శుక్రవారం విద్యార్థులకు, ఉపాధ్యాయులకు పాఠశాల కరెస్పాండెంట్ వేణు గోపాల్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలకు అనుగుణంగా ముగ్గులను వేశారు. ఇందులో భాగంగా వేసిన వారికి బహుమతులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను వేగవంతంగా పూర్తి చేయాలి

**–అధికారుల సమీక్ష సమావేశంలో బాలయ్య పీఏ డాక్టర్ సురేంద్ర**
**ప్రజాభూమి, హిందూపురం టౌన్**



పురపాలక సంఘం వ్యాప్తంగా చేపడుతున్న అభివృద్ధి పనులను పూర్తి నాణ్యతతో వేగవంతంగా పూర్తి చేయాలని అధికారులకు బాలయ్య పీఏ డాక్టర్ సురేంద్ర అదేశించారు. శుక్రవారం మున్సిపల్ చైర్మన్ చాంబర్ లో చైర్మన్ డిఈ రమేష్ కుమార్ తో కలిసి డాక్టర్ సురేంద్ర అభివృద్ధి పనులపై ఇంజినీరింగ్, టౌన్ ప్లానింగ్, పబ్లిక్ హెల్త్ తదితర విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పట్టణంలో రూ. 92.50 కోట్ల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం కొనసాగుతున్న రోడ్లు, డ్రైనేజీ, తాగునీటి సరఫరా, స్ట్రీట్ లైట్లు, పర్యావరణ అభివృద్ధి పనులు ఆలస్యం జరుగుతున్న పనులను వెంటనే పూర్తి చేయాలని, నాణ్యతలో రాజీ పడకుండా ప్రజలకు మేలు చేసేలా పనులు సాగాలని సూచించారు. ప్రభుత్వం మంజూరు చేసిన రూ. 92.50 కోట్ల నిధులను సమర్థవంతంగా వినియోగించి పట్టణ అభివృద్ధిలో స్పష్టమైన మార్పు తీసుకురావాలని అధికారులను కోరారు. ప్రజలకు ఇబ్బందులు కలుగకుండా పనులు చేపట్టాలని, గడువులోపు అన్ని ప్రాజెక్టులు పూర్తి చేయాలని అదేశించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున, ఎంఈ దస్తగిరి, డిఈఈలు, ఎఈలతో పాటు అయా విభాగాల అధికారులు పాల్గొన్నారు..ద

## పట్టుగూళ్ల మార్కెట్ లో ఈ–వేలం వెంటనే అమలు చేయాలి

**–పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి**



**ప్రజాభూమి,హిందూపురం టౌన్**

పట్టుగూళ్ల క్రయ విక్రయాల్లో రాష్ట్రంలోనే ప్రథమ స్థానంలో ఉన్న హిందూపురం పట్టుగూళ్ల మార్కెట్ లో ఈ–వేలం వెంటనే అమలు చేయాలని పట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి జిల్లా కార్యదర్శి సిద్ధారెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయంపై శుక్రవారం మార్కెట్ అధికారికి వినతిని అందించారు. ఈ సందర్భంగా సిద్ధారెడ్డి మాట్లాడుతూల ఈ–వేలంతో వ్యాపారాలు జరపాలని ప్రభుత్వ అదేశాలు ఉన్నప్పటికీ నిర్వహించడం లేదన్నారు. వెంటనే అమలు చేయడంతో పాటు రోజుకు రెండు విడతలకే పరిమితం చేయాలన్నారు. ఇప్పటివరకు రైతులు పట్టు గూళ్లు విక్రయించిన తర్వాత ఒక్కో లాట్ కు రూ. 30 కూలీగా కట్ చేసి చెల్లింపులు ఇచ్చేవారని, ఈ–వేలం విధానంలో కూడా అదే రూ. 30 కూలీ విధానం కొనసాగించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టు రైతు సంఘం నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎంపీటీసీ మల్లవల్లి కోటేశ్వరరావు కన్నుమూత

**ప్రజా భూమి ప్రతినిధి ఆగిరిపల్లి**



ఆగిరిపల్లి మండలానికి చెందిన మాజీ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, మాజీ ఎంపీటీసీ మల్లవల్లి కోటేశ్వరరావు శుక్రవారం సాయంత్రం అనారోగ్యంతో స్వర్గస్తులయ్యారు. ఆయన గతంలో ఎంపీటీసీగా గెలుపొందడమే కాకుండా, నూగొండపల్లి గ్రామానికి సర్పంచిగా గెలుపొందారని ఆగిరిపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి, బలోపేతానికి ఎనలేని కృషి చేశారని ప్రస్తుత మండల పార్టీ అధ్యక్షుడు నక్కనబోయిన వేణు తెలిపారు. మల్లవల్లి కోటేశ్వరరావు పార్టీకి, ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

## విద్యార్థులు విలువలతో కూడిన విద్య క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలి




**జూనియర్ సివిల్ జడ్జ్ కుమారి మీనాక్ష సుందరి**
**ప్రజాభూమి ప్రతినిధి – కోట**

విద్యార్థులు విలువలతో కూడిన విద్య క్రమశిక్షణను అలవాటు చేసుకోవాలి మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ మరియు జూనియర్ సివిల్ జడ్జి కుమారి మీనాక్ష సుందరి పేర్కొన్నారు. కోట మండలం విద్యానగర్ లోని శ్రీనివాస జూనియర్ కళాశాలలో శుక్రవారం జూనియర్ సివిల్ జడ్జి కుమారి మీనాక్ష సుందరి ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన చైతన్య సదస్సు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జడ్జి కుమారి మీనాక్ష సుందరికు కళాశాల యాజమాన్యం విద్యార్థినీలు శాలువాతో సత్కరించి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జడ్జి కుమారి మీనాక్ష సుందరి మాట్లాడుతూ..విద్యార్థులు చిన్నతనం నుండే విలువలతో కూడిన విద్యను మంచి నడవడికను అలవాటు చేసుకోవాలని మత్తు పదార్థాలకు బానిసక కాకుండా మంచి లక్ష్యన్ని అలవాటు చేసుకుని ఆ లక్ష్య సాధన పై దృష్టి పెట్టి ఉన్నతమైన శిఖరాలకు చేరుకుని కని పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు, క్రమశిక్షణను నేర్పించే గురువులకు మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాలని ఆమె విద్యార్థులకు అవగాహన కల్పించారు. ద్విచక్ర వాహనాలను నడిపేటప్పుడు ఖచ్చితంగా హెల్మెట్ ధరించడం వలన ప్రమాద సమయంలో ప్రాణాపాయం నుండి తప్పించుకోవచ్చని ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించాలని విద్యార్థులకు పలు చట్టాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకయ్య, న్యాయవాదులు వెంకటరమణ, అశోక్ కాంబ్లె, కోర్టు కానిస్టేబుల్ కోటి, న్యాయస్థానం సిబ్బంది, విద్యార్థులు కళాశాల సిబ్బంది, ఉన్నారు...ద

## నూతన ఎస్సై నాగరాజు ను కలసిన ఆరూరు జనసేన నాయకులు

**ప్రజాభూమి ప్రతినిధి – చిట్టమూరు**



చిట్టమూరు మండలానికి నూతన ఎస్సైగా పదవీ బాధ్యతలు చేపట్టిన నాగరాజుని ఆరూరు గ్రామ కూటమి నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘన సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలోఉక్కు నారాయణ గంగిశెట్టి రూపేష్ రెట్టగుంట శ్యాము ఉక్కు మురళి ఉక్కు దయాకర బసవన్నూరు వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బొజ్జల క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 2 ప్రారంభం

**ప్రజాభూమి ప్రతినిధి – శ్రీకాళహస్తి టౌన**



సంక్రాంతి సంబరాల్లో భాగంగా యువతలోని క్రీడా ప్రతిభను ప్రోత్సహించేందుకు బొజ్జల టోర్నమెంట్ సీజన్ – 2 కార్యక్రమాన్ని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. శుక్రవారం ఎస్వీ ఆర్ట్స్ కళాశాల గ్రౌండ్‌లో ఎమ్మెల్యే టీం వర్సెస్ శ్రీకాళహస్తి ప్రెస్ క్లబ్ జట్లు మధ్య మ్యాచ్ జరిగింది. టాస్ గెలిచి ఎమ్మెల్యే టీం మొదట బ్యాటింగ్ చేయగా 54 పరుగులు చేయగా ప్రెస్ క్లబ్ 34పరుగులు మాత్రమే చేసి 20 పరుగులు తేడాతో ఓడిపోయింది. ఈ మ్యాచ్ లో ఎమ్మెల్యే 10 స్కోరు సాధించి రెండు వికెట్లు పడగొట్టారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..నియోజవర్గంలోని యువత టాలెంటును ప్రోత్సహించేందుకు ఇలాంటి టోర్నమెంట్లు చాలా ఉపయోగపడతాయని దేశ రాష్ట్ర జిల్లా స్థాయిలో క్రీడల్లో రాణించి మన నియోజకవర్గ పేరును నిలబెట్టాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, కాసారం.రమేష్, కన్నలి ప్రతాపరెడ్డి, నాగమల్లి.దుర్గాప్రసాద్, వినయ్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు...

## కుప్పరాజు పదవీ విరమణ సన్మానం

**ఉపాధ్యాయులు గ్రామస్తుల సమక్షంలో ఘన కార్యక్రమం**
**ప్రజాభూమి ప్రతినిధి – పిచ్చాటూరు :**




వేలూరు ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ కె. కుప్పరాజు పదవీ విరమణ సందర్భంగా ఉపాధ్యాయులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు సంయుక్తంగా సన్మాన కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పిచ్చాటూరు మండల ఎంఈఓలు హేమమాలిని, యుగంధర్ రాజు హాజరై అభినందనలు తెలిపారు. అలాగే గ్రామ పెద్దలు సతీష్ నాయుడు, పరంధామ నాయుడు, శేఖర్, గ్రామ సర్పంచ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో గ్రామస్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. పాఠశాల అభివృద్ధికి, విద్యా ప్రగతికి చేసిన సేవలను వక్తలు గుర్తుచేసి, కుప్పరాజును ఘనంగా సత్కరించారు.

## డిమాండ్‌లు పరిష్కరించాలంటూ న్యాయవాదుల నిరసన

**ప్రజాభూమిప్రతినిధి – నగరి**



తమ డిమాండ్లను పరిష్కరించాలంటూ నగరి కోర్టులోని బార్ అసోసియేషన్ సభ్యులు, న్యాయవాదులు కోర్టు బయట నిరసన వ్యక్తం చేశారు. శుక్రవారం రాష్ట్ర బార్ ఫెడరేషన్‌కు సంఘీభావం తెలుపుతూ కోర్టు విధులను బహిష్కరించాలని బార్ అసోసియేషన్ తీర్మానించిన మేరకు విధులను బహిష్కరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైకోర్టు జారీ చేసిన సర్క్యులర్ 10/25ని వెంటనే రీకాల్ చేయాలని, ప్రభుత్వం జూనియర్ అడ్వకేట్లకు న్యాయ మిత్ర స్టైఫండ్ అందించాలని, అడ్వకేట్ ప్రొటెక్షన్ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని, న్యాయవాదులకు ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు వేలాయుధం, ఉపాధ్యక్షులు నాగరాజు, కార్యదర్శి జాన్‌జోష్, సహకార్యదర్శి తిరుమల, ట్రెజరర్ అరుణ్, సీనియర్ న్యాయవాదులు మురళీధర్, సోమసుందరం, చిరంజీవి, ఈజీ బాబు, మాణిక్యవాసగం, రాము, మహాదేవన్, త్యాగరాజన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అద్వర్యం లో విభిన్నంగా న్యూ ఇయర్ వేడుక

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



ప్రజాస్వామ్యం పరిపాలన లో నాలుగు వ్యవస్థలు పటిష్టంగా ఉంటే, మంచి పరిపాలన తో ప్రజలు అభివృద్ధి వైపు నడుస్తుందని, దీనిలో భాగంగా శాసన వ్యవస్థ, పరిపాలన (కార్యనిర్వాహక) వ్యవస్థ, న్యాయ వ్యవస్థ, చివరగా మీడియా / పత్రికా వ్యవస్థ ప్రజలకు సమాచారాన్ని చేరవేసి, పాలకులను ప్రశ్నిస్తుందని ఈ నాలుగు వ్యవస్థలను గౌరవిస్తూ న్యూ ఇయర్ వేడుకలను తాళ్లపూడి ప్రెస్ క్లబ్ అద్వర్యం లో నిర్వహించారు. ప్రెస్ క్లబ్ అధ్యక్షులు ప్రమోద్ కుమార్ అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరావు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిలా వ్యవహరిస్తూ ప్రజలకు మంచి జరిగేలా మీడియా పనిచేయాలని, తాళ్లపూడి ప్రెస్ చేపట్టిన కార్యక్రమాన్ని ఆయన అభినందించారు. ఆర్యవైశ్య ప్రముఖులు, రైస్ మిల్లర్ల సంఘ అధ్యక్షులు సింహాద్రి జనార్ధన్ జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు ద్విసభ్య కమిటీ నాయకులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంటమని రామకృష్ణ, బిషప్ విలియమ్స్, నామన పరమేశ్వరరావు,సిద్దా దుర్గారావు, ఇందుగుల రామకృష్ణ, కుంత ముక్కల కేశవరావు,వల్లభసెట్టి చిన్ని, లాయర్లు పల్లి ప్రకాశ్ రాజు, కవల నాగేశ్వరరావు, కైగాల శ్రీను, తీగిరిపల్లి గోపి, కూచిపూడి గణపతి, మద్దుకురి శంకరం, జగదీష్, పైడిమెట్ట ఎత్తిపోతల అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీ రామచంద్రంమూర్తి, గన్నిన సత్తిబాబు, తహసీల్దార్ లక్ష్మ లావణ్య, ఎంపీడీఓ వేణుగోపాలరెడ్డి, డిప్యూటీ ఎంపీడీఓ వీరన్న, ట్రాన్స్కో ఏ.ఈ శ్రీనివాస్, గోపాలపురం ఏ.ఎస్.ఓ జోడాల వెంకట్, ఏ.పి.ఓ రమాదేవి, ఏ.పి.ఎం మంగాయమ్మ, పలు పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు. డా.అన్నపూర్ణ, డా.సుచందన, డా.స్వర్ణలత, డా.నవ్య లు ప్రెస్ మిత్రులు కు శుభాకాంక్షలు అందించారు. కేకు కటింగ్ తరువాత క్యాలెండర్ ఆవిష్కరణ, చేపట్టారు. రాష్ట్ర సంఘ నాయకులు జోడాల ఉద్యోగ సంఘ డైరీ లు ఎమ్మెల్యే ఆవిష్కరించారు. ప్రజాభూమి క్యాలెండర్ ను ఎమ్మెల్యే ఆవిష్కరించారు.

# నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సమీక్ష సమావేశంలో ఎంపీ హరీష్ బాలయోగి

**అమలాపురం ప్రజాభూమి ప్రతినిధి,**




మండపేట నియోజకవర్గం రాయవరం గ్రామంలో జరిగిన నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సమీక్ష సమావేశంలో పార్టీ జాతీయ అధ్యక్షులు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు తో కలిసి అమలాపురం ఎంపీ గంటి హరీష్ బాలయోగి పాల్గొన్నారు,.

# మాజీ సర్పంచ్ శిరంగు బాబు ను పరామర్శించిన మాజీ ఎంపీ చింతా అనురాధ ,

**ఉప్పలగుప్తం ప్రజాభూమి ప్రతినిధి,**



అనారోగ్యానికి గురై ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న ఉప్పలగుప్తం మండలం భీమనపల్లి మాజీ సర్పంచ్, మాజీ సహకార సొసైటీ అధ్యక్షులు, జిల్లా గ్రంథలయ సంస్థ మాజీ చైర్మన్ శిరంగు సత్తిరాజు(బాబు)ని సూదాపాలెంలోని వారి నివాసంలో పరామర్శించి, ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్న అమలాపురం మాజీ పార్లమెంట్ సభ్యులు చింతా అనురాధ, పరామర్శించిన వారిలో మోటూరి సత్యం కాపు అంబికా శ్రీను,సత్తిరాజు (రాజా)యాళ్ళ నాని తదితరులు పాల్గొన్నారు,.

# ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలు రొట్టెలు పంపిణీ

**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి.**



శ్రీపోలిశెట్టి లక్ష్మసుబ్బారావు మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రోగులకు పాలు రొట్టెలు పంపిణీ చేశారు. ఈమేరకు శుక్రవారం ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు,జనసేన పార్టీ ఇంచార్జ్ శ్రీపోలిశెట్టి చంద్రశేఖర్ సూచన మేరకు రామచంద్రపురం ఏరియా హాస్పిటల్ లో,పట్టణ జనసేన నాయకుల పర్యవేక్షణలో ఈకార్యక్రమం నిర్వహించారు.ప్రతి నెల 9వ తేదీన విధిగా పంపిణిచేసే పాలు,రొట్టెలు, యధావిధిగా శుక్రవారం గర్భిణీస్త్రీలకు, బాలింతలకు, ఆసుపత్రిలో ఇతర రోగులకు,అందజేశారు. ఈకార్యక్రమంలో పోలిశెట్టి శ్రీనివాస్, అంకం శ్రీనివాసు, పెదబాబు, పలువురు ధోనీసేన శ్రేణులు అభిమానులు, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరు డిక్కో గృహాల్లో ఘనంగా మన ఇల్లు - మన సంక్రాంతి సంబరాలు.



**రామచంద్రపురం,ప్రజాభూమి ప్రతినిధి .**

భారతీయ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే అత్యంత ముఖ్యమైన పండుగ సంక్రాంతి అని కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం, మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి లు పేర్కొన్నారు. రామచంద్రపురం కొత్తూరులోని టిడ్కో గృహ సముదాయంలో జరిగిన మన ఇల్లు- మన సంక్రాంతి సంబరాల్లో ఇరువురు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. ప్రజలంతా కుటుంబ సభ్యులతో కలిసి సంతోషంగా జరుపుకునే సంక్రాంతి పండుగ సమాజంలో ఐక్యత, సోదరభావం, పరస్పర ప్రేమను పెంపొందిస్తుందని అయన అన్నారు. భోగి, సంక్రాంతి, కనుమ అనే మూడు రోజుల పండుగలు మన గ్రామీణ జీవనశైలిని, పశుసంపద ప్రాధాన్యతను గుర్తుచేస్తాయని తెలిపారు. మన సాంప్రదాయాలు, ఆచారాలు, సంస్కృతిని కాపాడుకుంటూ పండుగలను శాంతియుతంగా, సంతోషంగా జరుపుకోవాలని వాసంశెట్టి సత్యం ప్రజలకు పిలుపునిచ్చారు. మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి మాట్లాడుతూ నేటి యువత మన సంప్రదాయాల విలువను అర్థం చేసుకుని ముందుకు తీసుకెళ్లాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రజలందరికీ హృదయపూర్వక సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంక్రాంతి పండుగ ప్రతి కుటుంబంలో ఆనందం, ఆరోగ్యం, శ్రేయస్సు నింపాలని ఆకాంక్షంచారు. అనంతరం వివిధ పోటీల్లో పాల్గొని విజేతలైన వారికి ముఖ్య అతిథులు చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. దీంతో అక్కడ చక్కని పండుగ వాతావరణం నెలకొంది. ఈ సంబరాల్లో మున్సిపల్ కమిషనర్ రాజు, సి ఎల్ టి సి బిందు మాధవి, ఏఈ వివేక్, కూటమి పార్టీ నాయకులు గరికపాటి సూర్యనారాయణ, కొండేపూడి సురేష్ తదితరులు పాల్గొన్నారు...

# ఆత్రేయపురం ఉత్సవాన్ని విజయవంతం చేయాలి



**కోనసీమలో జాతీయస్థాయిలో సంక్రాంతి సంబరాలు: ఎమ్మెల్యే బండారు సత్యానందరావు.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**

ఆత్రేయపురం – కోనసీమ ప్రాంతంలో ఈసారి జాతీయస్థాయిలో సంక్రాంతి సంబరాలు అంబరాన్నంటనున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు తెలిపారు. సంక్రాంతికి మూడు రోజుల ముందే "ఆత్రేయపురం ఉత్సవం" పేరిట అంగరంగ వైభవంగా, పండుగ వాతావరణంలో మూడు రోజుల పాటు వేడుకలు నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. గత ఏడాది నిర్వహించిన రాష్ట్రస్థాయి డ్రాగన్ పడవల పోటీలు ఈ ప్రాంతానికి మంచి పేరు, గౌరవాన్ని తీసుకువచ్చాయని గుర్తు చేశారు. అదే స్ఫూర్తితో ఈసారి రాష్ట్ర ప్రభుత్వం టూరిజం శాఖ, జిల్లా యంత్రాంగం, దాతల సహకారంతో జాతీయస్థాయిలో మరింత విస్తృతంగా కార్యక్రమాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఈ ఉత్సవాలకు అనేక ప్రాంతాల నుంచి ప్రజలు తరలిరావడానికి ఉత్సాహం చూపుతున్నారన్నారు. గత సంవత్సరం మీడియా మిత్రులు అందించిన సహకారం మరవలేనిదని, ఈ ఏడాది కూడా అదే స్థాయిలో సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమాన్ని ప్రముఖ పత్రికలు, ఛానళ్లు విస్తృతంగా ప్రచారం చేస్తున్నందుకు ఆయన మీడియాకు కృతజ్ఞతలు తెలిపారు. లొల్ల లాకుల ప్రాంతాన్ని టూరిజం హబ్‌గా తీర్చిదిద్దేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ఫుడ్ ఫెస్టివల్, డ్వాక్రా ఎగ్జిబిషన్ కమ్ సేల్స్, పిల్లలు, మహిళల కోసం వినోదాత్మక కార్యక్రమాలు ఏర్పాటు చేసినట్లు ఎమ్మెల్యే వివరించారు. ఆత్రేయపురం సెంటర్ కేంద్రంగా తాడిపూడి వారధి నుంచి డ్రాగన్ పడవల పోటీలు, ఈత పోటీలు, ముగ్గుల పోటీలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయని తెలిపారు. జనవరి 11న ఈత పోటీలు, ముగ్గుల పోటీలు, 12, 13 తేదీల్లో డ్రాగన్ పడవల పోటీలు, 13న గాలిపటాల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. డ్రాగన్ పడవల పోటీల్లో ఆంధ్రప్రదేశ్, కేరళ సహా ఇతర రాష్ట్రాల నుంచి 25 టీమ్లు, 250 మంది క్రీడాకారులు పాల్గొననున్నారని చెప్పారు. ఈత పోటీలకు జాతీయస్థాయిలో 200 మంది, ముగ్గుల పోటీలకు 300 మంది, గాలిపటాల పోటీలకు 100 మంది నమోదు చేసుకున్నారని వెల్లడించారు. ఆత్రేయపురం మహాత్మాగాంధీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో సినీ ఆర్కెస్ట్రా, "నారీ నారీ నడుమ మురారి" లాంచింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ సినీ నటుడు శర్వానంద్ హాజరవుతారని పేర్కొన్నారు. మూడు రోజుల పాటు ఉదయం 7 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కార్యక్రమాలు కొనసాగుతాయని తెలిపారు. వాడపల్లి వెంకటేశ్వరస్వామి ఆలయానికి లక్షలాదిగా భక్తులు వస్తున్న నేపథ్యంలో ఈ ప్రాంతాన్ని టెంపుల్ టూరిజం, ఎకో టూరిజంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు. కోనసీమ అందాలు కేరళను తలపించేలా ఉన్నాయని, పడవల పోటీలు పర్యాటకులను ఆకర్షించేలా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమాల పర్యవేక్షణను జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్, ఆర్డీవో పి. శ్రీకర్, టూరిజం అధికారులు, మండల అధికారులు నిర్వహిస్తున్నారని చెప్పారు. శ్రేయా మీడియా, కమిటీ అధ్యక్షుడు తాడిపూడి బాబు, రామకృష్ణంరాజు, సర్ ఆర్థర్ కాటన్ గోదావరి ట్రోఫీ అసోసియేషన్ తరపున వెత్సా అనిల్, స్టేట్, స్పోర్ట్స్ అసోసియేషన్ల కృషిని ఎమ్మెల్యే ప్రశంసించారు.ఈ ఉత్సవాల గురించి గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు వివరించగా, ఆయన విజయవంతం చేయాలని ఆకాంక్షంచినట్లు తెలిపారు. ప్రజలంతా పాల్గొని ఆత్రేయపురం ఉత్సవాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు.

# మాంటిస్సోరిలో ఘనంగా సంక్రాంతి సంబరాలు

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**




భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేస్తూ మాంటిసోరి స్కూల్ విద్యార్థులు వేసిన రంగవల్లులు ఆకట్టకున్నాయి. తాళ్లపూడి మాంటిసోరి హై స్కూల్ లో శుక్రవారం నాడు సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులందరూ సంప్రదాయ దుస్తులు ధరించి ఈ వేడుకల్లో పాల్గొన్నారు. పిల్లలు రంగవల్లుల పోటీలో ఉత్సాహం గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ వివి అనీష్ మాట్లాడుతూ సంస్కృతి సాంప్రదాయాలకు నిదర్శనమైన సంక్రాంతితో ప్రజలందరూ ఆనందంగా ఉండాలని కోరారు. విద్యార్థులు వేసిన రంగవల్లులు వగదానికి మించి ఒకటి పోటీగా ఉన్నాయని కొనియాడారు. మామిడి తోరణాలు, గంగిరెడ్లు, గొబ్బెమ్మలు, పిండివంటలతో, ఆహ్లాదకరమైన వాతావరణంలో సంక్రాంతి వేడుకలు నిర్వహించారు. రంగవల్లుల పోటీల్లో విజేతలతో ప్రత్యేక బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, తల్లిదండ్రు పాల్గొన్నారు..

# స్వర్ణ భారతిలో ఆకట్టుకున్న సంక్రాంతి సంబరాలు

**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**



సంక్రాంతి సందర్భంగా మండలం లోని పలు స్కూల్స్ లోను ముగ్గులు పోటీలు, సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. దీని లో భాగంగా ధర్మవరం లోని స్వర్ణ భారతి ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ ధర్మవరం నందు సంక్రాంతి వేడుకలను కరస్పాండెంట్ పేరిచర్ల రామకృష్ణారాజు, ప్రిన్సిపల్ పద్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలో బొమ్మల కొలువు, భోగి మంటలు మరియు సంక్రాంతి ముగ్గులు, గాలిపటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల సంప్రదాయ వస్త్రాలంకరణ అందరి దృష్టిని ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో స్కూల్ ఇంచార్జ్స్ సత్తిరాజు, కీర్తి లక్ష్మ, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ సిద్ధార్థా స్కూల్లో సంక్రాంతి సంబరాలు

**ఆటల పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థులకు బహుమతుల ప్రధానం.**

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



రావులపాలెం – శ్రీ సిద్ధార్థా ఇంగ్లీష్ మీడియం స్కూల్లో సంక్రాంతి పండుగను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ డైరెక్టర్ కె. ముల్లారావు సంక్రాంతి విశిష్టతను విద్యార్థులకు వివరించారు. ఇది ఐక్యతను చాటే పండుగ అని తెలిపారు. సంక్రాంతి సంబరాల్లో భాగంగా డ్రాయింగ్ పోటీలను నిర్వహించగా, గెలుపొందిన విద్యార్థులకు ఆకర్షణీయమైన బహుమతులు అందజేశారు. ప్రైమరీ విభాగంలో మొదటి బహుమతి ఎం. కార్తిక్ సత్య, రిషికేష్, బి. జోషిత శ్రీ సరమ్ గెలుచుకోగా, రెండవ బహుమతి జె. జస్విక, కె. శరణ్య, మూడవ బహుమతి ఎస్. షాజిల్ సుహాన్, వి. వర్షిత సత్య గెలుచుకున్నారు. హై స్కూల్ విభాగంలో మొదటి బహుమతులు పి. కారుణ్యశ్రీ, ఎన్.పి.ఆర్., పి. జయ, జి. నెస్తిక్ లక్ష్మ, టి. గోపాల్ రెడ్డి గెలుచుకోగా, మూడవ బహుమతి జె. మేఘాన్విత, జె. దేవశ్రీ లక్ష్మ గెలుచుకున్నారు. ఇతర విభాగాల్లో హాసిని, జి.టి. నాగ తదితరులు బహుమతులు అందుకున్నారు. విజేతలకు మొదటి బహుమతిగా సైకిల్, రెండవ బహుమతిగా టేబుల్ ఫ్యాన్, మూడవ బహుమతిగా స్టడీ టేబుల్ అందజేశారు. విద్యార్థులు సంప్రదాయ వేషధారణతో ఎడ్లబండ్లు, గాలిపటాలు, భోగిమంటలు, పిండి వంటల ప్రదర్శనలతో అందరినీ అలరించారు. ఈ కార్యక్రమంలో ఏ.ఓ. ప్రభాకర రెడ్డి, ప్రిన్సిపాల్ ఆశీర్వాదం, అనిల్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పైడిమెట్ట ఎత్తిపోతల పథకం ట్రాన్స్ఫర్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే



**ప్రజాభూమి ప్రతినిధి, తాళ్లపూడి**

పైడిమెట్ట ఎత్తి పోతల పథకం పంపు హౌస్ వద్ద ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు కృషితో కలెక్టర్ చొరవతో ఏర్పడ్డ 10 లక్షల రూపాయల నిధులతో మంజూరైన ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే ప్రారంభించారు. గతం లో ట్రాన్స్ఫార్మర్ కాలిపోయిన సంగతి రైతులకు తేలిసిందే. స్కీమ్ అధ్యక్షులు ముళ్ళపూడి శ్రీరామ్ చంద్రమూర్తి వినతి మేరకు ఎమ్మెల్య్ సమస్య పరిష్కారం కొరకు కలెక్టర్ ను సంప్రదించి ట్రాన్ఫార్మర్ కొరకు కృషి చేసారు. శుక్రవారం ట్రాన్స్ఫార్మర్ ను ఎమ్మెల్యే ముప్పిడి ప్రారంభించారు. ఎమ్మెల్యే తో పాటు స్కీమ్ అధ్యక్షులు ముళ్ళపూడి రామచంద్రం, గన్నిన సత్తిబాబు, కూచిపూడి గణపతి, అన్నమరెడ్డి రమణ తదితరులు పాల్గోన్నారు. రైతుల సాగునీరు కి ఇబ్బంది ఉండదని అన్నారు..

# శ్రీ చైతన్య స్కూల్లో అంబరానంటిన సంక్రాంతి సంబరాలు

**ప్రజాభూమి ప్రతినిధి కొత్తపేట.**



రావులపాలెం – శ్రీ చైతన్య స్కూల్లో సంక్రాంతి సంబరాలు ఎంతో సందడిగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయులు జగదీష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సంక్రాంతి పండుగ విశిష్టతను విద్యార్థులకు వివరిస్తూ రైతులు తాము పండించిన దాన్యపురాసులని ఇంటికి తీసుకొస్తారని, తెలుగు లోగిళ్ళలో ప్రజలందరూ ఎంతో ఆనందోత్సాహాలతో ఈ సంక్రాంతి పండుగ మూడు రోజులు జరుపుకుంటారని తెలియజేశారు. ముఖ్యఅతిథిగా రీజినల్ ఇంచార్జ్ ఎంవిఎల్ నరేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ ఫ్యాన్సీ డ్రస్సులతో అలరించారు. రంగవల్లులు తీర్చిదిద్దారు. స్కూలు ఆవరణలోకి హరినామస్మరణతో హరిదాసు రాకతో విద్యార్థులందరూ ఆనంద పరవస్తులయ్యారు. సాంస్కృతిక కార్యక్రమాలతో, నృత్య గీతాలతో సభా ప్రాంగణం కేరింతలతో దద్దరిల్లింది. గాలిపటాలని నింగిలోకి ఎగురవేశారు. భోగి మంటలు వేసి విద్యార్థులందరూ ఎంతో ఆనందంగా సందడి చేశారు. ఈ కార్యక్రమంలో సి బ్యాచ్ ఇంచార్జ్ వై ఎస్ ఎన్ మూర్తి, డీన్ నాగేంద్ర, ప్రైమరీ ఇన్చార్జ్ కుమారి, ప్రీ ప్రైమరీ ఇన్చార్జ్ రాజేశ్వరి, ఏవో రాజు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొని సంక్రాంతి సంబరాలను విజయవంతం చేశారు.

# మంచి చేసే ప్రణాళికలు మావి... ముంచేసే కుట్రలు వాళ్లవి



**రాయవరం సభలో తాజా రాజకీయ పరిణామాలపై సీఎం చంద్రబాబు కామెంట్లు**

**ప్రజాభూమి ప్రతినిధి,తూర్పు గోదావరి జిల్లా/మండపేట**

ప్రజలకు సంక్షమం అందిస్తుంటే ఓర్చుకోలేకపోతున్నారని... రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తుంటే అడ్డుకునే ప్రయత్నం చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విమర్శించారు. కొత్త పట్టాదార్ పాస్ పుస్తకాల పంపిణీ సదస్సులో పాల్గొన్న సీఎం చంద్రబాబు రాష్ట్రంలో తాజా పరిణామాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. రాష్ట్రం అభివృద్ధి జరుగుతోంటే కొందరు కుట్రలకు ఏ విధంగా పాల్పడుతున్నారనే అంశాన్ని ప్రజలకు వివరించి చెప్పారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."రాష్ట్రంలో ఇప్పుడు పెద్ద నేరస్తుడు ప్రత్యర్థిగా తయారయ్యాడు. మంచి జరుగుతుంటే ఆ నేరస్తుడు సహించలేడు.. చెడు జరగాలని కోరుకుంటాడు... చెడు జరిగేలా కుట్రలు పన్నుతున్నాడు. వివిధ సంక్షమ, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తూ కూటమి ప్రభుత్వం పని చేస్తోంది. కానీ మంచి చేస్తున్న ప్రభుత్వానికి కొందరు అడుగు అడుగునా అడ్డంకులు కల్పించే ప్రయత్నం చేస్తున్నారు. అయితే వారి కుట్రలను ఎప్పటికప్పుడు ఛేధిస్తున్నాం... ప్రజలకు వాస్తవాలు వెల్లడిస్తున్నాం. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ చేశాం. తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ, దీపం 2.0, స్త్రీశక్తి ఉచిత బస్సు లాంటి పథకాలు అమలు చేస్తున్నాం. సంక్షమ పథకాలతో పాటు స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ద్వారా పెట్టుబడులు ఆకర్షిస్తున్నాం. దేశంలోకి వచ్చిన విదేశీ పెట్టుబడుల్లో 25 శాతం ఏపీకే వచ్చాయి. ట్రిబుల్ ఇంజన్ బుల్లెట్ ట్రైన్ తరహాలో ప్రధాని మోదీ, పవన్ కల్యాణ్ తో కలిసి కూటమి పనిచేస్తోంది. గుంతలు లేని రహదారులుగా రోడ్లను తయారు చేస్తున్నాం"అని సీఎం అన్నారు."గతంలో విద్యుత్ భారం అంతా ప్రజల నెత్తిన ట్రూ ఆప్ ఛార్జీల పేరిట వేశారు. మేం ట్రూ డౌన్ అని కరెంటు బిల్లుల భారం తగ్గించాం. రూ.4500 కోట్లు పెంచుకోమని ఈఆర్సీ అనుమతి ఇస్తే ప్రజలపై భారం వద్దని.. ఆ భారాన్ని ప్రభుత్వమే భరించాలని నిర్ణయించాం. భవిష్యత్తులోనూ కరెంటు ఛార్జీలు పెంచబోమని మరోమారు స్పష్టం చేస్తున్నా. స్పీడ్ ఆఫ్ డెలివరింగ్ గవర్నెన్సు పేరిట సుపరిపాలన అందించేలా కార్యాచరణ రూపొందించాం. వాట్సప్ గవర్నెన్సు ద్వారా పౌరసేవలన్నీ సులభతరం చేశాం. రూ.1.35 లక్షల కోట్ల పెట్టుబడులతో గూగుల్ విశాఖకు వస్తోంది. 2027 మార్చిలోగా పోలవరం పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ధవళేశ్వరం బ్యారేజీ కట్టిన కాటన్ మహాశయుడ్ని ఇప్పటికీ ఆరాధిస్తున్నాం. మన దేశం కాకపోయినా మనకు మంచి చేసిన వారిని గుర్తుంచుకోవటం మన సంప్రదాయం. పోలవరాన్ని ఒక యజ్ఞంగా భావించి ప్రాజెక్టును పూర్తి చేస్తున్నాం. గత పాలకులు వరదల్లో ప్రాజెక్టులు ముంచేసి ధ్వంసం చేశారు. ఇప్పుడు మళ్లీ అధికారంలోకి వచ్చాక వెయ్యి కోట్లతో డయాఫ్రం వాల్ మళ్లీ కట్టాల్సి వస్తోంది. పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ కు జీవనాడి. ఈ ప్రాజెక్టుతో ఈ ప్రాంతంలో ఎక్కడా నీటి ఎద్దడి లేకుండా చేయటమే నా లక్ష్యం."అని ముఖ్యమంత్రి వెల్లడించారు."ఏటా 3 వేల టీఎంసీల నీళ్లు సముద్రం పాలవుతున్నాయి. ఇందులో 200 టీఎంసీలు వాడుకుంటే వచ్చే నష్టం ఏమీ లేదు. సముద్రంలోకి వెళ్లే నీళ్ల విషయంలో రెండు రాష్ట్రాల మధ్య గొడవలు ఎందుకు? నీళ్లు వద్దు గొడవలే కావాలని కొందరు బయల్దేరారు. కొందరు రాయలసీమ ఎత్తిపోతల అంటూ వివాదాలు సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. నాకు గొడవలు కాదు తెలుగు జాతి ప్రయోజనాలు కావాలి. పోలవరం పూర్తి అయితే నీళ్లు తెలంగాణా రాష్ట్రం కూడా వాడుకునే అవకాశం ఉంటుంది. వివాదాల వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అందరికీ చెబుతున్నాను. పట్టిసీమ కట్టి కృష్ణా డెల్టాలో వినియోగించుకుందామంటే వ్యతిరేకించారు. కృష్ణా డెల్టాలో ఇచ్చే నీళ్లను పొదుపు చేసి శ్రీశైలం నుంచి రాయలసీమ ప్రాంతానికి తరలించాం. ఈ ఏడాది రాయలసీమలోని రిజర్వాయర్లలో నీళ్లు నింపాం. గతంలో ఆ ప్రాంతంలో వేసిన వేరు శనగ పంట ఎండిపోయిన పరిస్థితి. ప్రస్తుతం రాయలసీమ నీటి కొరత తీర్చి ఉద్యాన హబ్ గా తీర్చిదిద్దున్నాం. కొందరు నీళ్లు వద్దు వివాదాలే కావాలని నానా యాగీ చేస్తున్నారు."అని సీఎం అన్నారు."తిరుమల కొండపై ప్రసాదాన్ని కల్తీ చేశారు. కల్తీ నెయ్యి వాడి భక్తుల మనోభావాలు దెబ్బతీశారు. కూటమి వచ్చాక మళ్లీ ఇప్పుడు ఎలాంటి కల్తీ లేకుండా ప్రసాదాన్ని పవిత్రంగా తయారు చేస్తున్నాం. వ్యవస్థలు సక్రమంగా నడుస్తుంటే మళ్లీ కొన్ని వివాదాలు సృష్టించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. శ్రీ వేంకటేశ్వర స్వామి దర్శనానికి డిక్లరేషన్ కూడా ఇవ్వని వ్యక్తులు మద్యం బాటిళ్లను తిరుమల కొండపై వేసి అపవాదు వేసే ప్రయత్నం చేస్తున్నారు. బాటిళ్ల ద్వారా దొంగలు రెడ్ హ్యాండెడ్ గా దొరికి పోయారు. సాక్ష పత్రికలో ప్రభుత్వంపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నారు. బాబాయ్ హత్య సమయంలో నేను ముఖ్యమంత్రిగా ఉన్నా ఏమార్చారు. గంజాయితో రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. కోవిడ్ సమయంలో మాస్కు అడిగిన డాక్టర్ సుధాకర్ ను వేధించి చంపేశారు. ఆయన కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చి, కోటి రూపాయల పరిహారం ఇచ్చాం. వాళ్లు చేసిన పాపాలను కడిగేసేందుకు ప్రయత్నం చేస్తున్నాం. ఇది రాష్ట్ర ప్రజలందరికీ తెలియాలి. ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు ఇవ్వడమే కూటమి లక్ష్యం. గత పాలకుల వల్ల గాడితప్పిన పాలనను తిరిగి గాడిలో పెట్టాం. గత పాలకులు చేసిన విధ్వంసాన్ని సరిచేయడానికే సమయం సరిపోతోంది. కొందరు రాక్షసుల తరహాలో అసత్యాలు ప్రచారం చేస్తున్నారు. తప్పుడు పనులు చేసి వాటిని ఇతరులపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారు."అని సీఎం పేర్కొన్నారు.